


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 24 జనవరి 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 93
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.దశమి సా.5.03, అనూరాధ తె.5.25, వర్జ్యం ఉ.7.42 నుంచి 9.26 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.47 నుంచి 9.31 వరకు తిరిగి మ.12.26 నుంచి 1.10 వరకు

# నేతాజీ జీవితమే ఆదర్శం

## బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్న ప్రధాని


నేతాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం(జనవరి 23) ఆయనకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు.



6 లో

- విద్యార్థులతో ప్రధాని మోడీ ముచ్చట్లు
- ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి
- దేశాన్ని నిర్వీర్యం చేసే ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నారు
- అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 115 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 50 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- 6.81 శాతం పెరిగిన అల్ట్రాటెక్ సిమెంట్ షేరు విలువ

## బడ్జెట్‌లో రైల్వేలకు భారీ నిధులు?



6 లో

- ఫిబ్రవరి 1న సాధారణ బడ్జెట్
- ఈసారి బడ్జెట్ రూ. 3 లక్షల కోట్లను దాటవచ్చని అంచనా

2025 సంవత్సరానికి దేశ సాధారణ బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న సమర్పించనున్నారు. ఈ బడ్జెట్‌లో రైల్వేలకు సంబంధించి అనేక పెద్ద ప్రకటనలు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

## ఈ సారి భారత రత్న ఎవరికి?



6 లో


- ఎవరికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయో ?
- ముందు వరుసలో రతన్ టాటా, మన్‌మోహన్‌సింగ్
- రంగంలోకి ఎన్‌టీఆర్ పేరు తీసుకొస్తున్న టిడిపి
- ఈసారి ముగ్గురు లేదా నలుగురికి భారత రత్న ప్రకటించే అవకాశం

భారతరత్న అనేది భారతదేశంలో అత్యున్నత గౌరవ పురస్కారం. ఇది భారత ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత సివిల్ అవార్డు, దేశానికి చేసిన అద్భుతమైన సేవలకు గౌరవం చూపించేందుకు అందిస్తారు. ఈ అవార్డు, సామాన్యంగా ప్రజలతో సహా, సంస్కృతి, కళ, విజ్ఞానం, సమాజ సేవ లేదా మరే ఇతర రంగాలలో చేసిన అద్భుత సేవలకు ఇవ్వబడుతుంది.

## దావోస్‌లో ఏపీ బ్రాండ్ పెట్టుబడులకు ఆహ్వానం

- అంతర్జాతీయ కంపెనీలతో సమావేశాలు
- జన్మభూమి కోసం తోడ్పడాలని ప్రవాస భారతీయ పారిశ్రామికవేత్తలకు పిలుపు
- చివరి రోజూ బిజిబిజీగా గడిపిన సీఎం చంద్రబాబు అండ్ టీమ్

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బృందం పర్యటన విజయవంతంగా ముగిసింది. నాలుగు రోజుల్లో ప్రముఖ సంస్థల అధినేతలు, సీఈవోలు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపింది ఏపీ ప్రభుత్వం. ఆనాటి ఆ జ్ఞాపకాలెంత మధురం అంటూ 30 ఏళ్ల ఫ్లాష్‌బ్యాక్‌లోకెళ్లారు ఏపీ సీఎం చంద్రబాబు. అంతేకాదు.. సడన్‌గా ప్రజంట్ టెన్స్‌లోకొచ్చి.. మై ఏపీ.. మై అమరావతి.. మై విజన్.. అనే స్లోగన్‌తో మెరుపుకలల సాకారం కోసం శ్రమిస్తున్నారు.



2 లో

## రామ్ గోపాల్ వర్మకు 3 నెలల జైలు శిక్ష

- చెక్ బౌన్స్ కేసులో శిక్ష విధించిన ముంబయి కోర్టు
- వర్మపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ
- ఈ కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందించిన దర్శకుడు
- తన మాజీ ఉద్యోగికి సంబంధించిన రూ. 2.38 లక్షల చెక్ బౌన్స్ కేసని వివరణ



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అమెజాన్‌తో భారీ ఒప్పందం

- రూ.60 వేల కోట్ల పెట్టుబడులు
- దావోస్ వేదికపై తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

దావోస్‌లో పెట్టుబడుల సమీకరణలో ఇప్పటికే కొత్త రికార్డు నెలకొల్పిన తెలంగాణ మరో భారీ పెట్టుబడిని సాధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో అతి పెద్ద పెట్టుబడి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హైదరాబాద్ లో రూ.60,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ కంపెనీ అంగీకరించింది.



3 లో

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మంత్రి పొన్నం ప్రభాకర్



3 లో

హుస్నాబాద్ పట్టణంలోని 6వ వార్డులో రైతువేదిక వద్ద శిక్షణ కేంద్రం భవనం, ఎల్లమ్మ బజార్ వద్ద 45లక్షల నిర్మాణ వ్యయంతో శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ఎడ్లబండి మీద ఎక్కించి స్వాగతం పలికి రోడ్డు నుండి శంకుస్థాపన వరకు ఎడ్ల బండిపై వచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

- తనను ఐటీ ఉద్యోగి అంటూ మాట్లాడడంపై ఎక్స్ వేదికగా స్పందించిన మాజీ మంత్రి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. దావోస్ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి తనను ఐటీ ఉద్యోగి అంటూ మాట్లాడడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు.



3 లో

## మంచి చేయాలని చూస్తుంటే అడ్డుకుంటారా

- పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వని సిగ్గులేని బీఆర్ఎస్ నేతలు
- గ్రామ సభలకు అడ్డుతగులుతున్నారు
- మంత్రి తుమ్మల ఆగ్రహం

తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని మంత్రి ఘాటుగా స్పందిం చారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు.



3 లో

## అంతా ఇంతే!




ఇక మన మీద నిధుల కోసం ఆధారపడరేమో సార్

## బీసీ బంధును ప్రవేశపెట్టాలి

- బీసీలను ఆర్థికంగా బలోపేతం చేయాలి
- బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల సబ్సిడీ రుణాలు ఇవ్వాలి
- 12 కుల ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలి
- 30 కులాలకు కార్పొరేషన్లు లేవు వీటికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి
- ప్రతి కార్పొరేషన్‌కు చైర్మన్ ఇతర పాలకమండలులు ఏర్పాటు చేయాలి
- జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ - పోస్టులు, జిల్లా స్థాయి యంత్రాంగం పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

బీసీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని అన్నారు. గురువారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌తో బీసీ సంఘం సమావేశం జరిగింది. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ నేతలు గొరిగె మల్లేష్, జిల్లపల్లి అంజి, నందగోపాల్, సుధాకర్ ముదిరాజ్, వేముల వెంకటేశ్, రఘుపతి, మోదీ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సమావేశం జరిగింది.



6 లో


## ఎవరు వద్దన్నా లోకేషే మా నాయకుడు



- ప్రజాసేవ చేయాలని లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారు
- పంచాయతీరాజ్ మంత్రిగా చరిత్ర సృష్టించారని ప్రశంస
- 27 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేశారని ప్రశంస
- మంత్రి అచ్చెన్నాయుడు

వివరాలు-2లో

## కాగ్నిజెంట్ నుంచి రాష్ట్రానికి గుడ్ న్యూస్



- దావోస్ పర్యటన నుంచి చంద్రబాబు తిరుగుప్రయాణం
- నేడు కూడా దావోస్‌లోనే ఉండనున్న లోకేష్
- ఇవాళ కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో లోకేష్ భేటీ
- ఏపీ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామన్న రవికుమార్

వివరాలు-2లో




# ఆర్టీసి బస్సులకు బ్యాక్ కెమేరాలు ఏర్పాటు

## ఆర్టీసి ఇ.యు. నాయకులు విజ్ఞప్తి

అమరావతిః ఏపిఎస్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు అంటేనే సురక్షిత ప్రయాణం అనే నానుడి నాటీ నుండి నేటి వరకు ప్రజల్లో ఆర్టీసి పై ఉంది. అయితే ప్రజల్లో ఆర్టీసీ పై ఉన్న ఈనమ్మకం ఇంకా పెరగాలి అంటే నేడు ఉన్న టెక్నాలజీని అనుసరించి రేర్ కెమేరాలు ప్రవేశ పెట్టాలని పిపిటీడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య డిమాండ్ చేసారు. అమేరకు ఆర్టీసి యం.డి .ద్వారకా తిరుమలరావు ను ఆర్టీసి హౌస్ లో కలసి వినతి పత్రం అందించారు. తదుపరి మీడియాలో మాట్లాడుతూ ఆర్టీసి బస్సులు బస్సుస్టాండులలోను,ఇతర ప్రాంతాల లోను రివర్సు చేస్తున్నప్పుడు అక్కడక్కచిన్న చిన్న ప్రమాధాలు జరగడమే కాకుండా కొన్ని చొట్ల ప్రాణనష్టం కూడా జరుగుతుందన్నారు. దీనివలన ప్రయాణీకు ల ప్రాణాలకు ముప్పువాటిళ్లమే కాకుండా ఆర్టీసి డ్రైవర్లు ఉద్యోగ బధ్రతకు కూడా ముప్పు వాటిళ్లు తున్నది.కావున నే ఈమధ్యవచ్చిన కొత్త బస్సులకు, ఆర్టీసి లో కొత్తగా రాబోతున్న బస్సులకు రీవర్సు చేసినప్పుడు డ్రైవర్ కు స్క్రీన్ పై కనిపించేలా బస్సుల వెనుక బాగంలో కెమారాలు (రేర్ కెమేరా) వాల్వో బస్సులు పెట్టిన మాధిరిగా ఏర్పాటు చేయాలని కోరారు.

# దావోస్‌లో ఏపీ బ్రాండ్...
# పెట్టుబడులకు ఆహ్వానం

● అంతర్జాతీయ కంపెనీలతో సమావేశాలు ● జన్మభూమి కోసం తోడ్పడాలని ప్రవాస భారతీయ పారిశ్రామికవేత్తలకు పిలుపు ● చివరి రోజూ బిజిబిజీగా గడిపిన సీఎం చంద్రబాబు అండ్ టీమ్



అమరావతిః ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బృందం పర్యటన విజయవంతంగా ముగిసింది. నాలుగు రోజుల్లో ప్రముఖ సంస్థల అధినేతలు, సీఈవోలు, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరిపింది ఏపీ ప్రభుత్వం. ఆనాటి ఆ జ్ఞాపకాలెంత మధురం అంటూ 30 ఏళ్ల ఫ్లాష్‌బ్యాక్‌లోకెళ్లారు ఏపీ సీఎం చంద్రబాబు. అంతేకాదు.. సడన్‌గా ప్రజంట్ టెన్స్‌లోకొచ్చి.. మై ఏపీ.. మై అమరావతి.. మై విజన్.. అనే స్లోగన్‌తో మెరుపుకలల సాకారం కోసం శ్రమిస్తున్నారు. టోటల్‌గా.. మధురస్మృతులు, బంగరు భవితకు సంబంధించి అమూల్యమైన భరోసాలతో పండగలా సాగింది చంద్రబాబు దావోస్ టూర్.దావోస్ పర్యటనలో వేర్వేరు రంగాలకు చెందిన దాదాపు 15 వాణిజ్య సంస్థల అధిపతులతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి.

దావోస్ పర్యటనలో స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ట ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. సీఐఐ ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చబోతున్నామన్నారు. సిస్కో, ఎల్జీ కెమ్ , కార్ల్స్‌బెర్గ్ గ్రూప్, ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టు, వెల్స్‌పన్ వెల్స్‌పన్ చైర్మన్ బీకే గోయింకాతో పెట్టుబడులపై చంద్రబాబు బృందం చర్చలు జరిపింది. సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. అలాగే, మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తోనూ సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో భేటీ అయ్యారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో చర్చలు జరిపారు. ఏపీలో రూ. 330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందన్నారు. దావోస్‌లో కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీకి త్వరలోనే గుడ్‌న్యూ్ వస్తుందన్నారు. విశాఖ లాంటి నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని.. అలాగే విజయవాడ, తిరుపతిలోనూ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వెన్నుదన్నుగా ఉంటూ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఒకేరోజు.. హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో, డబల్యూటిసిఏ గ్లోబల్ చైర్మన్ జాన్ డ్రూతో, బడ్ల్యూఈఎఫ్ హెల్త్ కేర్ హెడ్ శ్యామ్ బిషన్‌తో, టెమాసెక్ హోల్డింగ్స్ ఇండియా హెడ్ రవి లాంబాతో వన్‌టువన్ మీటింగ్స్‌లో పాల్గొన్నారు లోకేష్. ఆంధ్రప్రదేశ్‌లోని డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని, విశాఖ, తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని కోరారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌ను గాలికొదిలేసిన జగన్ సర్కారు

● మేనేజ్‌మెంట్ లోపాలు ఉన్నాయి ● వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది ● ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో సాయం చేస్తున్న ప్రధాని ● కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



పశ్చిమగోదావరి: జగన్ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను గాలికొదిలేసిందని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆరోపించారు . విశాఖ స్టీల్ ప్లాంట్ పై కొందరు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అవసరాలకు మించి ఖర్చు చేసిందని చెప్పారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ఈరోజు స్టీల్ ప్లాంట్ ఇబ్బందుల్లో ఉందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్న్ సెయిల్‌లో విలీనం చేస్తామనేది అవాస్తవమని చెప్పారు. సెయిల్‌లో మెర్జ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.సెయిల్ లాభాల్లో ఉన్న కంపెనీ అని చెప్పారు. 2020 లో రాయబలేరీలో పెట్టుబడులు పెట్టారని... సెయిల్ వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. వాళ్లు ఏనాడూ అంగీకరించలేదని అన్నారు.

తాము విలీనం చేసుకోలేమని... ప్యాకేజీ ఇచ్చి మేనేజ్మెంట్ ఇమ్మని సెయిల్ వారి విన్నపమన్నారు. తీవ్ర ఆర్థిక పరమైన నష్టాలతో సతమవుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు ప్రకటించిందని అన్నారు. రూ.11, 440 కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఇప్పటి వరకూ రూ.13090 కోట్లు ఎన్డీఏ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌కు ఇచ్చిందన్నారు.అనేక మంది ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌ను ఎంతో సాయం చేస్తున్నారని అన్నారు. సిల్ ఉత్పత్తిలో అగ్రగామిగా ఉండాలని మోదీ భావిస్తున్నారని చెప్పారు. కేంద్రం సహాయం తర్వాత సమర్థవంతంగా విశాఖ స్టీల్ ప్లాంట్ నడపలేకపోతే అది మన వైఫల్యం చెందినట్లే అవుతుందన్నారు. కార్మికులకు సక్రమంగా జీతాలు అందించాలని ఆదేశించారు.

నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించి రూ.230 కోట్లు పెండింగ్‌లో జీతాలు ఉన్నాయని.. వాటిని కూడా త్వరలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ వచ్చినప్పుడు ప్రధానమైన ఎజెండాగా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పెట్టుకున్నారని చెప్పారు. చంద్రబాబు పట్టుదల వదలకుండా ప్రయత్నించడం వల్ల కేంద్రం నుంచి స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన సహాయం తీసుకువచ్చారని అన్నారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ఏం మాట్లాడుతున్నారో అర్థంకాని పరిస్థితి ఉందని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మైన్స్ లేకపోవడం వల్ల నష్టాలు వస్తున్నాయని అనడంలో వాస్తవం లేదన్నారు. గతంలో లాభాలు వచ్చినప్పుడూ మైన్స్ లేవు కదా అని ప్రశ్నించారు. దేశంలోని కొన్ని పరిశ్రమలకు మైన్స్ లేవు అని చెప్పారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. స్టీల్ ప్లాంట్‌లో మేనేజ్మెంట్ లోపాలు ఉన్నాయని... వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో కుమారస్వామి ఏపీకి వస్తారని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు.

# ఎవరు వద్దన్నా లోకేషే మా నాయకుడు

● ప్రజాసేవ చేయాలని లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారు ● పంచాయతీరాజ్ మంత్రిగా లోకేష్ చరిత్ర సృష్టించారని ప్రశంస ● 27 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేశారని ప్రశంస ● మంత్రి అచ్చెన్నాయుడు



ఏపీ మంత్రి నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్లు ఏపీ రాజకీయాల్లో వేడి పుట్టించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... డిప్యూటీ సీఎం అంశంపై నిర్ణయం ఎవరూ వ్యక్తిగతంగా తీసుకునేది కాదని చెప్పారు. పదవులైనా, ఎలాంటి నిర్ణయాలైనా కూటమిలోని మూడు పార్టీల పెద్దలు చర్చించుకుని నిర్ణయం తీసుకుంటారని... ఇందులో వ్యక్తిగత అభిప్రాయాలకు తావు లేదని అన్నారు. విశాఖలో ఈరోజు లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా అచ్చెన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు సేవ చేయాలనే రాజకీయాల్లోకి లోకేశ్ వచ్చారని అచ్చెన్నాయుడు కితాబిచ్చారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా లోకేశ్ చరిత్ర సృష్టించారని, 27 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేశారని, ప్రతి కరెంట్ స్తంభానికి లైట్లు ఏర్పాటు చేసి వెలుగులు నింపారని, ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా తాగునీరు అందించారని ప్రశంసించారు. ఎవరు వద్దన్నా, కాదన్నా టీడీపీకి చంద్రబాబు తర్వాత నాయకుడు నారా లోకేశేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ ఉండకూడదని కక్ష కట్టి వ్యవహరించారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తమలాంటి వాళ్లు కూడా ఎంతో ఇబ్బంది పడ్డామని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. ఏపీ కోల్పోయిన నమ్మకాన్ని ఏడు నెలల కూటమి పాలనలో తిరిగి తీసుకొచ్చామని తెలిపారు. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు.

# కాగ్నిజెంట్ నుంచి రాష్ట్రానికి గుడ్ న్యూస్

● దావోస్ పర్యటన నుంచి చంద్రబాబు తిరుగుప్రయాణం ● నేడు కూడా దావోస్‌లోనే ఉండనున్న లోకేశ్ ● ఇవాళ కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో లోకేశ్ భేటీ ● ఏపీ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామన్న రవికుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైనప్పటికీ, మంత్రి నారా లోకేశ్ దావోస్ లోనే ఉన్నారు. ఇవాళ ఆయన కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో ఎస్. రవికుమార్ తో దావోస్ బెల్వడేర్ లో భేటీ అయ్యారు. రవికుమార్ తో భేటీ అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ నుంచి రాష్ట్రానికి త్వరలోనే గుడ్ న్యూస్ రాబోతోందని చెప్పారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ ను ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయో టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీలో డీప్ టెక్ హబ్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కో-వర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉంది. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్ -2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటివాటిలో హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరాం అని లోకేశ్ వివరించారు. కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ లో పనిచేస్తున్న 80 వేల మంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలను ప్రకటించామని తెలిపారు. గ్లోబల్ స్కిల్ ఇనిషియేటివ్ లో భాగంగా జనరేటివ్ ఏఐ అధునాతన సాంకేతిక నైపుణ్యాల్లో 10 లక్షల మందికి సాధికారిత కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించామని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని రవికుమార్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా లోకేష్ జన్మదిన వేడుకలు

● జన్మదిన వేడుకలు ఎన్డీఏ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించిన ముక్కా విశాల్ రెడ్డి, ముక్కా సాయి వికాస్ రెడ్డి ● బాలింతలకు, బాలింత తల్లులకు, రోగులకు పండ్ల పంపిణీ, ● హాస్పిటల్ ఆవరణలో మొక్కలను నాటిన ముక్కా విశాల్ రెడ్డి ,ముక్కా సాయి వికాస్ రెడ్డి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్; యువగళం సారథి, నవశకానికి వారధి కార్యకర్తల సంక్షేమ పెన్నిధి రాష్ట్ర భవితకు అసలైన ఆశాజ్యోతి అయిన ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ నారా లోకేష్ జన్మదిన వేడుకలు రైల్వే కోడూరు మండలం రాఘవ రాజువురం తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ఎన్డీఏ కూటమి నాయకులతో, కార్యకర్తలతో కలిసి కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి తనయులు ముక్కా విశాల్ రెడ్డి గారు, ముక్కా సాయి వికాస్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత ముక్కా విశాల్ రెడ్డి , ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా విద్యా శాఖ పథకాలకు ఆయా రంగాల్లో విశేష సేవలు అందించిన మహనీయుల పేర్లు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అని ,రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు, అనంతరం టిడిపి కార్యాలయం నందు కేక్ కట్, చేయడం, ధర్మ హాస్పిటల్ రోగులకు పండ్లు పంపిణీ, మొక్కలు నాటడం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోడూరు నియోజకవర్గం టిడిపి యువ నాయకులు ముక్కా విశాల్ రెడ్డి, ముక్కాసాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరువుకున్నారు.



ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ గారు, ఆంధ్రప్రదేశ్ ఖాది మరియు గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి చైర్మన్ కేకే చౌదరి గారు, తెలుగుదేశం సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ గారు, మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కృష్ణా జలాల కేటాయింపుపై
# ఫిబ్రవరిలో విచారణ




డిల్లీ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల విషయంలో ఇవాళ సర్వోన్నత న్యాయస్థానంలో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేయడంతో.. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. కృష్ణా ట్రైబ్యునల్‌కు సంబంధించి మూడు రాష్ట్రాల మధ్య పంపకాలు 2014కు ముందే పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాల వ్యవహారాన్ని తేల్చాలని 2023 అక్టోబరులో కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అంతుకుముందే తెలంగాణ ప్రభుత్వం కృష్ణా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. తెలంగాణ భూ భాగంలోనే కృష్ణా నది ఎక్కువగా ప్రవహిస్తోందని.. అందుకని తెలంగాణకు కృష్ణా జలాల్లో 70 శాతం వాటా ఇవ్వాలని ట్రైబ్యునల్‌ను కోరింది. లేదంటే వ్యవహారం తేలే వరకు రెండు రాష్ట్రాలకు 50శాతం చొప్పున నీటి కేటాయింపులు చేయాలని ట్రైబ్యునల్‌లో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే మరోసారి కృష్ణా ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ప్రత్యేకంగా ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విషయాన్ని ప్రస్తావించింది. ఫిబ్రవరి 19 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకుముందే తాము దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై వాదనలు విని తీర్పు ఇవ్వాలని ఏపీ కోరింది.

# ఫిబ్రవరి 6న ఆంధ్రప్రదేశ్ కేబినెట్ భేటీ




అమరావతి: ఫిబ్రవరి 6వ తేదీన ఏపీ కేబినెట్ భేటీ కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 6న ఉదయం 11 గంటలకు మంత్రివర్గ సమావేశం జరగనుందని సీఎస్ కార్యాలయం సర్క్యులర్ జారీ చేసింది. కేబినెట్ ఆమోదం కోసం ప్రతిపాదిత అంశాలను ఫిబ్రవరి 4వ తేదీన సాయంత్రంలోగా పంపాలని వివిధ ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిన సీఎం చంద్రబాబు వాటిలో దీపం 2.0 పథకాన్ని అమలు చేశారు. అలాగే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అంతేకాకుండ ఉన్నత పాఠశాలల వరకు పరిమితమైన మధ్యాహ్న భోజనం స్కీమ్ ను ఇంటర్ కు పొడిగించారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లో నగదు జమ చేశారు. అంతేకాదు రూ. 6600 కోట్ల రూపాయల వివిధ బకాయిలను కూడ క్లియర్ చేసినట్లు ప్రభుత్వం తెలుపుతోంది.ఈ దశలో సూపర్ సిక్స్ హామీల అమలుపై వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు విమర్శలకు పదును పెట్టాయి. దీనితో సాక్షాత్తు సీఎం చంద్రబాబు విమర్శలకు స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, అందులో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఓ వైపు రాష్ట్ర రాజధాని నిర్మాణం, మరోవైపు అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొనసాగిస్తామంటూ చంద్రబాబు అన్నారు. ఇటీవల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటనకు వెళ్లారు. ఇప్పటికే ఈ పర్యటనలో ఎన్నో కోట్ల పెట్టుబడులను సాధించడమే కాక, ప్రపంచ స్థాయి కంపెనీలు ఏపీవైపు అడుగులు వేసేలా చర్చలు జరుపుకున్నారు.విదేశీ పర్యటన ముగించుకున్న అనంతరం మహిళలకు ఫ్రీ బస్ స్కీమ్, రైతులకు అందించే ప్రోత్సాహం, ఇలా ఒక్కొక్క హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నారు. ప్రధానంగా వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రభుత్వం దృష్టి సారించింది. వాట్సాప్ ద్వార ఏకంగా 150 సేవలను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఈమేరకు ఇప్పటికే వాట్సప్ సంస్థతో సంప్రదింపులు జరిపిన ప్రభుత్వం, ప్రజలకు అన్ని రకాల సేవలు మరింత చేరువ చేయనుంది. కాళ్లరిగేలా ఆఫీసుల చుట్టూ తిరగకుండ, రెవిన్యూ, సచివాలయం ద్వార అందే సేవలను మొబైల్ ద్వారానే ప్రజలు పొందే అవకాశం దీని ద్వార కలుగుతుంది. ఈ కేబినెట్ భేటీలో మరిన్ని అభివృద్ధి అంశాలతో పాటు సూపర్ స్కీమ్ పథకాల అమలుపై చర్చించి కీలక ప్రకటనను ప్రభుత్వం చేసే అవకాశం ఉందని సమాచారం.

## సింగపూర్ దౌత్యాధికారులతో
# డిప్యూటీ సీఎం సమావేశం



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈరోజు సింగపూర్ దౌత్యాధికారులతో సమావేశమయ్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్‌తో భేటీ అయ్యారు. ఉదయం మంగళగిరి క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారు.. పవన్ కల్యాణ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివృద్ధి, అవకాశాలను అన్వేషించే మార్గాలు తదితర అంశాలపై చర్చించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అనంతరం.. సింగపూర్ దౌత్య కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. తమకు ఘనమైన ఆతిథ్యం ఇచ్చినందుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలువుకుంటున్నామని పేర్కొంది. సింగపూర్-ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని పేర్కొంది. ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ భేటీ జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ తెలిపారు.

## నాడు దావోస్‌లో జగన్‌ది విహార యాత్ర
# నేడు చంద్రబాబుది ప్రజాయాత్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన కొనసాగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పన దావోస్ పర్యటన ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. విజన్-2047 అమలు, ఏపీ నెంబర్ వన్ రాష్ట్రంగా నిలవాలని సీఎం చంద్రబాబు తపిస్తున్నారని వివరించారు. దావోస్ లో గడ్డకట్టించే చలిలో కూడా చంద్రబాబు ప్రతి టెంటుకు వెళ్లి పెట్టుబడులు ఆహ్వానించారని వర్ల రామయ్య వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలోనూ దావోస్ వెళ్లారని, నాడు జగన్ చేసింది విహార యాత్ర అయితే, నేడు చంద్రబాబు చేసింది ప్రజాయాత్ర అని ఉద్ఘాటించారు. ఏపీలో పెట్టుబడులకు బిల్ గేట్స్ హామీ ఇవ్వడం విజన్-2047 విజయానికి సంకేతం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసమే చంద్రబాబు, లోకేశ్ దావోస్ వెళ్లారని వర్ల రామయ్య స్పష్టం చేశారు. జగన్ పాలన అంతా అవినీతిమయం అని, అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. జగన్ రాష్ట్రానికి మేలు చేయకపోగా, సీఎం చంద్రబాబు పర్యటనను ప్రశ్నించడం తప్పు అని మండిపడ్డారు.

# పెన్షన్ ఆపడం అన్యాయం

- మంచిర్యాల జిల్లాలో వృద్ధాప్య పెన్షన్ డబ్బులను ఇంటి పన్నులో జమ
- ఇంటి పన్ను కోసం వృద్ధాప్య పెన్షన్ ఆపడం దారుణం
- తక్షణమే వృద్ధులకు పెన్షన్ అందించాలని హరీశ్ రావు డిమాండ్

తెలంగాణ బ్యూరో్రపతినిధి: మంచిర్యాల జిల్లాలో వృద్ధాప్య పెన్షన్ డబ్బులను ఇంటి పన్నులో జమ చేశారు అని మాజీమంత్రి హరీష్ రావు అన్నారు. కొడుకు ఇంటి పన్ను కట్టకుంటే, తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపడం అన్యాయం, అమానుషం అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయని చెప్పారు. పింఛన్ డబ్బులను కూడా ఇంటి పన్ను కింద జమ చేసుకుంటే.. ఆ వృద్ధుల బతుకు బండి నడిచేది ఎట్లా? అని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే ప్రతి నెలా నాలుగు వేల రూపాయల పింఛన్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు వస్తున్న రూ. 2 వేల పింఛన్ ను గుంజుకోవడం దుర్మార్గమైన చర్య అని హరీశ్ రావు ఆరోపించారు. ఇక, ఒకవైపు లబ్ధిదారుల్లో కోత విధిస్తూ.. మరో వైపు చేతికందిన పింఛన్ ను ఇంటి పన్ను బకాయిలో జమ చేయడం శోచనీయం అని బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీ పరిధిలో 15 మంది వృద్ధులకు వెంటనే పింఛన్లు చెల్లించాలని.. ఇంటి పన్ను, ఇతర కారణాలు చెప్పి పింఛన్లు ఆపకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇలా చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు





# అమెజాన్‌తో భారీ ఒప్పందం

- రూ.60 వేల కోట్ల పెట్టుబడులు
- దావోస్ వేదికపై తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

తెలంగాణ బ్యూరో్రపతినిధిః దావోస్లో పెట్టుబడుల సమీకరణలో ఇప్పటికే కొత్త రికార్డు నెలకొల్పిన తెలంగాణ మరో భారీ పెట్టుబడిని సాధించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో అతి పెద్ద పెట్టుబడి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హైదరాబాద్ లో రూ.60,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ కంపెనీ అంగీకరించింది. డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకేతో భేటీ అయ్యారు. దాదాపు రూ.

60000 కోట్ల పెట్టుబడుల ప్రణాళికలతో హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ తమ డేటా సెంటర్‌లను పెద్ద ఎత్తున విస్తరిస్తోంది. భవిష్యత్తులో అర్టిఫిషియల్ ఆధారిత క్లౌడ్ సేవల వృద్ధికి ఈ డేటా సెంటర్లు కీలకంగా మారనున్నాయి. తెలంగాణలో తన క్లౌడ్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి 2030 నాటికి 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులను అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇప్పటికే ప్రకటించింది. ఒక బిలియన్ పెట్టుబడులతో రాష్ట్రంలో మూడు సెంటర్లను గతంలోనే అభివృద్ధి చేసింది. ఈ మూడు కేంద్రాలు ఇప్పటికే పనిచేస్తున్నాయి. కొత్తగా చేపట్టే విస్తరణ ప్రణాళికలకు అవసరమైన భూమిని కేటాయించాలని అమెజాన్ వెబ్ సర్వీసెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. రాష్ట్ర ప్రభుత్వం అందుకు అంగీకరించింది.

అమెజాన్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు మన రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ తో ప్రజా ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన ప్రయత్నాలు ఫలించాయని అన్నారు. ఈ ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో డేటా సెంటర్ల కేంద్రంగా తిరుగులేని గుర్తింపు సాధిస్తుందని ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు.



# పేదల బతుకులు మార్చడమే తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ ధ్యేయం

- ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణ
- త్వరలో నగరంలో భారీ బహిరంగ సభ
- యువత రాజకీయాల్లోకి వచ్చేలా ప్రోత్సహిస్తాం
- తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : పేదల బతుకులు మార్చడమే తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ ధ్యేయమని,శాంతి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ముందుకు సాగడమే కాకుండా యువత రాజకీయాల్లోకి వచ్చేలా తమ పార్టీ ప్రోత్స హిస్తుందని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ స్పష్టం చేశారు. పార్టీ విధివిధానాలు ప్రకటించేందుకు నగరంలో త్వరలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... త్వరలోనే జిల్లాల అధ్యక్ష, కార్యదర్శిలను ఎన్నుకుంటామని తెలిపారు. అభివృద్ధి, ఐక్యత, వ్యవసాయంతో పాటు తెలంగాణ గ్రామీణ ప్రాంతాలకు తోడ్పాటు అందించడం తమ పార్టీ ఎజెండా అన్నారు. రాష్ట్ర ప్రజలకు మార్గ దర్శనం చేస్తూ సరైన నాయకత్వం సూచించే దిశగా ముందుకు సాగుతాం అన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు చేరుకూరి రత్నరాజ్, దాసరి శ్యాం లాల్, బంగారి రమేష్, చిలుక మల్లేశం, జన్ను ప్రభాకర్, కెఎన్.స్వామి దాస్, ఇమ్మానియల్, ఉదయ్ కుమార్, ప్రసంగి, సామ్యేల్, రాజా రత్నం, సోమన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మంచి చేయాలని చూస్తుంటే అడ్డుకుంటారా

- పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని బీఆర్ఎస్ నేతలు
- గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని మంత్రి తుమ్మల ఆగ్రహం

తెలంగాణ బ్యూరో్రపతినిధి: తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని మంత్రి ఘాటుగా స్పందించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు. అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మల మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.

**మంత్రుల జోక్యం ఉండదుః మంత్రి పొన్నం ప్రభాకర్...**

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మంత్రులుగా తమ జోక్యం ఉండదని, న్యాయంగా అర్హులైన వారందరికీ మంజూరు చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులు ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తిస్తారని మంత్రి తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ 15వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరిగేలా సాఫ్‌వేర్ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.2 లక్షలకు పైగా ఇంకా రుణమాఫీ కాని రైతులకు మార్చి నెలలో షెడ్యూల్ పెట్టి రుణమాఫీ చేస్తామని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని, ముందు సమస్యలను అధికారులు, తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యలు పరిష్కరించడం తన బాధ్యతంటూ మంత్రి పొన్నం చెప్పారు.



# దేవిశెట్టి నవీన్‌కుమార్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శ



కరీంనగర్ మేజర్ న్యూస్ : సీనియర్ బిజెపి నాయకులు దేవిశెట్టి నవీన్ కుమార్‌కు మాతృ వియోగం సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం పరామర్శించారు. ఈనెల 17న అనారోగ్యంతో మరణించిన నవీన్ కుమార్ తల్లి దేవిశెట్టి రాజమణి (75) కుటుంబ సభ్యులను కరీంనగర్, గణేష్ నగర్‌లోని వారి స్వగృహానికి మంత్రి బండి సంజయ్ వెళ్లి పరామర్శించారు. రాజమణి మరణానికి తమ తీవ్ర సంతాపాన్ని మంత్రి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని కోరారు. రాజమణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో దేవిశెట్టి రాజమౌళి, ఐ అండ్ పి ఆర్ డిపార్టుమెంటు జాయింట్ డైరెక్టర్ దేవిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు, హన్మాండ్లు, జయంత్ కుమార్, దేవిశెట్టి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హుస్నాబాద్ పట్టణంలోని 6వ వార్డులో రైతువేదిక వద్ద 45లక్షల నిర్మాణ వ్యయంతో నిర్మించనున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం భవనం, ఎల్లమ్మ బజార్ వద్ద 45లక్షల నిర్మాణ వ్యయంతో మిని స్పోర్ట్స్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఎడ్లబండి మీద ఎక్కించి మంత్రిని సగర్వంగా స్వాగతం పలికి రోడ్డు నుండి శంకుస్థాపన వరకు ఎడ్ల బండిపై వచ్చారు. ఎడ్ల బండిపై రావడం ఎంతో ఉల్లసంగా ఉందని మంత్రి ఆహ్లాదం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, రెడ్డి సంఘం అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి, మున్నూరులకాపు సంఘం అధ్యక్షుడు మిల్కురు కన్నయ్య, ఆర్డిఓ రాముర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్

- తనను ఐటీ ఉద్యోగి అంటూ మాట్లాడడంపై ఎక్స్ వేదికగా స్పందించిన మాజీ మంత్రి



తెలంగాణ బ్యూరో్రపతినిది: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. దావోస్ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి తనను ఐటీ ఉద్యోగి అంటూ మాట్లాడడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తనను ఒక ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడొచ్చని అనుకునేవాళ్లకు ఒకటే చెప్పదలుచుకున్నా.. ఐటీ పరిశ్రమలలో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం అనేవి ఎంతో అవసరం అని మాజీ మంత్రి చెప్పారు. కానీ డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, ఢిల్లీ బాసులకి డబ్బుల సంచులు పంపడానికి ఇవేమీ అవసరం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.."ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంతో కష్టపడి వారి జీవనోపాధిని పొందుతున్నారు.

ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల్లో ఉన్న అక్కాచెల్లెళ్లకు, అన్నాదమ్ముళ్లకు సలాం.. మీ మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక. మీరు లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయి. మీ విద్యార్హతలు, నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటి వాళ్లు ప్రవేశపెట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం.

నా విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఐటీలో నా నేపథ్యం, ముఖ్యంగా ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు నాకు ఎప్పటికీ గర్వకారణం" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కాగా, దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను పొలిటీషియన్‌ను కాబట్టి పాలసీ మేకర్‌లాగా ఉంటానని, కేటీఆర్ ఐటీ ఉద్యోగం చేశారు కాబట్టి ఆయన ఆలోచనలు ఓ ఉద్యోగి లాగానే ఉంటాయని వ్యాఖ్యానించారు.

# జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

- పెండింగ్‌లోని సమస్యలను పరిష్కరించాలని వినతి

తెలంగాణ బ్యూరో్రపతినిది: మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిశారు. కమిషనర్‌ను కలిసి హైదరాబాద్‌లోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై నేతలు వినతిపత్రం సమర్పించారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భేటీ అయ్యారు. కేవలం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను మాత్రమే ఛాంబర్ లోపలకు కమిషనర్ అనుమతించారు.

ఛాంబర్ బయటనే బీఆర్ఎస్ కార్పొరేటర్లు వెయిట్ చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానంపై ఎల్లుండి పార్టీ మీటింగ్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నగరంలో ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. స్ట్రీట్ లైట్స్ ఎక్కడ వెలగట్లేదు, రోడ్లు సరిగ్గా లేవు అని చెప్పారు. ఫ్లై ఓవర్లపై నిర్మాణాలు ఆగిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది ఏ పనులు చేయకపోయినా తాము సైలెంట్‌గా ఉన్నాం.. ఇకనుంచి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.

లక్షల సంఖ్యలో రేషన్ కార్డుల అప్లికేషన్లు వచ్చాయి.. దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు సంబంధించిన ప్రోటోకాల్‌ను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేలకు చెప్పకుండానే శంకుస్థాపనలు ఎలా చేస్తున్నారని నిలదీశారు. అధికారులు తమ ఫోన్లు ఎత్తడం లేదు.. తమ నెంబర్లు బ్లాక్ చేస్తున్నారని ఆరోపించారు.

వైకుంఠ ధామాల నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయని చెప్పారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా ఇన్నిరోజులు తాము ఎలాంటి ఆందోళన చేయలేదని అన్నారు.

జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో తమ పార్టీ సభ్యులే మెజార్టీ సంఖ్యలో ఉన్నారు.. అయినా తమ సభ్యుల ప్రశ్నలు ఎందుకు పట్టించుకోవడం లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.





# కాంగ్రెస్‌లో రచ్చకెక్కిన విభేదాలు

- పటాన్‌చెరులో ఆందోళనలు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రత్యర్థి వర్గం ఆందోళన
- ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నేతలు నినాదాలు

తెలంగాణ బ్యూరో్రపతినిధి: సంగారెడ్డి కాంగ్రెస్‌లో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రత్యర్థి వర్గం ఆందోళనకు దిగింది. సేవ్ కాంగ్రెస్.. సేవ్ పటాన్‌చెరు అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా గురువారం కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ పటాన్‌చెరు అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నేతలు నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపిటీసీలు, సర్పంచులకు ప్రాధాన్యం ఇస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేసేందుకు కాటా శ్రీనివాస్ వర్గీయులు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటు చేసుకుంది. రెండు రోజుల క్రితం ఐడీఏ బొల్లారంలో ఎమ్మెల్యేను కాటా శ్రీనివాస్ వర్గం అడ్డుకున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ కార్యకర్తలు అంబేద్కర్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించిన అనంతరం పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే కార్యాలయంలో కుర్చీలను విరగొట్టారు కాంగ్రెస్ కార్యకర్తలు. పరిస్థితి అదుపు తప్పడంతో వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేశారు.

ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్ తరలించారు. కాగా.. బీఆర్ఎస్ పార్టీ నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పది నియోజకవర్గాల్లో ఇప్పటి కూడా ఇబ్బందులు కొనసాగుతూనే ఉన్నాయి. వీటిని పరిష్కరించేందుకు అప్పట్లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ప్రయత్నించారు. అయితే పాత, కొత్త నేతల మధ్య సమన్వయ లోపం వల్లే ఏదో చోట గొడవలు బయటపడుతూనే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా బీఆర్ఎస్ నుంచి పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గెలుపొందిన గూడెం మహిపాల్ రెడ్డి.. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలతో పాటు పటాన్‌చెరులో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. రెండు నెలల క్రితం పటాన్‌చెరు నుంచి కాటా శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో కొంత మంది కార్యకర్తలు గాంధీభవన్‌కు వచ్చారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గురించి.. ఆయన రావడం వల్ల కలుగుతున్న ఇబ్బందుల గురించి లిఖితపూర్వకమైన లేఖను పీసీసీ చీఫ్‌కు ఇచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పీసీసీ చీఫ్.. పటాన్‌చెరులో ఉన్న సమస్యలను అధ్యయనం చేసి, పరిష్కరిస్తామని వారికి హామీ కూడా ఇచ్చారు. అయితే ఇప్పటి వరకు సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఎమ్మెల్యే మహిపాల్, కాటా శ్రీనివాస్ వర్గాల మధ్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి.

నిన్నటి నుంచి పటాన్‌చెరులో వచ్చిన ప్రోటోకాల్ సమస్యను ఇరువర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈ క్రమంలో సేవ్ కాంగ్రెస్.. సేవ్ పటాన్‌చెరు నినాదంతో నిన్నటి నుంచి ఆందోళనలు చేస్తున్నారు. శుక్రవారం గాంధీ భవన్‌కు తమ సమస్యలను పీసీసీ చీఫ్ దృష్టికి మరోసారి తీసుకువెళ్తామని పటాన్‌చెరు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

KFINTECH
EXPERIENCE TRANSFORMATION

**KFIN TECHNOLOGIES LIMITED**

**CIN: L72400TG2017PLC117649**

**Registered office address:** Selenium, Tower B, Plot No- 31 & 32, Financial District, Nanakramguda, Serilingampally, Hyderabad, Rangareddi, Telangana - 500032, **Tel. No.:** 040 7961 5565, **Website:** www.kfintech.com, **Email:** investorrelations@kfintech.com

**Extract of unaudited consolidated financial results for the quarter and nine months period ended December 31, 2024**

(₹ in millions)

| Sl. No. | Particulars | Quarter ended | | | Nine months period ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | December 31, 2024 (Unaudited) | September 30, 2024 (Unaudited) | December 31, 2023 (Unaudited) | December 31, 2024 (Unaudited) | December 31, 2023 (Unaudited) | March 31, 2024 (Audited) |
| 1 | Revenue from operations | 2,900.18 | 2,804.74 | 2,187.17 | 8,080.54 | 6,091.92 | 8,375.33 |
| 2 | Net profit before tax (from ordinary activities) | 1,220.91 | 1,194.68 | 894.45 | 3,333.65 | 2,330.10 | 3,273.82 |
| 3 | Net profit before tax (after extraordinary activities) | 1,220.91 | 1,194.68 | 894.45 | 3,333.65 | 2,330.10 | 3,273.82 |
| 4 | Net profit after tax attributable to shareholders of the Company | 901.78 | 893.22 | 668.26 | 2,475.72 | 1,715.80 | 2,460.48 |
| 5 | Total comprehensive income attributable to shareholders of the Company | 895.00 | 907.58 | 669.95 | 2,483.39 | 1,730.30 | 2,456.05 |
| 6 | Paid-up equity share capital | 1,718.33 | 1,714.07 | 1,706.46 | 1,718.33 | 1,706.46 | 1,709.89 |
| 7 | Reserves (excluding "revaluation reserve") | 11,435.58 | 10,440.37 | 8,909.40 | 11,435.58 | 8,909.40 | 9,695.03 |
| 8 | Securities premium account | 5,712.54 | 5,631.49 | 5,474.70 | 5,712.54 | 5,474.70 | 5,544.26 |
| 9 | Earnings' per equity share ('EPS') [face value of share: ₹10 each]* | | | | | | |
| | Basic | 5.25 | 5.21 | 3.92 | 14.45 | 10.09 | 14.46 |
| | Diluted | 5.21 | 5.16 | 3.88 | 14.34 | 10.00 | 14.34 |

*EPS is not annualized for the periods.*

**Notes:**

1 Financial results of KFin Technologies Limited (standalone financial results)

(₹ in millions)

| Sl. No. | Particulars | Quarter ended | | | Nine months period ended | | Year ended |
|---|---|---|---|---|---|---|---|
| | | December 31, 2024 (Unaudited) | September 30, 2024 (Unaudited) | December 31, 2023 (Unaudited) | December 31, 2024 (Unaudited) | December 31, 2023 (Unaudited) | March 31, 2024 (Audited) |
| 1 | Revenue from operations | 2,823.95 | 2,692.28 | 2,105.35 | 7,812.14 | 5,864.90 | 8,108.27 |
| 2 | Net profit before tax (from ordinary activities) | 1,228.29 | 1,147.57 | 886.01 | 3,287.59 | 2,345.67 | 3,251.42 |
| 3 | Net profit before tax (after extraordinary activities) | 1,228.29 | 1,147.57 | 886.01 | 3,287.59 | 2,345.67 | 3,251.42 |
| 4 | Net profit after tax | 910.44 | 851.77 | 658.10 | 2,440.75 | 1,726.76 | 2,454.24 |

2 The financial results have been prepared in accordance with Indian Accounting Standard prescribed under Section 133 of the Companies Act, 2013 and are in compliance with the presentation and disclosure requirements of Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended).

3 The above results have been reviewed and recommended to the Board of Directors by the Audit Committee and subsequently approved by the Board of Directors at its meeting held on January 23, 2025. The statutory auditors have expressed an unmodified review conclusion on these results.

4 The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the quarter and nine months period ended Financial Results (Standalone and Consolidated) are available on the websites of BSE Limited i.e. www.bseindia.com, National Stock Exchange of India Limited i.e. www.nseindia.com and the Company i.e. www.kfintech.com. The same can be accessed by scanning the QR code provided below:

Place: Hyderabad
Date: January 23, 2025

*for* **KFin Technologies Limited**
SD/-
**Sreekanth Nadella**
Managing Director and Chief Executive Officer
DIN: 08659728

Adfactors 595/25

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
24 జనవరి 2025



# సంపాదకీయం



suryaeditpage@gmail.com

నేటి బాలికలే రేపటి కుటుంబాల వెలుగుల దివ్వెలు. నేటి బాలికల విద్య వికాసమే భవిష్యత్తు లింగ సమానత్వానికి సాధనం. బాలికలు శక్తివంతం అయితే సమాజం శక్తివంతం అయినట్లే. భారతాన్ని ఉన్నత స్థాయిలో చూడాలంటే నేటి బాలికలను విద్యావంతులను చేయాలి. ఒక్క బాలిక చదువు, ఆ కుటుంబానికే వెలుగు. బాలికలను నిర్లక్ష్యం చేసిన సమాజం పలు సామాజిక సమస్యలతో చచ్చుబడి పోతుంది. బాలిక బలహీణమైతే రేపటి తరం కూడా రోగాలమయం అవుతుంది. లింగ అసమానతల విష వలయంలో చిక్కిన నేటి బాలిక జీవితం ప్రశ్నార్థకంగా మారుతున్నది. నేటి సమాజంలో మహిళాశక్తిని రుజువు చేసిన అతివలు ఎందరో నేటి బాలికలకు ప్రేరణగా నిలుస్తున్నారు. బాలికల విద్యతోనే సమాజ ఉన్నతి సాధ్యపడుతుందని నినదించిన తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిభాయ్ పూలే నేటి బాలికలకు ఆదర్శం. దేశ ప్రధానిగా ధైర్యసాహసాలను ప్రదర్శించిన ఇందిరా గాంధీ, సరోజనీ నాయుడు, రాణి ఝాన్సీ లక్ష్మిభాయి, రాణి రుద్రమదేవి, అహల్యాభాయి హెూల్కర్, మేరీ కోమ్, ఇందిర నూయి, నిర్మల సీతారామన్, నీతా అంబానీ, సుష్మా స్వరాజ్, సానియా మిర్జా లాంటి ఎందరో మహిళలు తమ సత్తాను చాటుకొని సమాజాభివృద్ధికి కృషి చేశారు.

అమ్మాయి అంటే అత్తింటికి పోయేదే అని, బాలిక ఇంటి పని మనిషి మాత్రమే అనే భావనలు నేటికీ తల్లితండ్రుల్లో నెలకొని ఉండడం విచారకరం. బాలురతో సమానంగా పెంచాల్సిన బాలికలను తల్లితండ్రులే చిన్న చూపు చూడడం

## సమస్యల వలయంలో బాలికలు !

క్షమించరానంత నేరం. బాలికలను కార్మికులుగా మార్చడం, అవిద్య, పెంపకంలో నిర్లక్ష్యం, లింగ వివక్ష, బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా, బలవంతంగా పులుపు వృత్తిలోకి నెట్టడం, శారీరక మానసిక హింస, లింగ నిష్పత్తి పడిపోవడం, కనీస అవసరాల కొరత, వ్యక్తిగత అపరిశుభ్రత, నిరుద్యోగం, వంటింట్లోనే బందీ చేయడం, వరకట్న సమస్యలు, పోషకాహార లోపం, ద్వితీయ శ్రేణి పౌరురాలిగా పెంచడం, గర్భంలో బాలిక ఉందని తెలిసి భ్రూణ హత్యలు, గృహ హింస, ఆర్థిక అసమానతలు లాంటి పలు సవాళ్ల నడుమ భారతీయ బాలికలు బక్కచిక్కి పోతున్నారు. ఇలాంటి అనేక సవాళ్ల నడుమ నసుగుతున్న బాలిక బాల్యానికి సంబంధించిన పూర్తి అవగాహన కల్పించటానికి 2008 నుంచి ప్రతి ఏట 24 జనవరిన "జాతీయ బాలికల దినం" పాటించడం జరుగుతున్నది. జాతీయ బాలికల దినం-2025 ఇతివృత్తంగా "ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికల సాధికారత( ఎంపవర్ గర్ల్స్ ఫర్ బ్రైట్ ఫ్యూచర్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. బాలికల వికాసానికి ప్రభుత్వాలతో పాటు పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు ఎంతో కృషి చేయాల్సి ఉంది. బాలికలకు విద్య, స్వేచ్ఛయుత వాతావరణంలో పెంపకం, పోషకాహార కల్పన, బాల్య వివాహాలకు అడ్డుకట్ట, బాలికలను కార్మికులగా మార్చ డాన్ని నేరంగా భావించడం, ఆరోగ్య సంరక్షణ, బాలికలకు భద్రత కల్పన, వరకట్న నిషేధం, సాధికారత సాధించే మార్గాల్లో నడపడం, లింగ సమానత్వ సాధన లాంటి చర్యలు బాలికల వికాసానికి దోహదపడతాయి. ఇదే క్రమంలో భారత ప్రభుత్వం తీసుకున్న పథకాల్లో "బేటీ పడావో బేటీ బచావో", "సుకన్య సమృద్ధి యోజన", "బాలిక సమృద్ధి యోజన", "లాడ్లీ స్కీమ్", బాలికల విద్య పథకాలు లాంటివి ఎన్నో ప్రవేశ పెట్టినప్పటికీ పరిస్థితిలో ఊహించినంత మార్పు కనిపించడంతో లేదు.

నేటి జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మన ఇంటి అమ్మాయిలను అబ్బాయిలకా తీసిపోకుండా సకల సౌకర్యాలను కల్పిస్తూ విద్యను నేర్పిస్తే రేపు అమ్మనాన్నల పేరును నిలపడానికి అమ్మాయిలు కూడా ముందుంటారు. నేటి ఆధునిక యుగపు మహిళలు చేరని రంగం లేదు, సాధ్యం కాని వృత్తి లేదు. రక్షణ రంగంలో చేరి యుద్ధం చేయడం, యుద్ధ విమానాలను నడపడం, అంతరిక్షంలోకి వ్యోమగాములుగా వెళ్లడం, రాజ్యాధికారాలు నిర్వహించగలగడం లాంటి అన్ని విధులను మహిళలు మహత్తరంగా నిర్వహిస్తున్న వేళ మన బాలికలకు విద్య అనే జీవితకాల రక్షణ కవచం తొడిగి రేపటి భవ్య భవితకు గట్టి శక్తివంతమైన బాలికల పునాదులు వేద్దాం.

# తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడెవరు?

- తెరపైకి బీసీ నేతలు పోటీలో ఎంపీలు ఈటల, ధర్మపురి అరవింద్
- ఎంపీలు రఘునందన్ రావు, డీకే అరుణ, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేర్లూ పరిశీలన
- పోటా పోటీగా పెరుగుతున్న ఆశావాహులు
- తెర వెనుక చక్రం తిప్పుతున్న మరి కొందరు
- తెర ముందు తమకే వస్తుందంటూ అందరిలోనూ ధీమాలు



విద్య వెంకట్
తెలంగాణ బ్యూరో 9391618181


తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నియమించబోయే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పదవి ఎవరిని వరిస్తుందో అన్న ఉత్కంఠ నెలకొంది. తెలంగాణకు కాబోయే బీజేపీ అధ్యక్షుడు ఎవరు? అధికార పార్టీ వ్యూహాలను తిప్పుకొట్టే నేత కోసం వడపోస్తుందా? ఈసారి బీసీకి ప్రాధాన్యత ఇవ్వనుందా? తొలుత ఈటెల పేరు వినిపించినా, ఎందుకు వెనక్కి వెళ్లింది? కాళేశ్వరం అవినీతి ఆయన మెడకు చుట్టుకుంటుందనే భయం వెంటాడుతుందా? అదే జరిగితే అధ్యక్షుడు ఎంపిక మరింత డిలే అవుతుందా? రామ్ అస్త్రం ఈసారి ఫలిస్తుందా? తెరపైకి వచ్చిన ఆ ముగ్గురెవరు? ఇవే ప్రశ్నలు చాలామంది కమలం కార్యకర్తలను వెంటాడుతోంది.

పార్లమెంట్ ఎన్నికల తర్వాత కొన్ని రోజులకే బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్ష పదవి ప్రకటిస్తారని ఊహగానాలు వచ్చాయి. కానీ అధిష్టానం దానిపైన నిర్ణయం తీసుకోలేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించి అసెంబ్లీ ఎన్నికల్లో ఇతర రాజకీయ పార్టీల కంటే అధికంగా బీసీ అభ్యర్థులకు పోటీ చేసేందుకు అవకాశం కల్పించింది. ఎన్నికల తర్వాత ఆరు నెలలలోపు పార్లమెంటు ఎన్నికలు జరగడం తో రాష్ట్ర అధ్యక్ష పదవి వాయిదా పడింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ సైతం నూతన అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించి మరోసారి బిజెపి అధ్యక్ష రాష్ట్ర పదవి బీసీ నేతను ప్రకటిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎంపిక మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలుత ఐదారుగురి పేర్లు వినిపించినా చివరకు ముగ్గురు నేతలను ఫైనల్ చేసినట్టు పార్టీ వర్గాల మాట. రేసులో ఎంపీలైన ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, డీకే అరుణ, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నలుగురిలో ఎవరి పీఠం దక్కనుందనేది చర్చ అప్పుడే మొదలైపోయింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన స్థానంలో కొత్త వ్యక్తిని ఎంపిక చేసేందుకు కొన్నాళ్లుగా కసరత్తు చేస్తోంది ఆ పార్టీ. బీసీ కార్డుతో ముందుకెళ్లాలని భావించింది హైకమాండ్. ఈటల వైపు మొగ్గ చూపినట్టు హస్తినలో ఓ వార్త హంగామా చేసింది. కాకపోతే ఆయనకు చిక్కు సమస్యలు లేకపోలేదు. తెలంగాణ ఉద్యమ పార్టీగా ముద్రపడిన తెలంగాణ రాష్ట్ర సమితి నుండి ఎమ్మెల్యేగా ఏడుసార్లు గెలుపొంది రెండుసార్లు మంత్రి పదవి చేపట్టిన బలమైన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తారని ఆరు నెలలుగా ప్రచారం జరుగుతుంది. అయితే వామపక్షం నుంచి వచ్చిన నేతగా పేరుంది. ఆయనకు అధ్యక్ష పగ్గాలు ఇస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయంటూ పలువురు నేతలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. ఈటల రాజేందర్ నియమిస్తే కషాయి కార్యకర్తలు, అభిమానులు ఎలా రిసీవ్ చేసుకుంటారోనన్న అభిప్రాయం లేకపోలేదు. భారతీయ జనతా పార్టీలో ఉన్న బలమైన బీసీ నేతగా ఉన్న ఈటల రాజేందర్ ను నియమించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఉపయోగపడతారన్న చర్చ సైతం జరుగుతోంది. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు విచారణలో ఆయన పేరు బయటకు వచ్చింది. రేపో మాపో ఆయన్ని కమిషన్ విచారిస్తుందన్న వార్తల నేపథ్యంలో హైకమాండ్ రిపోర్టు కోరడం జరిగిపోయింది. దీని మూలంగా ఈటలను అధ్యక్షునిగా నియమిస్తారా లేదా అన్న ప్రశ్న సైతం ఆయన అభిమానుల్లో కలవరపెడుతుంది. విశ్లేషణ ద్వారా తనదైన శైలిలో మీడియాలో అటు అధికార కాంగ్రెస్ పార్టీని ఇటు ప్రతిపక్ష బిఆర్ఎస్ లను ఎండగడుతూ భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సైతం తనదైన శైలిలో రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కించుకోవాలన్న వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. అధ్యక్ష పదవి కోసం జాతీయ మీడియాతో పాటు తెలుగు మీడియాలో సైతం తరచూ విశ్లేషణలు పాల్గొంటూ ఎన్డీఏ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు భారతీయ సైతాంతిక సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం విశేషంగా కృషి చేస్తున్నారు. అదే స్థాయిలో ప్రతిపక్ష పార్టీలను చీల్చి చెండాడుతున్నారు. తెలంగాణ ప్రాంతంలో ప్రశ్నించే గొంతుకగా ఉన్నవారిపట్ల అభిమానించే వారిలో ఎంపీ రఘునందన్ రావు సైతం ఒకరు కేంద్ర నాయకత్వం తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తుందన్న ఆశలు రఘునందన్ రావు ఉన్నట్లు తెలుస్తోంది. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యునిగా కొనసాగుతున్న ఎంపీ అరవింద్ పసుపు బోర్డు ఏర్పాటు సందర్భంగా భారతీయ జనతా పార్టీకి మైలేజ్ తీసుకొచ్చే విధంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం హామీకి కట్టుబడి పని చేసిందని ప్రకటించారు. మరోవైపు ధర్మపురి అరవింద్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యే అవకాశం ఉందని పేరుకు కూడా బలంగా వినిపిస్తోంది. మాజీ ఎమ్మెల్సీ సీనియర్ బిజెపి నేత రామచందర్ రావు కోసం

సరిగ్గా ఇదే సమయంలో ఆర్ఎస్ఎస్లో కీలకంగా వ్యవహరించే బీజేపీ నేత రామ్మాధవ్ ఎంట్రీ ఇచ్చినట్టు సమాచారం. ఆయన లాబీయింగ్ చేస్తున్నట్లు అంతర్గత సమాచారం. ఆ ఇద్దరు నేతలు పార్టీ భావజాలంతో రాజకీయాల్లోకి వచ్చారని, ఎవర్ని అధ్యక్షుడిగా నియమించినా బాగుంటుందని చెబుతున్నారట. రామ్ మాధవ్ మాట కచ్చితంగా హైకమాండ్ వింటుందని చెబుతున్నారు కొందరు నేతలు. చాలా రాష్ట్రాల్లో పార్టీ విజయం వెనుక వ్యూహాలు రచించడంలో ఆయన సక్సెస్ అయ్యారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి విషయంలో రామ్మాధవ్ చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. ఎంపిక చివరకు వచ్చిన వేళ రామ్ ఎంట్రీ ఇవ్వడంతో ఈటల అనుచరులు కలవరపడుతున్నారు. జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక మరింత డిలే కావచ్చన్న వార్తలు సైతం లేకపోలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లకే పరిమితమైనప్పటికీ ఆరు నెలల్లోనే 8 పార్లమెంట్ సీట్లు గెలుపొంది భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో అధికార పార్టీకి ది అంటే ఢీ అన్నట్లు బలోపేతమైనట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో త్వరలో నిర్ణయించబోయే రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొంది. దీంతో పార్టీ జాతీయ నాయకత్వం సమర్థవంతమైన నేతని రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టబెట్టాల అన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మొత్తానికి కొద్దిరోజుల్లో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎవన్నది తేలిపోనుంది

# రిజర్వేషన్లతో రాజ్యాధికారం సాధ్యమేనా?

- అన్నింటా రిజర్వేషన్లు అమలు చేస్తున్న పాలకులు..
- రాజ్యాధికారం విషయానికి వచ్చే సరికి మాత్రం మౌనం
- బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు
- కమిషన్ ఏం నివేదిక ఇవ్వబోతోందన్నదే సర్వత్రా చర్చ
- ఇంతవరకు సేవలందించిన స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్నికల బరిలో నిలబడలేని పరిస్థితి ఖాయం



-ఫిరోజ్ ఖాన్
9640466464

విద్యలో రిజర్వేషన్.. ఉద్యోగాల్లో రిజర్వేషన్.. సర్పంచ్ గా నిలబడాలన్నా రిజర్వేషన్.. కౌన్సిలర్గా పోటీ చేయాలన్నా రిజర్వేషన్.. మున్సిపల్ చైర్ పర్సన్..జడ్పీ చైర్పర్సన్ కావాలన్నా రిజర్వేషన్..ఇలా అన్నిం టా రిజర్వేషన్లు అమలు చేస్తున్న పాలకులు.. రాజ్యాధికారం విషయానికి వచ్చే సరికి మాత్రం మౌనం వహిస్తున్నా రు. వివిధ వర్గాలు రాజ్యాధికారం సాధించే అవకాశాలున్న పదవులైన మంత్రి, సీఎం, ప్రధానమంత్రి పదవుల విషయంలో మిన్నకుండి పోతున్నారు.

**స్థానిక, మున్సిపల్ రిజర్వేషన్లపై చర్చ:** ప్రస్తుతం తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలపై జోరుగా చర్చ నడుస్తున్నది. బీసీ రిజర్వేషన్లను ఫైనల్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ త్వరలో నివేదిక అందజేయనుంది. ఈ నేపథ్యంలో నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో ఇప్పుడు చర్చ అంతా రిజర్వేషన్ల గురించే. ఏ వార్డు ఎవరికి కేటాయిస్తారు? ఏ వర్గానికి అది రిజర్వు అవుతుంది? అనే అంశాలు రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తున్నాయి. రిజర్వేషన్ అనుకూలంగా వస్తే సంబరాలు.. లేకుంటే నిరాశ అనే పరిస్థితి ఉన్నది. రిజర్వేషన్ అనుకూలంగా లేకపోతే అప్పటి వరకు ఆ కాలనీలో ప్రజలకు సేవలందించిన కౌన్సిలర్ ఎన్నికల బరిలో నిలబడలేని పరిస్థితి వస్తుంది. మరికొందరికి అదృష్టం కలిసి వస్తుంది. స్థానిక సం స్థల ఎన్నికల్లో సైతం ఇదే పరిస్థితి. పోటీ చేయాలనుకున్న వారు పోటీకి దూరమైపోతారు. అనుకోని అదృష్టం కలిసి వస్తే మరికొందరు సర్పంచులుగా గెలుపొందుతారు. మరికొందరు జడ్పీ చైర్ పర్సన్, మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాలను అధిరోహిస్తారు.

**ర్యాండమైజేషన్ పద్ధతి.. :** స్థానిక సంస్థలు, మున్సిపాలిటీల్లో ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆయా వార్డులకు రిజర్వేషన్ కేటాయిస్తారు. సర్పంచ్ అయినా, కౌన్సిలర్ అయినా.. మున్సిపల్, జడ్పీ చైర్ పర్సన్లయినా.. రిజర్వేషన్ మారుతూ ఉంటుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్ ర్యాండమైజేషన్ కాలపరిమితిని పదేండ్లుగా నిర్ణయించగా, ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఐదేండ్లకు కుదించింది. ర్యాండమైజేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేస్తుండడం బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు లాభమే. ఒకటి, రెండు సార్లయినా పదవులను అధిరోహించే అవకాశం దక్కుతుంది. అయితే రిజర్వేషన్ జనరల్ అయితే పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అవకాశమిచ్చిన దాఖలాలు చాలా తక్కువ. అగ్రవర్ణాల వారికే అవకాశమిస్తూ ఉంటాయి. ఇంకా తాము ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి పని చేస్తున్నామంటూ ఊదరగొడుతూ ఉంటాయి.

**చిత్తశుద్ధిని శంకించాల్సిందే.. :** అవసరమున్నప్పుడు రాజ్యాంగాన్నే సవరిస్తున్న పాలకులు.. ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి లాంటి పదవుల కు రిజర్వేషన్ అమలు విషయంలో మౌనంగా ఉండడంతో వారి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తున్నది. భారతదేశంలో ప్రతి ఎన్నిక పరోక్ష పద్ధతిలోనే ఉంటుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలనేవి కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యక్ష పద్ధతిలో జరుగుతుండగా.. మరికొన్ని రాష్ట్రాల్లో పరోక్ష పద్ధతిలో నిర్వహిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ ప్రమాణ స్వీకారం చేసే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలోనే నిర్వహించారు. ఆ తర్వాత నిబంధనలను మార్చి వైఎస్ఆర్ పరోక్ష పద్ధతిలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించారు. మున్సిపాలిటీ విషయానికి వస్తే కౌన్సిలర్లంతా కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అదే అసెంబ్లీలో ఎమ్మెల్యేలంతా కలిసి ముఖ్యమంత్రిని, పార్లమెంట్ లో ఎంపీలంతా కలిసి ప్రధానమంత్రిని ఎన్నుకుంటారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో రిజర్వేషన్ అమలు చేస్తున్న పాలకులు.. మరీ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఎన్నిక విషయంలో రిజర్వేషన్ గురించి మాట మాత్రం కూడా మాట్లాడరు.

**మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.. :** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఇప్పటి వరకు బడుగు, బలహీన, అణగారిన వర్గాల నుంచి ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులుగా ఎన్నికైన వారు అంతంత మాత్రమే. ఒకటి, రెండు సార్లు అవకాశమొచ్చినా.. ఆ తర్వాత అగ్రవర్ణాల కుట్రలకు వారు బలవుతూనే ఉన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర, దేశ పాలకులు.. తమ మంత్రివర్గంలో ఎందరికి అవకాశమిచ్చారో చెప్పుకోలేకపోతారు. దశాబ్దాలపాటు దేశాన్ని పాలించిన అగ్రవర్ణాలు బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసింది అంతంత మాత్రమే. అయితే వారికి అన్ని రంగాల్లో అవకాశమిస్తామని గొప్పలు చెప్పుకుంటూనే.. రాజ్యాధికారం విషయానికి వచ్చే సరికి మౌనం వహిస్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో గెలవాలంటే కోట్ల రూపాయల డబ్బు అవసరం. అది ఎలాగూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల వద్ద లేదు. అయితే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పదవులకు సైతం రిజర్వేషన్లు అమలు చేస్తే రాజ్యాధికారం సాధించే అవకాశం వస్తుంది. ఈ దిశగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలు పోరాటాలు చేయాల్సి ఉంది. కొత్త తరహా ఉద్యమాన్ని లేవదీస్తేనే ఇది సాధ్యమవుతుంది.

# ప్రజాస్వామ్యంలో రాజ్యాంగానికి ఉత్కృష్ట స్థానం



భారత రాజ్యాంగం ద్వారా భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగాన్ని అమలు పరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ అమలు దినమైన. జనవరి 26 రోజును గణతంత్ర దినంగా జరుపు కుంటారు.

పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యాంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది.

రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేక దేశాలు రాజ్యాంగాలను రచించాయి.

అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదివాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్సందేహంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన (ముసాయిదా) డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, న్యాయ కోవిదులు అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, వివిధ రంగాల నిపుణులు, ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు.

రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు.

రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్గా, జవహర్లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లభ్ పంత్, బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు.

2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది.

ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో ఆమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు.

భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటి. భారత రాజ్యంగ రూపకల్పన సమయంలో 8 షెడ్యూళ్ళు ఉండగా ప్రస్తుతం 12 షెడ్యూళ్ళు ఉన్నాయి. అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం ఇది. రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది. ప్రధానంగా ప్రజలందరికీ స్వేచ్ఛ, పార్ల మెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థ, ప్రాథమిక విధులు, ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు, ద్వి సభా విధానం, భాషలు, వెనక బడిన సామాజిక వర్గాల సంబంధిత అంశాలన్నీ చేర్చబడినాయి. 1936 భారత ప్రభుత్వ చట్టం ప్రకరణలు , 16 షెడ్యూళ్ళు, 14 విభాగాలు ఉండగా, దానిని రద్దు పరుస్తూ, 315 నిబంధనలు , 8షెడ్యూళబ్బు భారత రాజ్యాంగ రూపకల్పనా సమయంలో ఉండగా, ప్రస్తుతం 12 ఉన్నాయి. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్ ను చేర్చగా , 1985లో 52 వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్ గాంధీ ప్రధాని కాలంలో 10వ షెడ్యూల్, తర్వాత 1992 సంవత్సరంలో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా 11 మరియు 12 వ షెడ్యూల్స్ ను చేర్చడం జరిగింది. భారత దేశ గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలు లోనికి వచ్చిన రోజు జరుపుకునే సంప్రదాయాచరణ అమలవుతున్నది. 1935 భారత ప్రభుత్వ చట్టానికి బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని "భారత దేశ గణతంత్ర దినం"అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొంది, 1950 జనవరి 26న దీనిని ప్రజాతంత్ర పాలన పద్ధతి ' న అమల్లోకి తేవాలని నిర్ణయించారు. జనవరి 26 ను ,"స్వతంత్ర దినం"గా వ్యవహరించగా, దేశ స్వాతంత్ర్య దినం బ్రిటిషర్లు నిర్ణయించినది కావడం వల్ల, నెహ్రూ తదితర జాతీయోద్యమ అగ్రనేతలు జనవరి 26 ను దేశ గణతంత్ర దినంగా చేశారు.

రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు.

ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హెూదా ఉంటుంది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. భాదితుల హక్కులను కాపాడటం. తీవ్రమైన నేరాలను నివారించడం, శాంతి, భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్య యుత కృషి జరగాలి. అప్పుడే రాజ్యాంగ లక్ష్యం, న్యాయ పరిరక్షణ సాకారం కాగలుగుతాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్



## స్వల్ప లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్గా ప్రారంభమైన సూచీలు ఆటో, ఐటీ కంపెనీల షేర్ల మద్దతుతో రాణించాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఎంఅండ్ఎం, సన్ఫార్మా షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 115 పాయింట్లు, నిఫ్టీ 50 పాయింట్ల చొప్పున లాభపడ్డాయి.సెన్సెక్స్ ఉదయం 76,414.52 (క్రితం ముగింపు 76,404.99) వద్ద ఫ్లాట్గా ప్రారంభమైంది. ప్రారంభంలోనే కాస్త ఒత్తిడికి లోనైన సూచీ ఇంట్రాడేలో 76,202.12 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఐటీ, ఆటో రంగ షేర్లలో మదుపర్లు కొనుగోళ్లకు దిగగా ఇంట్రాడేలో 76,743.54 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 115 పాయింట్లు లాభంతో 76,520.38 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 పాయింట్ల లాభంతో 23,205.35 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, ఎంఅండ్ఎం, సన్ఫార్మా, జొమాటో, టెక్మహీంద్రా, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఐటీసీ, బజాజ్ఫైనాన్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ, హెచ్యూఎల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 78.97డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,755 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.86.47 వద్ద ముగిసింది.

## కీవే ఇండియా కె 300 ఎస్ ఎఫ్



హైదరాబాద్ : ఆదిశ్వర్ ఆటో రైడ్ ఇండియా ఆధ్వర్యంలో విజయవంతంగా నడుస్తున్న సంస్థ కీవే ఇండియా. కీవే ఇండియా ఇప్పుడు కె300 స్ట్రీట్ ఫైటర్అ నే సుప్రసిద్ధ కె 300 మోటార్సైకిల్ సిరీస్ యొక్క ప్రత్యేక ఎడిషన్ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. స్పెషల్ ఆఫర్లో భాగంగా, మొదటి 100 మంది వినియోగదారులకు కేవలం రూ1.69 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రత్యేక ధరకే అందించనుంది. కె 300 ఎస్ ఎఫ్ అనేది కె 300 ఎన్ అప్గ్రేడ్ వెర్షన్. అన్నింటికి మించి పరిమిత కాల ఆఫర్ తో అందిస్తున్న ఈ బైక్ ని అందుకున్నవారు తమ డబ్బుకు తగిన విలువను కలిగి ఉంటారు. ఇంకా చెప్పాలంటే ఈ బైక్ ను చాలా తక్కువ ధరకే మొదటి 100 మంది వినియోగదారులు పొందబోతున్నారు. ఈ సందర్భంగా కీవే ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ జబఖ్ మాట్లాడుతూ, భారతీయ రైడర్ల అవసరాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి ఉత్పత్తులను అందించాలన్న మా దృఢ నిశ్చయానికి అనుగుణంగా మేము ఈ కీవే కె300 ఎస్ ఎఫ్ బైక్ ను తీసుకువచ్చాము. దీని ద్వారా మా నిబద్ధత మరోసారి నిరూపించుకున్నట్లయ్యింది. మొదటి 100 మంది కస్టమర్లకు ప్రత్యేక ధరకు కె 300 ఎస్ ఎఫ్ ని అందిస్తున్నాం. దీనిద్వారా మా ఇన్నోవేషన్ మరియు పర్ ఫార్మెన్స్ గురించి మా అభిరుచి ప్రారంభ వినియోగదారులకు మేము గర్వంగా చెప్పేందుకు అవకాశం ఏర్పడుతుంది. అన్నింటికి మించి ఇలా మొదటి 100 మంది వినియోగదారులకు ఈ 300 ని ఇవ్వడం ద్వారా డబ్బుకు అపారమైన విలువ కలిగిన ఆకర్షణీయమైన ఆఫర్గా మేము దీన్ని మారుస్తున్నాం. ఇది దేశవ్యాప్తంగా ఉన్న మోటార్ సైక్లింగ్ ఔత్సాహికులకు నచ్చుతుందని మేము విశ్వసిస్తున్నాము. అని అన్నారు ఆయన.

## వోల్టాస్ బెకో రిఫ్రిజిరేటర్లలో హార్వెస్ట్‌ఫ్రెష్ టెక్నాలజీ




ముంబై : వినియోగ ఉపకరణాల రంగంలో ప్రముఖ బ్రాండ్ అయిన వోల్టాస్ బెకో, రిఫ్రిజిరేటర్లలో తన విప్లవాత్మక హార్వెస్ట్ఫ్రెష్ టెక్నాలజీని ప్రోత్సహించడానికి తన కొత్త ఇన్ఫ్లుయెన్సర్ ప్రచారాన్ని ప్రారంభించడం పట్ల ఉత్సాహంగా ఉంది. గత సంవత్సరం అక్టోబర్లో ప్రారంభించిన దాని టీవీ మరియు డిజిటల్ ప్రచారాల విజయవంతమైన తర్వాత, ఈ కొత్త ఇన్ఫ్లుయెన్సర్ ప్రచారం జీవనశైలి, పోషకాహారం, ఆహారం మరియు తల్లిదండ్రులతో సహా వివిధ శైలులలో 20 మంది ప్రభావశీలుల శక్తిని పెంచడం ద్వారా విస్తృత ప్రేక్షకులను చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ప్రచారంలో కిష్వెర్ మర్చంట్, అంబికా దత్, ఉమా రఘురామన్, ర్డీమ్మి రాయ్, ఆర్తి మదన్ మరియు అనేక ఇతర ప్రముఖులు కనిపిస్తారు. వోల్టాస్ బెకోతో ప్రేక్షకుల ప్రొఫైల్ మరియు బ్రాండ్ రెసొనెన్స్ ఆధారంగా ఈ ఇన్ఫ్లుయెన్సర్లను జాగ్రత్తగా ఎంపిక చేశారు. ఈ వ్యక్తులు వోల్టాస్ బెకో యొక్క రిఫ్రిజిరేటర్ల యొక్క వినూత్న లక్షణాలను ప్రదర్శిస్తారు, ఇది అధునాతన సాంకేతికతను కలిగి ఉంది, ఇది పండ్లు మరియు కూరగాయల తాజాదనాన్ని ఎక్కువ కాలం పాటు కాపాడుతుంది. ఇన్ఫ్లుయెన్సర్లు ఈ అత్యాధునిక ఉత్పత్తి యొక్క ముఖ్య ప్రయోజనాలను హైలైట్ చేస్తారు, వారి అనుచరులను వోల్టాస్ బెకో స్టోర్లను సందర్శించమని లేదా మరిన్ని వివరాల కోసం వెబ్సైట్ని అన్వేషించమని స్పష్టమైన కాల్-టు-యాక్షన్ నిర్దేశిస్తుంది. కొత్త ప్రచార ప్రారంభం గురించి, వోల్టాస్ బెకో మార్కెటింగ్ హెడ్ మిస్టర్ ప్రసేన్జిత్ బసు మాట్లాడుతూ, భారతదేశంలో వినూత్న సాంకేతికతను ప్రవేశపెట్టడంలో ట్రైల్బ్లేజర్లుగా, వోల్టాస్ బెకో తాజాదనాన్ని పునర్నిర్వచించటానికి మరియు ఆహారంలో కొత్త బెంచ్మార్క్లను స్థాపించడంలో అగ్రగామిగా ఉంది. సంరక్షణ. మా తాజా ప్రచారం వారి ప్రామాణికమైన మరియు ప్రభావవంతమైన కంటెంట్కు ప్రసిద్ధి చెందిన డైనమిక్ ఇన్ఫ్లుయెన్సర్ల సమూహాన్ని ఏకం చేస్తుంది, 7.5 మిలియన్లకు పైగా విభిన్న ప్రేక్షకులను చేరుకుంటుంది. ఈ చొరవ మా మెసేజింగ్ను మెరుగుపరచడమే కాకుండా మా స్టోర్లకు ఫుట్ ట్రాఫిక్ను పెంచుతుంది, ఇక్కడ కస్టమర్లు అద్భుతమైన హార్వెస్ట్ఫ్రెష్ టెక్నాలజీని ప్రత్యక్షంగా అనుభవించవచ్చు. అన్నారు.

## హోమ్ 2025 పోకడలు మరియు అంచనాలు



ఏడాది పూర్తయ్యే సమయానికి, చక్కని వాగ్దానాన్ని అందించేందుకు 2025 గృహ సాంకేతికతకు కొత్త ధోరణులను, అంశాలను తీసుకువస్తుంది. కృత్రిమ మేధస్సు , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , స్థిరత్వంలో పురోగతులు, వ్యాపార నిర్ణయాలను తీసుకునేందుకు, తుది-వినియోగదారు డిమాండ్ను ప్రభావితం చేయవచ్చు. పెరుగుతున్న పర్యావరణ ఆందోళనలు, ఆరోగ్యం, పరిశుభ్రతపై పెరిగిన అవగాహనపై ఆధానపడిన ఎయిర్ ప్యూరిఫైయర్, స్మార్ట్ క్లీనింగ్ పరికరాల మార్కెట్లు ఈ పరిణామంలో ముందంజలో ఉన్నాయి.ఎయిర్ ప్యూరిఫైయర్ల నుంచి వాక్యూమ్ క్లీనర్ల వరకు, డైసన్ ఇంజనీర్ సచిన్ చివాటే పేర్కొన్న విధంగా, ఈ వినూత్న సాధనాలు 2025లో అవసరమైనవిగా మారనున్నాయి. ఇవి ఆరోగ్యకరమైన, మరింత సమర్థవంతమైన జీవన వాతావరణాలను నిర్ధారిస్తాయి.

రియల్ టైమ్లో వాయు నాణ్యతను పర్యవేక్షించే, వాటి సెట్టింగ్లను ఆటోమేటిక్గా సర్దుబాటు చేసే ఎయిర్ ప్యూరిఫైయర్ల వంటి మరిన్ని పరికరాల కోసం వేచి చూడండి. డైసన్ ప్యూరిఫైయర్ కూల్ఫా టిఎంర్మాల్డిహైడ్ వంటి ఫార్మాల్డిహైడ్-నాశనం చేసే ప్యూరిఫైయర్తో జత చేయబడిన డైసన్ వాష్జి 1 టిఎం వంటి సెల్ఫ్- క్లీనింగ్ను వాక్యూమ్ను ఊహించుకోండి. హ్యాండ్స్-ఫ్రీ, ఇంటెలిజెంట్ క్లీనింగ్ మరియు ప్యూరిఫికేషన్, ఆరోగ్యకరమైన ఇంటి వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు ఇది స్టాండర్డ్గా ఉంటుంది.

## దుబాయ్‌లో ఔట్ డోర్ సాహసాలు



దుబాయ్ , పర్వతాలు, మడ అడవులు, ఎడారి, స్థానిక వన్యప్రాణులు మరియు తీరప్రాంతం అతి సమీపంలో ఇక్కడ ఉంటాయి. అద్భుతమైన ఔట్ డోర్ సాహసాల యొక్క భారీ శ్రేణిని ఇక్కడ కనుగొనవచ్చు.

ఎడారి మీరు ఎడారి సఫారీతో మీ అడ్రినలిన్ స్థాయిలను పెంచుకోవాలనుకుంటున్నారా లేదా విలాసవంతమైన రాత్రపూట బసను ఆస్వాదించాలనుకుంటున్నారా, దుబాయ్ ఎడారి అంతులేని అవకాశాలకు నిలయం.

దుబాయ్ ఎడారి నిజమైన ఈక్వెస్ట్రియన్ అనుభవాన్ని అందిస్తుంది, ఇక్కడ రైడర్లు దిబ్బల మధ్య ప్రయాణించవచ్చు. ఎడారి నక్కల నుండి ఒరిక్స్ వరకు లేదా ఫ్లెమింగోలు, హంసలు మరియు అనేక వలస పక్షులతో సహా సరస్సుల చుట్టూ నివసించే 170 జాతుల పక్షి జాతులను వాటి సహజ ఆవాసాలలో చూడవచ్చు.

హట్టా మరియు హజార్ పర్వతాలు: దుబాయ్ డౌన్టౌన్ నుండి కేవలం 90 నిమిషాల డ్రైవ్ దూరంలో ఉన్న హట్టా - గంభీరమైన హజార్ పర్వతాల మధ్య ఉంది. 700 కిలోమీటర్లు విస్తరించి, యుఎఇని ఒమన్ నుండి వేరు చేస్తుంది, ఇది తూర్పు అరేబియా ద్వీపకల్పంలో ఎత్తైన పర్వత శ్రేణి. ఇక్కడ హైకింగ్, మౌంటెన్ బైకింగ్, కయాకింగ్, గుర్రపు స్వారీ మరియు క్యాంపింగ్ ఉన్నాయి.

వన్యప్రాణులు మరియు ప్రకృతి అందాలు: ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రసిద్ధ గమ్యస్థానం, ఎమిరేట్. 67 జాతులకు చెందిన 20,000 కంటే ఎక్కువ నీటి పక్షులు ఇక్కడ ఉన్నాయి. మరియు 450 జాతుల వృక్షజాలం మరియు జంతుజాలానికి నిలయంగా ఇది వుంది.

క్యాంపింగ్, గ్లాంపింగ్ మరియు హోటళ్ళు: ప్రశాంతమైన అల్ ఖుద్రా సరస్సుల వద్ద నగరం నుండి చాలా దూరం వెళ్లకుండా క్యాంపింగ్ యొక్క ఆనందాలను అనుభవించండి. దుబాయ్లోని అత్యంత అభివృద్ధి చెందిన క్యాంపింగ్ ప్రదేశాలలో ఒకటైన అల్ ఖుద్రా సరస్సులు ప్రారంభకులకు మరియు కుటుంబాలకు సరైనది..

## మహారాష్ట్రలో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్
# 3 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి




దావోస్ : పారిశ్రామిక వృద్ధి మరియు స్థిరమైన అభివృద్ధిని పెంపొందించే దిశగా ఒక ప్రధాన అడుగులో, భారతదేశం యొక్క అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సమ్మేళనాలలో ఒకటైన గ్రూప్ - మహారాష్ట్ర ప్రభుత్వంతో ఇక్కడ ఒక అవగాహన ఒప్పందం సంతకం చేసింది.

దావోస్లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ లో ప్రకటించబడిన ఈ ప్రతిష్టాత్మక భాగస్వామ్యం ద్వారా జెఎస్డబ్ల్యూ గ్రూప్ మహారాష్ట్ర రాష్ట్రంలోని కీలక రంగాలలో రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి, భారతదేశపు ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా రాష్ట్ర స్థానాన్ని మరింత సుస్థిరం చేస్తుంది.

ఈ సందర్భంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ, మహారాష్ట్రలో ఉక్కు, సోలార్, ఆటో మరియు సిమెంట్ వంటి కీలక రంగాలలో విభిన్న పెట్టుబడులను కలిగి ఉన్న జెఎస్డబ్ల్యూ స్టీల్తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ఒక ముఖ్యమైన దశ. గడ్చిరోలిని భారతదేశంలోని 'ఉక్కు నగరం'గా అభివృద్ధి చేయాలనే మా సంకల్పాన్ని నెరవేర్చడంలో. మహారాష్ట్రకు

జెఎస్డబ్ల్యూ నిరంతర నిబద్ధత, ఎలక్ట్రిక్ వాహనాలపై వారి దృష్టి మరియు సుస్థిరత, మన రాష్ట్ర సామర్థ్యంపై వారి విశ్వాసానికి స్పష్టమైన నిదర్శనం. ఈ సహకారం పారిశ్రామిక మరియు ఆర్థిక శక్తిగా మహారాష్ట్ర స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని, నూతన ఆవిష్కరణలు, ఉద్యోగ కల్పన మరియు మన ప్రజలకు దీర్ఘకాలిక శ్రేయస్సును అందించగలదని నేను విశ్వసిస్తున్నాను.

జెఎస్డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ మాట్లాడుతూ, జెఎస్డబ్ల్యూగ్రూప్ వృద్ధి మరియు ఆవిష్కరణల ప్రయాణంలో కీలకమైన మహారాష్ట్ర పట్ల మా అచంచలమైన నిబద్ధతను ఈ ఎమ్ఒయు ప్రతిబింబిస్తుంది.

ఈ భాగస్వామ్యం ద్వారా, గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ యొక్క క్లీన్ అండ్ గ్రీన్ భారత్ దార్శనికత దిశగా మేము మరో అడుగు వేస్తాము. ఈ పెట్టుబడి పారిశ్రామిక అభివృద్ధిని పెంచడమే కాకుండా సుస్థిర సాంకేతికతలు, క్లీన్ మొబిలిటీ మరియు పునరుత్పాదక ఇంధన పరిష్కారాలతో భారతదేశం యొక్క హరిత పరివర్తనను కూడా నడిపిస్తుంది. గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వానికి మేము వారి దార్శనిక విధానం మరియు పరిశ్రమ-స్నేహపూర్వక విధానాలకు గాను, ఇలాంటి పరివర్తనాత్మక కార్యక్రమాలను సాధ్యం చేసేలా చేయడం కోసం వారికి మేము ఎంతో కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు

## పిరామల్ ఫార్మా లిటిల్స్ బ్రాండ్ ప్రచారకర్తగా యామీ గౌతమ్




పిరామల్ ఫార్మా లిమిటెడ్కి చెందిన ఇండియా కన్జ్యూమర్ హెల్త్కేర్ (ఐసీహెచ్) తమ ఫ్లాగ్షిప్ బేబీ కేర్ బ్రాండ్ లిటిల్స్కి సంబంధించి స్విచ్టుసాఫ్టర్ పేరిట కొత్త ప్రచార కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. బ్రాండ్ కొత్త ప్రచారకర్తగా నియమితులైన యామీ గౌతమ్తో రూపొందించబడిన ఈ క్యాంపెయిన్, లిటిల్స్ యొక్క మెత్తని, మృదువైన డైపర్ ప్యాంట్లను పరిచయం చేస్తుంది. 12 గంటల పాటు తడిని పీల్చుకునే విధంగా దిగుమతి చేసుకున్న అత్యుత్తమ మెటీరియల్స్, యాంటీ-ర్యాష్ ఫార్ములా మరియు తడి ఇండికేటర్తో తీర్చిదిద్దిన ఈ డైపర్లు, పిల్లలకు నిర్విరామమైన భద్రతను అందిస్తాయి.

పట్టణీకరణ, గ్లోబల్ ధోరణులు, పిల్లల ఆరోగ్యం మరియు శుభ్రతపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో శిశు సంరక్షణ ఉత్పత్తులపై భారత్లోని యువ మాతృమూర్తుల అంచనాలు కూడా పెరుగుతున్నాయి. కేవలం తడిని పీల్చుకోవడమే కాకుండా సున్నితమైన పిల్లల చర్మాన్ని కూడా కాపాడే విధంగా డైపర్లు ఉండాలని వారు కోరుకుంటున్నారు. లిటిల్స్ యొక్క మెత్తని, మృదువైన డైపర్ ప్యాంట్లు అదనపు సౌకర్యం, భద్రత మరియు వినూత్నతను ప్రతిఫలించే విధంగా ఆలోచనాత్మకంగా రూపొందించబడ్డాయి అని పిరామల్ కన్జ్యూమర్ హెల్త్కేర్ సీఈవో సాయి రమణ పొనుగోటి తెలిపారు. ఇటు పిల్లలు అటు తల్లుల అవసరాలను సంపూర్ణంగా అర్థం చేసుకోగలిగే లిటిల్స్ బ్రాండ్తో జట్టు కట్టడంపై ఒక యువ మాతృమూర్తిగా ఎంతగానో సంతోషిస్తున్నాను. మాతృత్వం అనేది ఎంతో అందమైన అనుభూతి అయినప్పటికీ ఎన్నో సవాళ్లతో కూడుకున్న ప్రయాణం. లిటిల్స్ నా పక్కనుంటే నా పని మరింత సులభతరమవుతుంది. లిటిల్స్ యొక్క ఫ్లఫీ సాఫ్ట్ డైపర్ ప్యాంట్లను ప్రవేశపెట్టడమనేది పిల్లలకు అత్యుత్తమమైన సౌకర్యాన్ని, మృదువైన అనుభూతిని అందించడంలో సంస్థకు గల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. సౌకర్యంపై ప్రధానంగా దృష్టి పెట్టడం వల్ల మా చిన్నారికి హాయిగా ఉంటుంది. అలాగే నాకు కూడా ఒత్తిడి తగ్గడం వల్ల నేను మాతృత్వ మాధుర్యాన్ని మరింతగా ఆస్వాదించవచ్చు అని యామీ గౌతమ్ తెలిపారు.

## సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ 25 సిరీస్




బెంగళూరు : సామ్సంగ్ తమ తాజా గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా , గెలాక్సీ ఎస్ 25+ మరియు గెలాక్సీ ఎస్ 25 స్మార్ట్ఫోన్లను ఈరోజు విడుదల చేసినట్లు వెల్లడించింది, ఇవి సామ్సంగ్ ఇప్పటివరకు సృష్టించిన అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ సహచరుడిగా నూతన ప్రమాణాన్ని నెలకొల్పాయి.గొప్ప ఆవిష్కరణలు వాస్తవ వినియోగదారుల ప్రతిబింబం, అందుకే ప్రతి ఒక్కరూ తమ పరికరాలతో మరింత సహజంగా మరియు సౌకర్యవంతంగా సంభాషించడానికి సహాయపడటానికి మేము గెలాక్సీ ఏఐ ని అభివృద్ధి చేసాము, అదే సమయంలో వారి గోప్యత సురక్షితంగా ఉందని విశ్వసిస్తున్నాము అని సామ్సంగ్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ ఎక్స్పీరియన్స్ బిజినెస్ ప్రెసిడెంట్ మరియు హెడ్ టిఎం రోహ్ అన్నారు. గెలాక్సీ ఎస్ 25 సిరీస్ ఏఐ -ఇంటిగ్రేటెడ్ ఓఎస్ కి తలుపులు తెరుస్తుంది, ఇది మనం టెక్నాలజీని ఎలా ఉపయోగిస్తాము మరియు మన జీవితాలను ఎలా గడుపుతాము అనే వాటిని మారుస్తుంది అని అన్నారు

వన్ యుఐ 7తో వచ్చే మొదటి స్మార్ట్ఫోన్,గెలాక్సీ ఎస్ 25 సిరీస్. ఇది సామ్సంగ్ యొక్క ఏఐ -ఫస్ట్ ప్లాట్ఫామ్, ఇది ఏఐ -ఆధారిత వ్యక్తిగతీకరించిన మొబైల్ అనుభవాలను సాధ్యం చేస్తూ అత్యంత సహజమైన నియంత్రణలను అందించడానికి రూపొందించబడింది. మల్టీమోడల్ సామర్థ్యాలతో కూడిన ఏఐ ఏజెంట్లు గెలాక్సీ ఎస్ 25 సహజంగా అనిపించే పరస్పర చర్యల కోసం టెక్స్ట్, ప్రసంగం, చిత్రాలు మరియు వీడియోలను అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తాయి. గెలాక్సీ ఎస్ 25 సహజ భాషా అవగాహనలో ఒక పురోగతిని కూడా సూచిస్తుంది, ఇది రోజువారీ పరస్పర చర్యలను సులభతరం చేస్తుంది.

కమ్యూనికేషన్, ఉత్పాదకత మరియు సృజనాత్మకత - గూగుల్ సర్కిల్ టు సెర్చ్, కాల్ ట్రాన్స్క్రిప్ట్, రైటింగ్ అసిస్ట్ మరియు డ్రాయింగ్ అసిస్ట్ - కోసం గెలాక్సీ ఏఐ యొక్క ప్రసిద్ధ సాధనాలకు అప్గ్రేడ్ల శ్రేణిని గెలాక్సీ ఎస్ 25 సిరీస్ తెస్తుంది

## సుస్థిర జీవనానికి నిబద్ధతతో అక్షయకల్ప ఆర్గానిక్ విస్తరణ



హైదరాబాద్ : అక్షయకల్ప ఆర్గానిక్, భారతదేశపు మొట్టమొదటి సర్టిఫైడ్ ఆర్గానిక్ డైరీ కంపెనీ మరియు దేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన సేంద్రీయ పాల ఉత్పత్తిదారు, బ్రాండ్కు కీలకమైన మార్కెట్ అయిన హైదరాబాద్లో తన ఉనికిని బలోపేతం చేస్తోంది. అధిక-నాణ్యత గల సేంద్రీయ ఉత్పత్తులను అందించడానికి మరియు స్థిరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి బలమైన నిబద్ధతతో, అక్షయకల్ప ఆర్గానిక్ పర్యావరణ బాధ్యత యొక్క సంస్కృతిని పెంపొందిస్తూ పోషకమైన, రసాయన రహిత ఆహార ఎంపికలతో కుటుంబాలను బలోపేతం చేయడానికి లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ను ఆరోగ్య స్పృహ కలిగిన వినియోగదారులకు కేంద్రంగా గుర్తించి, బ్రాండ్ నగరంలో తన పాదముద్రను విస్తరించడానికి అంకితం చేయబడింది. సేంద్రీయ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి, అక్షయకల్ప ఆర్గానిక్ షాద్ నగర్ ఫారం నుండి తన కార్యకలాపాలను ప్రారంభించింది మరియు ప్రస్తుతం 65+ రైతులతో పని చేస్తోంది మరియు రాబోయే మూడేళ్లలో 385 మంది రైతులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది, తద్వారా వారు సేంద్రీయ మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులు. బ్రాండ్ రెండు స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్లను కలిగి ఉంది-ఒకటి కర్ణాటకలోని టిప్టూర్లో మరియు రెండవది తమిళనాడులోని చెంగల్పట్టులో. అదనంగా, తెలంగాణలోని జడ్చర్లలో ₹20 కోట్ల పెట్టుబడితో మూడో ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణంలో ఉంది.

అక్షయకల్ప ఆర్గానిక్ యొక్క సిఈఓ మరియు సహ వ్యవస్థాపకుడు శశి కుమార్ మాట్లాడుతూ, సేంద్రీయ మరియు రసాయన రహిత ఆహారం కోసం పెరుగుతున్న డిమాండ్ను మేము చూస్తున్నందున, అక్షయకల్ప ఆర్గానిక్కి హైదరాబాద్ కీలకమైన మార్కెట్. తెలంగాణలో మా ప్రయాణం 2019లో ప్రారంభమైంది మరియు రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని 385 మంది రైతులకు మా రైతుల పునాదిని విస్తరించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. తెలంగాణలోని జడ్చర్ల సమీపంలో మా మూడవ ప్రాసెసింగ్ ప్లాంట్ను నిర్మించడానికి మేము ₹20 కోట్ల పెట్టుబడి పెట్టాము, ఇది ప్రారంభంలో ప్రతిరోజూ 40,000 లీటర్ల పాలను ప్రాసెస్ చేస్తుంది మరియు మార్కెట్ డిమాండ్ పెరిగేకొద్దీ విస్తరిస్తుంది. అక్షయకల్ప ఆర్గానిక్ ద్వారా నిర్వహించబడుతున్న సరస్సు మరియు పరిసరాలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలలో హైదరాబాద్ వినియోగదారులు మరింత అవగాహన మరియు చురుగ్గా నిమగ్నమై ఉండటం చూసి మేము సంతోషిస్తున్నాము. సుస్థిర భవిష్యత్తును నిర్మించుకోవడంలో వారి పెరుగుతున్న భాగస్వామ్యానికి సాక్ష్యమివ్వడం స్ఫూర్తిదాయకం. దీనితో మంచి ఆహారం మరియు ఆరోగ్యకరమైన నేల మధ్య ఉన్న క్లిష్టమైన సంబంధాన్ని ప్రజలు అర్థం చేసుకోవడం కూడా చాలా అవసరం. కుటుంబాలపై మా దృష్టి, ముఖ్యంగా వారి పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలకు ప్రాధాన్యతనిచ్చే తల్లిదండ్రులు, మా కార్యక్రమాలను నడిపిస్తారు. 'గివ్ బ్యాక్ ది మిల్క్ ప్యాక్' వంటి కార్యక్రమాలు మరియు సమాజ ఆధారిత పర్యావరణ కార్యక్రమాల ద్వారా, హైదరాబాద్లో పర్యావరణ బాధ్యత మరియు సేంద్రీయ జీవన సంస్కృతిని పెంపొందించడం మా లక్ష్యం. అన్నారు.

## 2025-26 బడ్జెట్‌లో హౌసింగ్‌కి భరోసాలు



2025-26 యూనియన్ బడ్జెట్ రియల్ ఎస్టేట్ రంగానికి రూపాంతరం చెందగల సామర్థ్యాన్ని కలిగి ఉంది, వృద్ధిని పెంపొందించడం, సుస్థిరత మరియు భారతదేశ హౌసింగ్ మార్కెట్లో చేరికను పెంచుతుంది. రియల్ ఎస్టేట్ రంగంలో డిమాండ్ను పెంచడానికి మరియు మొత్తం స్థోమతను మెరుగుపరచడానికి బలమైన విధాన మద్దతు కీలకం. మౌలిక సదుపాయాల స్థితిని పొందడం, ఆమోదం ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, నిధుల ప్రాప్యతను మెరుగుపరచడం మరియు జిఎస్టి ని హేతుబద్ధీకరించడం వంటివి ఈ రంగానికి ప్రధాన ప్రాధాన్యతలు. అదనంగా, పాలసీలు గృహ రుణాల కోసం పన్ను ప్రయోజనాలను పెంచడం, రియల్ ఎస్టేట్ పెట్టుబడులపై దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నును తగ్గించడం మరియు సరసమైన గృహ కార్యక్రమాల పరిధిని విస్తరించడంపై దృష్టి పెట్టాలి.

పెరిగిన ధరల పరిమితులు మరియు గృహ కొనుగోలుదారులకు మెరుగైన పన్ను ప్రయోజనాల ద్వారా సరసమైన గృహాల విభాగాన్ని విస్తరించడం మా ప్రధాన అంచనాలలో ఒకటి. ఇటువంటి చర్యలు డిమాండ్ను మరింతగా పెంచుతాయి మరియు అందరికీ హౌసింగ్ అనే ప్రభుత్వ దృష్టికి మద్దతునిస్తాయి. నిర్మాణంలో ఉన్న ఆస్తులపైనిర్మాణాన్ని సరళీకృతం చేయడం మరియు ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ విధానాలపై స్పష్టత అందించడం ద్వారా డెవలపర్ల ఖర్చు సామర్థ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది మరియు కొనుగోలుదారులకు గృహాలను మరింత సరసమైనదిగా చేస్తుంది.

టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో మౌలిక సదుపాయాల పెట్టుబడులు మొదటి ప్రాధాన్యతగా ఉండాలి. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెరిగిన కేటాయింపులు మెరుగైన జీవన ప్రమాణాలను సులభతరం చేయడమే కాకుండా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్ల సామర్థ్యాన్ని అన్లాక్ చేయడానికి ప్రైవేట్ పెట్టుబడులను కూడా ఆకర్షిస్తాయి.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాలో జిందాల్ బిఏ



జిందాల్ గ్లోబల్ లా స్కూల్ ఒపి జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ ఇంటర్ డిసిప్లినరీ ఎడ్యుకేషన్లో ప్రముఖ సంస్థ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు లాలో భారతదేశపు మొట్టమొదటి బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ ప్రోగ్రామ్ను ప్రారంభించడం ద్వారా చరిత్ర సృష్టించింది.బి.ఎ. ప్రోగ్రామ్ ఇన్ ఇంటెలిజెన్స్ లాఅనేది సాంకేతికత మరియు న్యాయవాద వృత్తి మధ్య అంతరాన్ని తగ్గించడానికి రూపొందించబడిన ఒక మార్గదర్శక కార్యక్రమం. కోర్ లీగల్ ప్రిన్సిపల్స్తో పాటు ఏఐ సాంకేతికతలపై లోతైన అవగాహనతో విద్యార్థులకు ఈ కోర్సు సన్నద్ధమవుతుంది. గ్రాడ్యుయేట్లు టెక్నాలజీ లా, ఏఐ పాలసీ-మేకింగ్, కంప్లైయన్స్ మరియు ఎథికల్ గవర్నెన్స్లో కెరీర్లకు సిద్ధంగా ఉంటారు.ఓపి జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ (డా.) సి. రాజ్ కుమార్ మాట్లాడుతూ, మా కార్యక్రమం ప్రారంభించడం ఏఐ మరియు రోబోటిక్స్ మధ్య లోతైన విభజనలను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ఐదు ఉన్నాయి. ప్రపంచ స్థాయిలో చట్టపరమైన డొమైన్పై ఏఐ ప్రధాన చిక్కులు పరిష్కారాలు చూపిస్తున్నాయన్నారు.

## గోద్రేజ్ ఎంటర్‌ప్రైజ్ గ్రూప్ 'హ్యాపీనెస్ సర్వే'



జాతీయ పర్యాటక దినోత్సవానికి ముందు, గోద్రేజ్ ఎంటర్ప్రైజెస్ గ్రూప్ యొక్క సెక్యూరిటీ సొల్యూషన్స్ వ్యాపారం నిర్వహించిన హ్యాపీనెస్ సర్వే, వెల్లడించిన దాని ప్రకారం 53% మంది స్పందనదారులు గృహ భద్రతలో అధునాతన సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రయాణించేటప్పుడు మనశ్శాంతిని నిర్ధారించే వినూత్న మరియు స్మార్ట్ భద్రతా చర్యలకు పెరుగుతున్న వినియోగదారుల ప్రాధాన్యతను ఇది నొక్కి చెబుతుంది. జాతీయ పర్యాటక దినోత్సవం, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం యొక్క గణనీయమైన సహకారాన్ని నొక్కి చెబుతుంది, ఈ ఫలితాలపై గోద్రేజ్ ఎంటర్ప్రైజ్ గ్రూప్ యొక్క సెక్యూరిటీ సొల్యూషన్స్ బిజినెస్ ఈవీపి మరియు బిజినెస్ హెడ్ శ్రీ పుష్కర్ గోఖలే మాట్లాడుతూ , మా హ్యాపీనెస్ సర్వే నుండి వచ్చిన ఫలితాలు, ప్రయాణించేటప్పుడు తమ ఇళ్లను రక్షించుకోవడానికి స్మార్ట్ మరియు అడ్వాన్స్ సెక్యూరిటీ సొల్యూషన్లను ఎక్కువగా స్వీకరిస్తోన్న వినియోగదారుల మనస్తత్వాన్ని పునరుద్ఘాటిస్తున్నాయి. పర్యాటకం పెరుగుతూ ఉన్న నేటి పరస్పర అనుసంధానిత ప్రపంచంలో, సాంకేతికంగా అధునాతన పరిష్కారాల ద్వారా గృహ భద్రతను నిర్ధారించడం భౌతిక రక్షణను అందించడమే కాకుండా మొత్తం శ్రేయస్సుకు కూడా దోహదపడుతుంది. గోద్రేజ్ వద్ద , మా కస్టమర్లకు వారి దైనందిన జీవితాల్లో సజావుగా కలిసిపోయే మరియు వారి భద్రత , ఆనంద భావనను పెంచే గృహ భద్రతా పరిష్కారాలతో సాధికారత కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

## ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ నుంచి
# మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్




ముంబై : భారతదేశంలోని ప్రసిద్ధ ఫండ్ హౌస్లలో ఒకటైన ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్, ఈక్విటీ, డెట్ మరియు బంగారంలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ స్కీమ్ అయిన ఎల్ఐసి ఎంఎఫ్ మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ను ప్రారంభించింది. కొత్త ఫండ్ ఆఫర్ జనవరి 24, 2025న ప్రారంభమై ఫిబ్రవరి 07, 2025న ముగుస్తుంది. ఈక్విటీ మరియు ఈక్విటీ సంబంధిత ఇన్స్ట్రుమెంట్లు, డెట్ మరియు మనీ మార్కెట్ ఇన్స్ట్రుమెంట్లు మరియు గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల యూనిట్ల వైవిధ్యభరితమైన పోర్ట్ఫోలియోలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక మూలధన పెరుగుదలను సృష్టించడం ఈ పథకం యొక్క పెట్టుబడి లక్ష్యం.

ఎల్ ఐసి మ్యూచువల్ ఫండ్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్.కె. ఝా మాట్లాడుతూ : 2024లో నిర్వహణలో ఉన్న ఆస్తులలో హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్స్ 27% పెరుగుదలను చూసింది, అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా ప్రచురించిన డేటా ప్రకారం, 2024 జనవరిలో రూ. 6.90 లక్షల కోట్ల నుండి నవంబర్ 2024లో రూ. 8.77 లక్షల కోట్లకు పెరిగింది. ముఖ్యంగా, హైబ్రిడ్ విభాగం కింద మల్టీ-అసెట్ కేటాయింపు నిధులు ఎయుఎం లో గణనీయమైన వృద్ధిని సాధించాయి అని అన్నారు.

## ఐ ఫోన్‌లో ఇక ట్రూకాలర్ పనిచేస్తుంది





బెంగళూరు - ప్రముఖ ప్రపంచవ్యాప్త కమ్యూనికేషన్స్ ప్లాట్ఫార్మ్, ట్రూకాలర్, ఇప్పుడు ఐ ఫోన్ కొరకు అతిపెద్ద అప్డేట్ ను అందించింది. ఈ కొత్త అప్డేట్ ప్రతిచోట ట్రూకాలర్ యొక్క స్పామ్ మరియు స్కామ్ బ్లాకింగ్ సామర్థ్యాలను ఐ ఫోన్ యూజర్స్ కు అందిస్తుంది! ఇది ఇప్పుడు తన ఆండ్రాయిడ్ ప్రత్యర్థితో సమానంగా అన్ని రకాల కాల్ ను గుర్తించే సామర్థ్యం కలిగి ఉంది. ఐ ఫోన్ పై ట్రూకాలర్ లో ఒక ప్రీమియం ఫ్యామిలి ప్లాన్ కొరకు సబ్స్క్రైబ్ చేసే సామర్థ్యం కూడా ఉంది.ఫ్యామిలీ ప్లాన్ తో, మీరు తక్కువ నెలవారి లేదా వార్షిక ధరకు ట్రూకాలర్ ప్రీమియం ప్రయోజనాలను నలుగురు సభ్యులకు అదనంగా షేర్ చేయవచ్చు. రిషిత్ ఝున్ఝున్వాలా, సీఈఓ, ట్రూకాలర్ మాట్లాడుతూ , ట్రూకాలర్ యొక్క పూర్తి సామర్థ్యాన్ని మీకు అందిస్తున్నందుకు మేము చాలా సంతోషంగా ఉన్నాము. మా ఐ ఫోన్ యూజర్ బేస్ లో అద్భుతమైన సామర్థ్యం మరియు అభివృద్ధిని మేము చూస్తున్నాము మరియు ట్రూకాలర్ యొక్క ఆండ్రాయిడ్ అనుభవముతో సమానత్వము వారి కోరికల జాబితాలో అన్నిటికన్నా ముందు ఉంది. ఈ అప్డేట్ అన్ని కాలింగ్ కార్యకలాపాలకు గోప్యతను పరిరక్షిస్తూనే ఆ పని మరియు మరెంతో చేస్తుంది. అని అన్నారు.

# డంపింగ్ యార్డ్ లా ఢిల్లీ..

### యమునా లో కేజ్రీవాల్ దిగగలరా..?:

### ఆమ్ ఆద్మీ పార్టీపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విమర్శలు

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీని ఆప్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్గా మార్చేసిందని ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. విదేశాల నుంచి అక్రమ వలసలను అడ్డుకో వడం లో విఫలమైందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో భాజపా ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నారు. వారికి అన్ని రకాల సౌకర్యాలను ఆప్ ప్రభుత్వం కల్పిస్తోంది. ఢిల్లీని డంపింగ్ యార్డ్గా చేసింది. యమునా నదిని మురికి కాలువగా మార్చింది. కుంభమేళా సందర్భంగా మంత్రులతో కలిసి ఇటీవల ప్రయాగ్రాజ్లో పుణ్యస్నానం ఆచరించా. ఇక్కడున్న యమునా నదిలో కేజ్రీవాల్ మునగగలరా..? దీనికి ఆయన నైతికంగా సమాధానం చెప్పాలి" అని సీఎం యోగి డిమాండ్ చేశారు."నొయిడా- గాజియాబాద్ రోడ్లకు ఢిల్లీలోని అధ్వాన రహదారులకు చాలా తేడా ఉంది. ఢిల్లీలో మురుగు పొంగి పొర్లిపోతోంది. నీటి సమస్య కొరత ఢిల్లీ ప్రజలను వేధిస్తోంది. 24 గంటల విద్యుత్ సరఫరా చేయలేకపోతోంది. అంతేకాకుండా ప్రజల నుంచి మూడు రెట్లు ఛార్జీలు వసూలు చేస్తోంది. సోషల్ మీడియా, మీడియా సమావేశాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. అబద్ధాలు చెప్పడమే ఆప్ నేతలకు పని" అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు.కాగా.. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి. దేశ రాజధానిలో హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ శాయశక్తుల ప్రయత్నిస్తోంది. మరోవైపు.. కాంగ్రెస్, భాజపా అధికారం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి.




# నేతాజీ జీవితం ఆదర్శం

- బోస్ ని స్ఫూర్తిగా తీసుకోవాలన్న ప్రధాని
- విద్యార్థులతో ప్రధాని మోడీ ముచ్చట్లు
- ప్రతి ఒక్కరూగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచన
- దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నారు
- అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు

న్యూఢిల్లీ : నేతాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం(జనవరి23) ఆయనకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్గా కూడా పిలుస్తారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపుకుంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, దేశం మొత్తం ఆయనను గౌరవప్రదంగా స్మరించుకుంటుంది. నేతాజీకి గౌరవపూర్వకంగా నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, "ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు. అదేవిధంగా, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి. ప్రపంచ స్థాయిలో మనల్ని మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దుకోవాలి. దేశప్రజలు శ్రేష్ఠతను ఎన్నుకోవాలి. పాండిత్యంపై దృష్టి పెట్టాలి. దేశంలోని స్వరాజ్య సాధన కోసం బోస్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారని, ఇందుకోసం వివిధ వర్గాల ప్రజలు ఆయనతో ఐక్యమయ్యారని చెప్పారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపు నిచ్చారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నేల అండమాన్. ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ. ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు. భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారని ఆయన అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఓల్డ్ పార్లమెంట్ హౌస్




సెంట్రల్ హాల్లో వివిధ పాఠశాల విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమై దేశ భవిష్యత్తు గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రధాని మోదీ విద్యార్థులతో సమావేశమైన 3.27 నిమిషాల వీడియోను కూడా పంచుకున్నారు.

ఈ సందర్భంగా, 2047 నాటికి మీ లక్ష్యం ఏమిటని ప్రధాని మోదీ విద్యార్థులను అడిగారు. దానిపై పిల్లలు దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని చెప్పారు. 2047 నాటికి మా తరం పూర్తిగా సిద్ధమవుతుందని పిల్లలు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతాయన్నారు. అక్కడికి వచ్చిన విద్యార్థినులతో సంభాషిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ ఉదయం వారు ఇంటి నుంచి ఎన్ని గంటలకు బయలుదేరి ఇక్కడికి వచ్చారని అడిగారు. లంచ్ బాక్స్ తీసుకురాలేదా అని, కార్యక్రమం తర్వాత భోజనం ఎలాగా అంటూ ప్రధాని మోదీ నవ్వుతూ పలకరించారు.

ఈరోజు ఎందుకు ప్రత్యేకమైన రోజు అని బాలికలను ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఆయన ఎక్కడ జన్మించారని ప్రధాని ఆరా తీశారు. నేతాజీ ఒడిశాలోని కటక్లో పుట్టారని విద్యార్థినులు తెలిపారు. ఒడిశాలోని కటక్లో ఓ పెద్ద ఫంక్షన్ జరుగుతోందని మోదీ స్వయంగా చెప్పారు. "తుమ్ ముఝే ఖూన్ దో, మైన్ తుమ్హే ఆజాదీ దూంగా!" "నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను" అనే బోస్ నినాదం గురించి ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్యోదయ యోజన గురించి విద్యార్థులకు వివరించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని 2021లో ప్రతి సంవత్సరం జనవరి 23న శౌర్య దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రకటించింది.









### అక్రమ వలసదారులను తిప్పి పంపే బిల్లు

# యుఎస్ కాంగ్రెస్ ఆమోదం



వాషింగ్టన్ ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్రమ వలసదారుల బహిష్కరణకు సంబంధించిన కీలక బిల్లుకు తాజాగా యూఎస్ కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. దొంగతనాలు, తీవ్రమైననేరాలకు పాల్పడిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు రూపొందించారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ఆమోదించిన అత్యంత ముఖ్యమైన ఇమ్మిగ్రేషన్ ఎన్ఫోర్స్మెంట్ బిల్లు ఇదేనని అలబామా రిపబ్లికన్ సెనేటర్ కేటీ బ్రిట్ అన్నారు. అయితే, ఈ బిల్లును అమలు చేయడానికి ప్రస్తుతం ఉన్న నిధులు సరిపోవని ఫెడరల్ అధికారులు హెచ్చరించారు. దీంతో ఈ ఇమ్మిగ్రేషన్ డిటెన్షన్ బిల్లు అమలుకు అడ్డంకులు ఎదురయ్యే అవకాశాలున్నాయని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

**శరణార్థ శిబిరాలు ఏర్పాటు చేస్తున్న మెక్సికో :** అక్రమ వలసదారులను బయటకు పంపుతాననే ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో మెక్సికో అప్రమత్తం అయింది. సరిహద్దు రాష్ట్రాల్లో శరణార్థుల శిబిరాలు ఏర్పాటు చేస్తోంది. అమెరికా రాష్ట్రం టెక్సాస్లోని ఎల్ పాసో సరిహద్దుకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో పెద్ద ఎత్తున శిబిరాలను నిర్మిస్తోంది. బహిష్కరణకు గురైన వారి కోసం ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాలు ప్రారంభ దశ మాత్రమేనని మెక్సికోలోని ఓ అధికారి వెల్లడించారు. వలసదారుల సంఖ్య ఆధారంగా మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇతర దేశాల నుంచి వలస వచ్చి అమెరికా నుంచి బహిష్కరణకు గురైన వారిని, మెక్సికన్ నగరానికి పంపించాలని సూచించారు.

**1500 క్రియాశీలక బలగాలను మోహరింపు :** అమెరికా దక్షిణ సరిహద్దుల్లో నిఘాను పెంచడం కోసం 1500 క్రియాశీలక బలగాలను మోహరిస్తున్నట్లు పెంటగాన్ తెలిపింది. ఇప్పటికే 5వేల మందికి పైగా వలసదారులను నిర్బంధించినట్లు, వారిని దేశం నుంచి పంపించే విషయంలో హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్కు తాము మద్దతుగా ఉంటామని వెల్లడించింది. అక్రమ వలసదారుల బహిష్కరణ కోసం తాము సైనిక విమానాలను పంపిస్తామని తాత్కాలిక రక్షణ కార్యదర్శి రాబర్ట్ సాలెస్సెస్ పేర్కొన్నారు.

# ఈ సారి భారతరత్న ఎవరికి?

- ఎవరికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయో ?
- ముందు వరుసలో రతన్ టాటా, మన్మోహన్సింగ్
- రంగంలోకి ఎన్ టి ఆర్ పేరు తీసుకొస్తున్న టిడిపి
- ఈసారి ముగ్గురు లేదా నలుగురికి భారత రత్న ప్రకటించే అవకాశం

న్యూఢిల్లీ: భారతరత్న అనేది భారతదేశంలో అత్యున్నత గౌరవ పురస్కారం. ఇది భారత ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత సివిల్ అవార్డు, దేశానికి చేసిన అద్భుతమైన సేవలకు గౌరవం చూపించేందుకు అందిస్తారు. ఈ అవార్డు, సామాన్యంగా ప్రజలతో సహా, సంస్కృతి, కళ, విజ్ఞానం, సమాజ సేవ లేదా మరే ఇతర రంగాలలో చేసిన అద్భుత సేవలకు ఇవ్వబడుతుంది. భారత రత్న అవార్డును ప్రథమంగా 1954లో ప్రారంభించారు. ఈ అవార్డు పరిగణనలో అత్యధిక విశిష్టత ఉంది, మరియు దీనిని తీసుకునే వారు భారత దేశంలో అత్యున్నత సాహసులు లేదా సామాజిక నాయకులు. ఏటా రిపబ్లిక్ డే వేళ భారత రత్న పురస్కారం ప్రకటిస్తుంది భారత ప్రభుత్వం. దీంతో ఈ సారి ఎవరికి ఇవ్వొచ్చన్న చర్చ మొదలైంది. గతేడాది చరిత్రలోనే మొదటి సారి ఐదుగురికి భారత రత్న ప్రకటించింది. ఈసారి కూడా ఈ పురస్కారం రేసులో పలువురు ప్రముఖులు ఉన్నారు. అయితే రేసులో రతన్ టాటా , మన్మోహన్సింగ్ ముందు ఉన్నట్లు ప్రచారంజరుగుతోంది.నందమూరి తారక రామారావుకు కూడా భరతరత్న ఇవ్వాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉంది.

**రేసులో వీరు..** భారత రత్న పురస్కారం రేసులో దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, మాజీ ప్రధాని మన్మోహన్సింగ్ ముందు వరుసలో ఉన్నారు. గతేడాది అక్టోబర్లో రతన్ టాటా కన్నుమూశారు. ఆయన బతికుండగానే భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతరం ఈ డిమాండ్ పెరిగింది. మహారాష్ట్ర ప్రభుత్వం కూడా ఈమేరకు తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. మాజీ ప్రధాని మన్మోహన్సింగ్ కూడా గతేడాది డిసెంబర్ 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ తోపాటు ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు కోరుతున్నాయి. మరోవైపు మన్మోహన్సింగ్కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్రం భావిస్తోంది. దీంతోపాటు భారత రత్న ఇచ్చే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో కాంగ్రెస్తో సుదీర్ఘ అనుబంధం ఉన్న మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి మోదీ ప్రభుత్వం



భారత రత్న ఇచ్చింది. 2024లో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు కు కూడా భారత రత్న ప్రకటించింది. ఈ నేపథ్యంలో మన్మోహన్సింగ్కు కూడా అవార్డు ప్రకటించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది.

**రేసులో ఎన్టీఆర్ కూడా..** ఇక భారత రత్న రేసులో టీడీపీ వ్యవస్థాపకుడు, నవరస నట సార్వభౌమ నందమూరి తారకరామారావు కూడా ఉన్నారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కోరుతున్నాయి. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ కూటమిలో టీడీపీ భాగస్వామిగా కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఈసారి భారత రత్న ప్రకటించేలా ఒత్తిడి చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. దళిత ఐకాన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్కు కూడా భారత రత్న ఇవ్వాలని చాలాకాలంగా డిమాండ్ ఉంది. గతంలో బీఎస్పీ అధినేత్రి మాయావతి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజ్వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్,జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలే, బిహార్ తొలి సీఎం శ్రీకృష్ణసింగ్, బీపీ మండల్, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరుల కూడా భారత రత్న రేసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం ఈసారి ముగ్గురు లేదా నలుగురికి భారత రత్న ప్రకటించే అవకాశం ఉంది.గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రత్న ప్రకటించాల్సి ఉన్నా.. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. దీంతో ఢిల్లీలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల తర్వాతే అవార్డులు ప్రకటిస్తారని తెలుస్తోంది. ఇక అవార్డుల పరంగా చూస్తే ఇప్పటి వరకు 53 మందికి భారత రత్న ప్రకటించారు. 2024లో గరిష్టంగా ఐదుగురికి భారత రత్న ప్రకటించింది కేంద్రం. 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేశారు.

# 1.20 లక్షల 'ఇగ్వానా'ల అంతం

### చంపేసే యోచనలో తైవాన్ - వ్యవసాయ రంగాన్ని ' దెబ్బతీస్తున్న 'ఇగ్వానాలు



తైపీ: తైవాన్ వ్యవసాయ రంగాన్ని 'ఇగ్వానా' అనే జీవులు తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. సుమారు 1.20 లక్షల ఇగ్వానాలను చంపేయాలని యోచిస్తోంది. సాంకేతిక విధానంలో కాకుండా అతి సాధారణ పద్ధతుల్లోనే వీటిని అంతం చేయాలని భావిస్తోంది. ద్వీపదేశమైన తైవాన్లోని దక్షిణ ప్రాంతంలో సుమారు 2 లక్షల ఇగ్వానాలు ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.ఆకుపచ్చ రంగులో ఉండే ఇగ్వానాలు బల్లుల జాతికి చెందిన సరీసృపాలు (పాకేజీవులు). ఆకులను ఆహారంగా తీసుకుం టాయి. గుంపులు గుంపులుగా పంట పొలాల్లోకి చొరబడి నాశనం చేస్తుంటాయి. వీటి బెడద ఎక్కువ కావడంతో అప్రమత్తమైన ప్రభుత్వం గతేడాది ప్రత్యేక బృందాలను నియమించి.. దాదాపు 70 వేల ఇగ్వానాలను మట్టుబెట్టింది. ఒక్కో జీవికి 15 డాలర్లు చెల్లించింది. అయినప్పటికీ.. సంవత్సరం తిరిగే లోపలే మళ్లీ వాటి సంఖ్య పెరిగిపోయింది.ఇవి ఎక్కువగా అటవీ ప్రాంతానికి దగ్గర్లోనూ, గ్రామ శివారుల్లోనూ జీవనం సాగిస్తుంటాయి. వాటి గూళ్లను గుర్తించడంలో సహకరించాలని స్థానికులను ప్రభుత్వం కోరుతోంది. విషపు గుళికెలు కాకుండా ఈటెలు, బాణాలతోనే వాటిని చంపేలా మార్గదర్శకాలు జారీ చేసే యోచనలో ఉంది. సాధారణంగా బల్లులు చిన్న చిన్న పురుగులను ఆహారంగా తీసుకుంటాయి. కానీ, అదే జాతికి చెందిన ఇగ్వానాలు మాత్రం మాంసాహారాన్ని పెద్దగా ఇష్టపడవు. ఎక్కువగా ఆకులు, పళ్లు, చిన్నపాటి మొక్కలు తిని జీవనం సాగిస్తాయి.

ఇగ్వానాలు 2 అడుగుల వరకు పెరుగుతాయి. సరాసరి 5 కేజీల బరువు ఉంటాయి. గరిష్ఠంగా 20 ఏళ్ల వరకు జీవిస్తాయి. ఆడ ఇగ్వానాలు ఒకసారి 80 గుడ్లను పెడతాయి. కొందరు వీటిని ఇంట్లోనూ పెంచుకోవడానికి మొగ్గు చూపిస్తుంటారు. కానీ, వాటిని సంరక్షించడం చాలా కష్టం. అలా ఇంట్లో పెంచిన ఇగ్వానాలు ఏడాదిలోపే అవి మరణిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# బీసీ బంధును ప్రవేశపెట్టాలి

- బీసీలను ఆర్థికంగా బలోపేతం చేయాలి
- బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల సబ్సిడీ రుణాలు ఇవ్వాలి
- 12 కుల పెడరేషన్లని కార్పొరేషన్లగా మార్చాలి
- 30 కులాలకు కార్పొరేషన్లు లేవు వీటికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి
- ప్రతి కార్పొరేషన్కు ఛైర్మన్ ఇతర పాలకమండలు ఏర్పాటు చేయాలి
- జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ - పోస్టులు, జిల్లా స్థాయి యంత్రాంగం పోస్టులు వెంటనే భర్తీ చేయాలి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: బీసీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని అన్నారు. గురువారం కాచిగూడలోని హోటల్ అభినందన్లో బీసీ సంఘం సమావేశం జరిగింది. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ నేతలు గొరిగె మల్లేష్, జిల్లపల్లి అంజి, నందగోపాల్, సుధాకర్ ముదిరాజ్, వేముల వెంకటేశ్, రఘుపతి, మోదీ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి బీసీ కుటుం బానికి 10 లక్షల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఉన్న 12 కుల పెడరేషన్లని కార్పొరేషన్లగా మార్చాలి. దాదాపు 30 కులాలకు కార్పొరేషన్లు లేవు వీటికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి. ప్రతి కార్పొరేషన్ కు ఛైర్మన్ ఇతర పాలకమండలు ఏర్పాటు చేయాలి. జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ – పోస్టులు గతంలో రద్దు చేశారు. ఇప్పుడు రుణాలు ఇవ్వడానికి జిల్లా స్థాయి యంత్రాంగం లేదు. దుకే ఈడి పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. బీసీ 12 ఫెడరేషన్లకు ఎండీ – పోస్టులు గత 11 సంవత్సరాలుగా భర్తీ చేయలేదు. వెంటనే భర్తీ చేయాలి. అలా గే బిసి కులాల అభివృద్ధికి కూడా ప్రతి బిసి కుటుంబానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ బిసి "బంధు పథకం" ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత యుంది.


బీసీ కులాలలో చాలా కులాలు అత్యంత వెనుకబడిన కులాలు ఉన్నవి. స్వాతంత్రం లభించి 75 సంవత్సరాలు గడిచిన వీరి బ్రతుకులలో ఎలాంటి గుణాత్మకమైన, పరిమాణాత్మకమైన అభివృద్ధి జరగలేదు. పైగా గత 9 సంవత్సరాల తెలంగాణ పాలనలో ఒక్క బీసీకి కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదు. రెండుసార్లు 2015లో 3 లక్షల 62 వేల దరఖాస్తులు తీసుకున్నారు. కానీ రుణాలు మంజూరు చేయలేదు. అలాగే గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2022లో మరోసారి సబ్సిడీ రుణాలు ఇస్తామని 5 లక్షల 77 వేల దరఖాస్తులు తీసుకున్నారు. వీటిని పెండింగ్ లో పెట్టారు. రుణాలు ఇవ్వలేదు. వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అవసరం ఉంది. గత 9సంవత్సరాలు తెలంగాణ పాలనాలో బీసీలకు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ఎలాంటి స్క్రీములు ప్రవేశపెట్టలేదు. ఆర్థికంగా బీసీల పరిస్థితి దిగజారింది. అనేక వర్గాల కులాలు అధికంగా అభివృద్ధి చెందాయి. కానీ 52 శాతం జనాభా గల బీసీల అభివృద్ధి ఎలాంటి పథకాలు పెట్టలేదు. పైగా బీసీ కార్పొరేషన్, ఎంబీసీ కార్పొరేషన్, 12 బీసీ కుల ఫెడరేషన్లు ఒక్క రుణం కూడా ఇవ్వకుండా ఈ 11 సంవత్సరాల కాలంలో నిర్వీర్యం అయ్యాయి. జిల్లా బీసీ కార్పొరేషన్ ఆఫీసులో ఎత్తివేశారు. ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగాయి.

"దళిత బంధు" పథకం ప్రవేశపెట్టగానే బీసీలలో కూడా "బిసి బంధు" పథకం ప్రవేశపెట్టాలానే ఆశలు కలగడం సహజం. ప్రస్తుతం ఈ డిమాండ్ బలంగా ముందుకు వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా బి.సి.లు బి.సి బందు పథకం పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బి.సి.ల మనోభావాలు %-% ఆశలు గుర్తించి "బిసి బంధు" పథకం వెంటనే ప్రవేశపెట్టి దశల వారిగా ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తద్వార బి.సి.లను ఆర్థికంగా చేయుతనిచ్చి బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**ఈ క్రింది డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగుతుంధని హెచ్చరించారు...**

1 బడ్జెట్లో బిసి కార్పొరేషన్కు సబ్సిడీ రుణాల కోసం రూ. 4 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి. 2 ఎంబీసీ కార్పొరేషన్ కు 2 వేల కోట్లు కేటాయించాలి.3 12 బి.సి కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో 2 వేల కోట్లు కేటాయించాలి. 4 ఇంజనీరింగ్/ఎంబీఏ/ఎంసీఏ/పీజీ/డిగ్రీ/ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఎస్.టి/ఎస్.సి/మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బిసి/ఇబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. 5 ఈ సంవత్సరంలో అదనంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంకు రెండు బి.సి గురుకుల పాటశాలలు మంజూరు చేయాలి. 6 విదేశ విద్య స్టైఫండ్ స్కీమ్ క్రింద అర్హులందరికీ స్టై ఫండు ఇవ్వడానికి దీని బడ్జెట్ 60 కోట్ల నుంచి 300 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాము. 7 బి.సి అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండ్ నెలకు రూ.1000 నుంచి 10 వేలకు పెంచాలి. 8 బి.సి స్టడీ సర్కిల్ కు 200 కోట్లు కేటాయించాలి. కోచింగ్ పద్ధతులు మార్చాలి. అర్హులందరికీ, పోలీస్, గ్రూప్-1,2,3,4 సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఇతర పోటి పరిక్షలకు కోచింగ్ ఇవ్వాలి. 9 కులాంతర వివాహాలు చేసుకొనే బి.సి కులాల వారికి ప్రోత్సాహక పారితోషికం 2 లక్షల 50 వేలకు పెంచాలి. కాని బి.సిలకు పెంచలేదు. బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చెరుకు మణికంఠ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా చెరుకు మణికంఠ ను నియమిస్తూ నియామక పత్రాన్ని జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అందచేశారు.

# రామ్ గోపాల్ వర్మకు 3 నెలల జైలు శిక్ష



ముంబై : ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి కోర్టు మూడు నెలల జైలు శిక్ష విధించింది. చెక్ బౌన్స్ కేసుకు సంబంధించి అంధేరీ మెజిస్ట్రేట్ కోర్టు వర్మపై నాన్బెయిలబుల్ వారెంట్ను జారీ చేసింది. మూడు నెలల్లో ఫిర్యాదు దారుడికి రూ.3.7లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అలా చేయని పక్షంలో మరో మూడు నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తామని కోర్టు స్పష్టం చేసిం ది. 2018లో మహేశ్ చంద్ర అనే వ్యక్తి వర్మపై ఈ చెక్ బౌన్స్ కేసును వేశారు.

# బడ్జెట్ లో రైల్వేలకు భారీ నిధులు?

### ఫిబ్రవరి 1న సాధారణ బడ్జెట్

### ఈసారి బడ్జెట్ రూ. 3లక్షల కోట్లను దాటవచ్చని అంచనా

న్యూఢిల్లీ : 2025 సంవత్సరానికి దేశ సాధారణ బడ్జెట్ను ఫిబ్రవరి 1న సమర్పించనున్నారు. ఈ బడ్జెట్లో రైల్వేలకు సంబంధించి అనేక పెద్ద ప్రకటనలు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందులో కొత్త రైల్వే ట్రాక్లకు నిధుల కేటాయింపు, ట్రాక్ మరమ్మత్తు, ప్యాసింజర్ రైళ్లు, గూడ్స్ రైళు వంటి అంశాలు ఉంటాయి. రైల్వేల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గత సంవత్సరం రూ. 2.65 లక్షల కోట్లు కేటాయించగా, ఈసారి ఈ బడ్జెట్ రూ. 3 లక్షల కోట్లను దాటవచ్చని అంచనా వేయబడింది.

**గూడ్స్ రైలు రవాణా అభివృద్ధి కోసం–ఆశలు :** రైల్వేలో సరుకు రవాణా మెరుగు పరచడానికి ప్రభుత్వం సగటు వేగాన్ని గంటకు 50 కి.మీ.లకు పెంచాలని, 12,000 హెచ్పి విద్యుత్ లోకోమోటివ్లను మోహరించాలని ప్రతిపాదించ బడింది. సరుకు రవాణాలో రైల్వే వాటాను 26-27శాతం నుండి 45శాతానికి పెంచడం కోసం 6 లక్షల వ్యాగన్లను ఆర్డర్ చేయాలని టెక్స్మాకో మేనేజింగ్ డైరె క్టర్ సుదీప్తో ముఖర్జీ ప్రభుత్వాన్ని కోరారు. ఇది లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా, భారత ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం ఇస్తుంది.

**సరుకు రవాణా కోసం రైల్వే కారిడార్ డిమాండ్:** జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వివేక్ లోహియా, డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ విస్తరణ, సెంట్రల్ ఇండియాకు డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ ద్వారా తీరం వరకు కొత్త ప్రాజెక్టులపై దృష్టి సారించారు. మైనింగ్, సిమెంట్, ఉక్కు, వ్యవసాయం వంటి పరిశ్రమ ల కోసం వ్యూహాత్మక రైల్వే నెట్వర్క్ను అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు.

**ఇతర ముఖ్యమైన ప్రతిపాదనలు :** ప్రభుత్వ స్థిరత్వం, నికర-సున్నా లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, లాజిస్టిక్స్ రంగం రైల్వేలు, జలమార్గాలపై మరిన్ని పెట్టుబడులను ఆశిస్తోంది. కిసాన్ రైలును ప్రారంభించాలనీ, పట్టణ రైలు ప్రాజెక్టులు, రియల్-టైమ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిపాదించబడింది.

**2025 బడ్జెట్ లో ముఖ్యమైన అంచనాలు :** 2024లో రైల్వేలకు రూ. 2.62 లక్షల కోట్ల మూలధన వ్యయం కేటాయించబడింది. దీనిని వందే భారత్ రైళు, ట్రాక్ విస్తరణ, సరుకు రవాణా మెరుగుదలల కోసం ఉపయోగించారు. 2025 బడ్జెట్లో 10-20శాతం అదనపు కేటాయింపు ఉండే అవకాశం ఉంది. సరుకు రవాణా సామర్థ్యాన్ని మెరుగుపరచడం పోటీతత్వాన్ని పెంచుతుంది.

# ఓల్డ్ సిటీలో అక్రమ నిర్మాణాలు వారికి కనిపించడం లేదా?



● కూల్చివేతలపై అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు
● కూల్చివేతలు మొదలు పెడితే ఓల్డ్ సిటీ నుంచి ప్రారంభించండి ● ఎమ్మెల్యే దానం నాగేందర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ నగరంలోని ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూల్చివేతలపై అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు.. పేద ప్రజల జీవన ఆధారాన్ని అధికారులు ధ్వంసం చేస్తున్నారు.. ఎలాంటి పబ్లిక్ నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారు అని ఆరోపించారు. అధికారులు చేసే పనుల వల్ల ప్రజల మధ్య మేము తిరగలేక పోతున్నా.. పేదల ఇండ్లను అధికారులు తొలగించడం సరైంది కాదు.. ఓల్డ్ సిటీలో అక్రమ నిర్మాణాలు వారికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. మొదలు పెడితే అక్కడి నుండే తొలగింపులు చేయాలి అని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఇక, అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది అని ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. హైదరాబాద్ లో పుట్టి పెరిగిన వాడిని.. హైదరాబాద్ ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఉండలేను అని పేర్కొన్నారు. అధికారులు తామే సుప్రీం అనుకుంటున్నారు.. అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తే ఆ ప్రభుత్వాలు మనుగడ ఉండదు.. ప్రభుత్వ ఆధీనంలో అధికారులు పని చేయాలి.. హైడ్రా చెరువులను కాపాడటానికి పని చేస్తుంది.. దానిని స్వాగతిస్తున్నాను.. మూసి ప్రక్షాళన చేయాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష.. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ చేసి, పర్యాటక కేంద్రంగా మారుస్తుంది అని దానం నాగేందర్ చెప్పారు.

# దావోస్‌లో తెలంగాణ ధమాకా

● రూ. 1.32 లక్షల కోట్ల పెట్టుబడుల వెల్లువ
● కొత్త ఒప్పందాలతో 46 వేల మందికి ఉద్యోగాలు
● రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇదే అతి పెద్ద రికార్డు
● 10 సంస్థలతో ఒప్పందాలు చేసుకున్న ప్రభుత్వం
● గత ఏడాదితో పోలిస్తే మూడింతలు మించిన పెట్టుబడులు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: దావోస్లో పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో ఇప్పటికే రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈసారి మూడింతలకు మించిన పెట్టుబడులు రావటం విశేషం. దావోస్ వేదికపై ఈసారి తెలంగాణ రాష్ట్రం అందరి దృష్టిని ఆకర్షించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారధ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామిక వేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ




పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన పది ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్ లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో దాదాపు 46 వేల మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

# పేదవాడికి ప్రభుత్వం అండగా ఉంటుంది

● మంత్రి దామోదర రాజనర్సింహ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాబోయే 10 రోజుల్లో నేరేడుగుంట నుంచి ఇళ్ల నిర్మాణం చేపడతాం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అన్నారు. ప్రతి పేదవానికి ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు.1994లో మహిళల అభివృద్ధి కోసం ఐదెకరాల భూమిని కేటాయించానని, మహిళల కోసం కోళ్ల ఫోరం పెట్టు వల్ల అభివృద్ధి చెందే ఆలోచన చేశాం అని అన్నారు. ఇప్పుడు ఆ ఐదు ఎకరాల భూమిని ఇందిరమ్మ ఇళ్ల ఏర్పాటుకు కేటాయిస్తున్నట్లు తెలిపారు..నేరేడు గుంటలో పేదలు ఎవరైతే ఉన్నారో వారికి ముందు ఇళ్లు కేటాయిస్తాం,.అబద్ధాలు వద్దు, అర్హత ఉన్న వారికి ఇళ్లు కేటాయిద్దాం,ఇంకా రుణమాఫీ కావాల్సి ఉంది.. త్వరలో చేస్తాం అని అన్నారు. ఆందోల్ నియోజకవర్గంలో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తాం అని మంత్రి హామీ ఇచ్చారు. రాబోయే 10 రోజుల్లో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్డీవో సర్వే చేయిస్తారు, సర్వే చేసిన భూమిని నిరుపేదలకు ఇళ్లకు కేటాయిస్తారన్నారు. వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పించన్ ఇంకా రావాల్సిన వారికి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇచ్చిన అన్ని హామీలు త్వరలో నెరవేరుస్తాం అని అన్నారు.

# లలిత కళల పాఠశాలలో అడ్మిషన్ నోటిఫికేషన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సాంఘిక సంక్షేమ లలిత కళల పాఠశాల, మల్కాజిగిరి , మేడ్చల్ జిల్లా 2025బి 26 విద్యా సంవత్సరంలో ఇంగ్లీష్ మీడియం సీట్ల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు. రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ ఎస్టీ గురుకులాలలో 6 నుండి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీలలో ప్రవేశం కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లో 9వ తరగతి ప్రవేశాల కోసం, ఖమ్మం, పరిగి ఎస్ ఓ ఈ లో ఎనిమిదో తరగతి ప్రవేశాలకు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశాల కోసం కామన్ ఎంట్రెన్స్ పరీక్ష కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు యు. రాము తెలిపారు. బాలబాలికలు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి. అప్లై చేసుకునుటకు చివరి తేదీ 01/02/2025. పరీక్ష తేదీ 23/02/2025. అదేవిధంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో మల్కాజిగిరి పాఠశాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. మీకు ఏమైనా సందేహాలు ఉన్నచో సంప్రదించగలరని మనవి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు. రాము ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## లిస్టు తుది జాబితా కాదు..
# అది కేవలం వెరిఫికేషన్ కోసమే



● ప్రభుత్వంపై కావాలనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం ● ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి
● రేషన్ కార్డుల విషయంలో ఎవరికీ ఆందోళన అవసరం లేదు ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిది: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వంపై కావాలనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరికీ ఆందోళన అవసరం లేదని, చివరి లబ్ధిదారుడి వరకు రేషన్ కార్డులు అందజేయాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 40,000 రేషన్ కార్డులు మాత్రమే జారీ చేసిందని, అయితే తమ ప్రభుత్వం లక్షల్లో కార్డులు ఇవ్వబోతుందన్నారు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న లిస్టు తుది జాబితా కాదని, అది కేవలం వెరిఫికేషన్ కోసం మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తుల పరిశీలన ఐదేళ్ల పాటు జరుగుతుందని వివరించారు. కృష్ణా జలాల విషయంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని, మన హక్కుల్ని ఇతరులకు అప్పగించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రజలకు వాస్తవాలు వివరించాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈనెల 26 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమవుతుందని, అర్హులందరికీ అందే వరకూ ఈ ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి ప్రకటించారు. సామాజిక ఆర్థిక సర్వే, ప్రజా పాలన దరఖాస్తులు, కులగణన, అలాగే గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అందిన దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ నవశక నాయకుడు, కోటిమంది కుటుంబ సభ్యుల సంక్షేమ సారధి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ నందు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మాజీ శాసన సభ్యులు, పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు అధ్యక్షతన, మాజీ శాసన సభ్యురాలు కాట్రగడ్డ ప్రసూన, మహిళా నాయకురాలు సూర్యదేవర లత, టిడిపి నాయకులు సామా భూపాల్ రెడ్డి , నెల్లూరి దుర్గాప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వేజెండ్ల కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిభట్లలో రతన్ టాటా విగ్రహం

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్లలో 25 కోట్ల రూపాయలతో ఆదిభట్ల నుంచి మంగళ్ పల్లి రోడ్డుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం బహిరంగసభలో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన నుంచి వచ్చాక చర్చించి రతన్ టాటా విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని ఎంపిక చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. దేశంలో తన సంపదలో సగానికిపైగా ప్రజల కోసం పంచిన దానశీలురు రతన్ టాటా. వారి కంపెనీలు ఈ ప్రాంతంలో వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నాయి.టాటా కంపెనీ సీఎస్ఆర్ ఫండ్స్ తో ఐటీఐలను అప్ గ్రేడ్ చేస్తున్నాం. స్కిల్ సెంటర్స్ ను డెవలప్ చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అని అన్నారు. వారి సేవాతత్పరథకు గుర్తుగా వారిని గౌరవించుకుంటూ ఆదిభట్లలో అద్భుతమైన రతన్ టాటా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో ఎన్.హెచ్-65 విస్తరణ, ఆర్ఆర్ఆర్, ఇతర జాతీయ, రాష్ట్ర రాహదారులు మౌళిక వసతుల కల్పనలో కీలకపాత్ర పోషించబోతున్నాయని, గ్రామసభల్లోనే ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, రేషన్ కార్డులకు అర్హులను ఎంపిక చేస్తున్నాం అని స్పష్టం చేశారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1 లక్ష రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లకు ఇచ్చినం.. ఇవ్వాల అది 10 లక్షలతో సమానం. ఆనాడు ఇళ్లు కావాలా అని అడిగితే ఒక్కరు చేయి ఎత్తనంత స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు ఇచ్చామని. 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాం. మా సంక్షేమ కార్యక్రమాలు చూసి కేటీఆర్, హరీష్ రావుకు మైండ్ బ్లాంక్ అయ్యింది. ఈ సంక్షేమం వల్ల బీఆర్ఎస్ పార్టీని ప్రజలు మరిచిపోతరని పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారు. విమర్శలను పట్టించుకోం, న్యాయమైన సలహా ఎవ్వరు ఇచ్చినా స్వీకరిస్తాం అని గ్రామసభలు ఈ వారం రోజులతో అయిపోయేది కాదు, నిరంతర ప్రక్రియ, ఇవ్వాల సభ అయిపోతే ఎట్లా అనే ఆందోళన అవసరం లేదు. రేషన్ కార్డులు ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునేలా ఏర్పాటు. ప్రజలకు భరోసానిచ్చిన మంత్రి..మాది మానవీయమైన సర్కారు. ప్రతీపేదకు సన్నబియ్యం ఇస్తాం, ఫార్మాసిటీ వద్దని ఆనాడే పోరాడాం. 14 వేల ఎకరాల్లో ఫార్మసిటీ వస్తే కాలనీ కాలనీలు లేచిపోవాల్సి వస్తుంది. ఒక్క పరిశ్రమతో ఎల్ బీ నగర్ ఇవ్వాల చాలా ఇబ్బంది పడుతుంది..వాళ్లది ప్రజల్ని చంపే ఫార్మాసిటీ విధానం, మాది యువతకు ఉద్యోగాలు కల్పించే స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, డాటాసెంటర్ వంటి భవిష్యత్ డెవలప్ మెంట్ యాక్టివిటీస్ మీద పనిచేస్తున్నాం. అందుకే వేల కోట్ల రూపాయల



కంపెనీలు హైదరాబాద్ కు వస్తున్నయన్నారు. ఇప్పటికే దాదాపు లక్ష కోట్ల రూపాలయ పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ ప్రభుత్వంతో వివిధ కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయన్నారు. ఆదిభట్ల మున్సిపల్ ఛైర్మన్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ మార్కులపై విచారణ జరిపించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జేఎన్టీయూహెచ్ ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో అక్రమ మార్కుల పైన బయట ఉన్నత అధికారాలతో విచారణ జరిపించాలి. ఒక్కరినే బాధ్యులు కాకుండా దీనికి కారకులైన అందరి పైనా అక్రమ మార్కుల వ్యవహారంపై కారణమైన జేఎన్టీయూలో ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో అక్రమ మార్కుల పైన బయట ఉన్నత అధికారాలతో విచారణ చేయాలని జేఎన్టీయూహెచ్ బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావుకి జేఎన్టీయూహెచ్ జేఏసీ చైర్మన్, బంజారా విద్యార్థి సంఘం చైర్మన్ ,రీసెర్చ్ స్కాలర్ భూక్యా రాజకుమార్ మరియ అధ్యక్షులు ధరావత్ వినోద్ నాయక్ కలిసి వినతి పత్రాన్ని విద్యార్థులు అందజేశారు.

# పదవీ విరమణ వయస్సు పెంచితే తిరుగుబాటే

● యువత సహనాన్ని పరీక్షించొద్దు : గుజ్జ సత్యం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంపు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో నిరుద్యోగ యువత తిరుగబడటం ఖాయమని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం జరిగిన ఒక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంచాలని ఏ ఉద్యోగ సంఘం, ఏ ఉద్యోగి, ఏ రాజ కీయ పార్టీలు, ప్రజాసంఘాలు కోరడం లేదన్నారు. వయోప రిమితి పెంచొద్దని ఉద్యోగులు సైతం కోరుతున్నారని పేర్కొ న్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది నిరు ద్యోగులు ఉద్యోగాల్లేక రోడ్ల మీద తిరుగు తుంటే ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో వారికి తీరని అన్యాయం జరుగుతుంద న్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయసు 58 నుంచి 61 ఏండ్లకు పెంచి పెద్ద తప్పు చేసిందన్నారు. నిరుద్యోగుల ప్రచారం, వారి పోరాటం తోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింద న్నారు. సిఎం రేవంత్రెడ్డి 2లక్షల ఉద్యో గాలిస్తామని హామీనిచ్చారని, కానీ ఇప్పటివరకు 70వేల ఉద్యోగాలు కూడా భర్తీ కాలేదన్నారు. ఈ హామీ నెరవేర్చకుం డానే ఉద్యోగ అవకాశాలు తగ్గించడం న్యాయం కాదని తెలి పారు.



కొత్త జిల్లాలకు, మండలాలకు, మున్సిపాల్టీలకు పోస్టులను వెంటనే మంజూరు చేసి, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పదేండ్లుగా గ్రూప్-1 స్థాయి పోస్టులు, గ్రూప్-2 పోస్టుల్లో ఎంతమంది రిటైరయ్యారు? ఎంత మంది ప్రమో షన్లు ఇచ్చారు? వంటి వాటిని లెక్కించి పోస్టులు డైరెక్ట్ రిక్రూ ట్మెంట్ కోటా ద్వారా భర్తీ చేయాలని కోరారు.

ప్రభుత్వం ఒంటెత్తు పోకడలు అనుసరిస్తే ప్రశాంతంగా ఉన్న రాష్ట్రం అగ్నిగుండంలా మారటం ఖాయమని, నిరుద్యోగుల సహనాన్ని పరీక్షించొద్దని గుజ్జ సత్యం హెచ్చరించారు. సమావేశంలో బిసి సంఘం నేతలు నరేందర్ పండర్నాథ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్‌కు బిజెపి నేతల నివాళులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ వాది, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ జన్మదినం (పరాక్రమ దివస్) సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ( సంఘటన) ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ గారు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బంగారు శృతి, కాసం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాజస్థాన్ రాష్ట్రం దౌస నియోజకవర్గం శాసనసభ్యులు భాగ్ చంద్ సైని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ జాతికి స్ఫూర్తినిచ్చిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ప్రపంచ వీరుడిగా చరిత్రలో నిలిచిన నేతాజీ, తన స్వేదంతో ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి, సింగపూర్లో తొలిసారి భారత స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన గొప్ప నాయకుడు. సుభాష్ చంద్రబోస్ ప్రపంచాన్ని ఎదురించి, జయించి, కొంతమంది నాయకుల చేసిన కుట్రలను ఛేదించారు. కలకత్తా నుంచి బయలుదేరి, దేశ విదేశాల్లో పర్యటించి, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ఊపిరిని నింపారు. ఆయన ఆశయాలు, ధైర్యసాహసాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఆయన త్యాగాలు, సేవలు భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచాయి. భారతీయ జనతా పార్టీ తరపున నేతాజీ చేసిన సేవలను స్మరించుకుంటాం అని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు, సేవలను చరిత్రలో మళ్లీ లిఖించి, భవిష్యత్ తరాలకు ఆగమనంగా బోధిస్తూ, ఆ మహనీయుడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకునే విధంగా కృషి చేస్తాం అని అన్నారు.

# నేతాజీకి లోక్‌దళ్ నివాళి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: భారత ఆత్మగౌరవానికి ప్రతీక, దేశ భక్తులకు మార్గదర్శకులు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత జాతీయ ( ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు ఘన నివాళి అర్పించారు. శుక్రవారం హిమాయత్ నగర్లోని పార్టీ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పుళ్లూరి మాట్లాడుతూ దేశం గర్వించతగ్గ నేత సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో యువత పయనించాలని పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు.

# ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పోలీస్ శాఖ పనిచేస్తుంది

## డిజిపి జితేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ పోలీస్ పనిచేస్తుందని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు. గురువారం డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ లో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్ ను ఆవిష్కరించడానికి మెదక్ జిల్లాకు విచ్చేసిన డిజిపి డాక్టర్ జితేందర్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఎస్పీ ఉదయ్ కుమార్, అనంతరం పండితులు వేదమంత్రాలతో డీజీపీకు స్వాగతం పలికారు. సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకంతో ప్రారంభించారు. తదుపరి పోలీస్ కవాతు లో పాల్గొన్న డిజిపి డాక్టర్ జితేందర్ గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు మంచి పరే గ్రౌండ్ రావడం శుభ సూచికం అన్నారు. పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా మీకోసం నేనున్నానని అన్నారు. పోలీసులు క్రమశిక్షణ తో పాటు శారీరక దృఢత్వం అలవాటు పడుతుంది చెప్పారు. పోలీసులకు సంబంధించిన ప్రతి విషయన్ని ప్రభుత్వం దగ్గర తీసుకువెళ్తానన్నారు సరెండర్ లివులు బిల్లుల కోసం 200 కోట్ల రూపాయలు ప్రభుత్వం రిలీజ్. చేయడం జరిగిందని చెప్పారు. ఆరోగ్య భద్రతకోసం కూడా 75 కోట్లు విడుదలైనట్లు డిజిపి తెలిపారు. మీకోసం నేనున్నాను డీ జి పి.. మెదక్ పోలీస్ శాఖకు భరోసా కల్పించారు. అమీన్పూర్, రాయపోల్, చేగుంట, నార్సింగి,మండల కేంద్రాలలో కొత్త బిల్డింగుల మంజూరుకు.ఇతర కొత్త మండల కేంద్రాలలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకుంటాం అన్నారు..మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి నిబద్ధత క్రమశిక్షణ గల అధికారిగా ప్రథమ స్థానంలో నిలుస్తారన్నారు. తాను నిర్మల్ ఏసీపీగా ఉన్నప్పుడు ఆయన కడెం ఎస్సైగా పనిచేశారని చెప్పారు. అప్పటినుండి మెదక్ ఎస్పీ ఉదయ కుమార్ రెడ్డి పనితీరు తెలుసన్నారు ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ గల పోలీసులుగా పేరు సంపాదించుకున్నారు. ప్రజల



శాంతిభద్రత పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారు. అని వివరించారు.నక్సల్స్ సమస్యల మీద నార్కోటిక్ డ్రగ్స్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం అని పేర్కొన్నారు.తెలంగాణ పోలీసు పటిష్టంగా ఉంది టెక్నాలజీని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసును త్వరితన ఛేదించేందుకు కృషి చేస్తున్నాం అని అన్నారు. పోలీస్ శాఖ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది అని చెప్పారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరిగిన వందకు డయల్ చేయాలి అన్నారు. అర్బన్ ఏరియాలో అయితే పోలీసులు పది నిమిషాలు సంఘటన స్థలానికి చేరుకుంటారు గ్రామీణ ప్రాంతాల్లో అయితే 15 నిమిషాలు సంఘటనకు చేరుకుంటారుఅన్నారు. పోలీస్ సేవలు ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో వందకు డయల్ సేవలందించేందుకు 2000 వాహనాలు అందుబాటులో అని వివరించారు. ఏ సమస్య ఉన్న వందకు డయల్ చేయాలి సైబర్ క్రైమ్ డిజిటల్ క్రైమ్1930 సంప్రదించాలన్నారు. ఈ నెంబర్ను ప్రజలందరూ తక్షణమే రిజిస్ట్ చేసుకోవాలి అని తెలిపారు. సైబర్ క్రైమ్ తో.180 కోట్ల రూపాయలు రికవరీ చేశాం అని చెప్పారు. 300....కోట్లను వేరే అకౌంట్ లోకి వెళ్లకుండా అడ్డుకున్నము అని తెలిపారు. ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ 24 వంటలు సేవలందిస్తుంది అని అన్నారు..మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పోలీసులంటే 24 గంటలు డ్యూటీలు ఉండే వ్యక్తులు..ప్రతిపక్ష నాయకులకు పోలీసులకు బందోబస్తు కల్పించే రక్షకులు. 24 గంటలు పని చేస్తారు. అన్నారు.కష్టపడి పని చేసే పోలీసులకు పోలీస్ కానిస్టేబుల్ కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు.పోలీస్ మిత్రులకు మెడికల్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయి.13 నెలలు కొత్త బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి..యూనిఫామ్ సర్వీస్ లో ఉండి వారికి వారి సమస్యలు చెప్పుకోలేక భయపడుతున్నారు. టి ఏ, డి ఎల్ కూడా రావడం లేదు అన్నారు.దీన్ని మొదటి ప్రాధాన్యతగా చూడాలి. అని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి కొన్ని పోలీస్ స్టేషన్ భవనాలు చాలా పెండింగ్లు ఉన్నాయి. కొత్త పోలీస్ స్టేషన్ లు కూడా కావాలన్నారు. మాసాయిపేట, నార్సింగి, హవేలీ ఘన్ పూర్, మండలలకు కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి. అని చెప్పారు. మెదక్ పట్టణానికి ఒకే పోలీస్ స్టేషన్ ఉంది.అమీన్ పూర్ కు ఒక ఎకరం స్థలం కూడా కేటాయించడం జరిగింది ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు.రాయపోల్ పోలీస్ స్టేషన్ అద్దేభవన్లో నడుస్తుంది అక్కడ కూడా నూతన పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణం. అవసరం ఉంటుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో సీసీటీవీలు పని చేయడం లేదని మండల కేంద్రంలో సిసిటీవీ నిర్వాహనకు సహకరించాలని డిజిపి ని ఎంపీ కోరారు.పోలీసులకు డ్యూటీ తో పాటు శారీరక శ్రమ అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు జిల్లాలో అన్ని మండలాల ఎస్సైలు , కానిస్టేబుల్స్ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిఏ అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి మల్లిపెద్ది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి మల్లిపెద్ది బాధ్యతలు స్వీకరించారు. 2025 %-% 2026 సంవత్సరాల పదవీకాలానికి కొత్తగా ఎన్నికైన బోర్డ్ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. టీటీఏ వ్యవస్థాపకుడు డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి, సలహా మండలి ఛైర్మన్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, కో-ఛైర్మన్ డాక్టర్ మోహన్ రెడ్డి పాటలోల్ల, సభ్యుడు భరత్ రెడ్డి మాదాది, అధ్యక్షుడు నవీన్ రెడ్డి మల్లిపెద్ది, మాజీ అధ్యక్షుడు వంశీ రెడ్డి కంచరకుంట్ల ఈ సందర్భంగా కొత్త బోర్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బోర్డ్ సభ్యులుగా నవీన్ రెడ్డి మల్లిపెద్ది, డా. నరసింహారెడ్డి దొంతిరెడ్డి, కవితా రెడ్డి, సహోదర్ పెద్దిరెడ్డి, డా. దివాకర్ జంధ్యం, శివారెడ్డి కొల్ల, మనోహర్ బొడ్కె, ప్రదీప్ మెట్టు, సురేశ్ రెడ్డి వెంకన్నగరి, నిశాంత్ సిరికొండ, అమిత్ రెడ్డి సురకంటి, గణేశ్ మాధవ్ వీరమనేని, స్వాతి చెన్నూరి, ఉషారెడ్డి మన్నం, సంతోష్ గంటారం, నరసింహ పెరుక, కార్తిక్ నిమ్మల, శ్రీకాంత్ రెడ్డి గాలి, అభిలాష్ రెడ్డి ముదిరెడ్డి, మయూర్ బండారు, రంజిత్ క్యాతం, అరుణ్ రెడ్డి అర్కల, రఘునందన్ రెడ్డి అలుగుబెల్లి, దిలీప్ వాస, ప్రదీప్ బొద్దు, ప్రభాకర్ మదుపాటి, నరేంద్ర దేవరపల్లి, ప్రవీణ్ సామల, ప్రవీణ్ చింట, నరేశ్ బైనగరి, వెంకట్ అన్నపరెడ్డి కొత్తగా బోర్డ్ సభ్యులుగా నియమితులయ్యారు. మన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటీఏ) అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ రెడ్డికి, బోర్డు సభ్యులకు స్వదేశం, స్వరాష్ట్రం నుంచి అభినందనలు, శుభాకాంక్షలు అందుతున్నాయి. నవీన్ రెడ్డి ఉద్యోగిగా అమెరికాలో అడుగుపెట్టి, కన్సల్టింగ్ కంపెనీలు, మీడియా, రెస్టారెంట్లు, గ్యాస్ స్టేషన్లతో పాటు అనేక ఇతర సంస్థలను స్థాపించి, ఎన్నో విజయాలు అందుకుంటూ, తెలుగు వారికి గర్వకారణంగా నిలుస్తున్నారంటూ ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.



# బీటలు వారుతున్న మావో కంచుకోట..

## దండకారణ్యంలో ఆఖరి మజిలీ..!

**భూస్వాములు, జమీందార్ల అరాచకాలు.. వారు చేయించిన వెట్టిచాకిరీ, అధికార మదం, అహంకారం, అణచివేత నుంచి పుట్టిందే నక్సలిజం. చారుమజుందార్ పిలుపుతో ఎంతోమంది రైతులు, యువకులు నక్సలిజం వైపు మళ్లారు. 1960, 1970ల్లో మావో సిద్ధాంతాలతో నక్సలిజం వైపు ఆకర్షితులైన వేలాది మంది యువకులు ఆయుధాలు పట్టారు. భూములు కాపాడుకోడానికి.. అస్థిత్వాన్ని నిలుపుకోడానికి, అణచివేతను ఎదుర్కోడానికి తూటాలు పేల్చారు. వేలాది మందిని చంపి.. జనంలో హీరోలయ్యే ప్రయత్నాలు చేశారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడింది మావోయిజం. రూపాంతరాలు చెందుతూ, ప్రాంతాలను, స్థావరాలను మార్చుకుంటూ చివరకు దండకారణ్యం చేరింది. అక్కడ బలమైన శక్తిగా ఉంది. పరిపాలన తమ కనుసన్నల్లో సాగేలా చూసుకుంది. పాలకులైనా.. పోలీసులైనా తమ మాట వినకుంటే సహించేది లేదన్న స్థాయికి వెళ్లింది. అలాంటి మావోయిజం ఇప్పుడు దండకారణ్యంలో జరుగుతున్న వరుస ఎన్కౌంటర్లతో పెద్ద ఎత్తున నక్సల్ అగ్రనేతలు కూడా హతమవుతున్న వేళ ప్రస్తుతం నక్సలిజం ఏ స్థాయికి చేరిందన్నది ఓ సారి పరిశీలిస్తే...**

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం కలిసి మావోయిస్టులను అణచివేయాలన్న ప్రయత్నాలు చేశాయి. ఇప్పటికీ చేస్తూనే ఉన్నాయి. రకరకాల వ్యూహాలతో అన్నలను తుదముట్టించాలని చూస్తున్నాయి. కాని దండకారణ్యం కాపాడుతోంది. మావోయిస్టులకు పెట్టని కోటగా మారిన అడవి.. వారికి ఊపిరిలూదుతోంది. ఇక అన్నల పని అయిపోయింది అనుకున్నప్పుడల్లా.. పచ్చని అడవే.. ఎర్ర జెండాలకు కోటగా మారి.. ఆశ్రయమిచ్చి పోషిస్తోంది. నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు తలనొప్పిగా మారిన మావోయిస్టులకు ఈ దండకారణ్యం కోటగా మారింది. దీని చారిత్రక, భౌగోళిక, సామాజిక పరిస్థితులేంటో తెలుసుకుందాం..!

### చాపకింద నీరులా పాకిన మావోయిజం

జానపదాలు, సామాజిక సమస్యలతో కూడిన పాటలు విని.. ఉద్యమానికి ఆకర్షితులైన వారు ఎంతోమంది ఉన్నారు. అడవుల్లో అన్నలతో కలిసి ఉద్యమంలో పాల్గొని హీరోలుగా మారాలని ఉవ్విళ్లూరిన యువత ఉంది. మావో రచనలు.. సాయుధ పోరాటాలు, విప్లవ గీతాలు ఇలా ఎన్నో ఫ్యాక్టర్స్ ఒకప్పటి యువతను తమవైపు ఆకర్షితమయ్యేలా చేశాయి. అందుకే మావోయిజం చాపకింద నీరులా పాకింది. 1970 నుంచి 2000 సంవత్సరం వరకు ఉవ్వెత్తున ఎగసింది. పశ్చిమ బెంగాల్, ఒడిషా, ఉమ్మడి మధ్యప్రదేశ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను వణికించాయి. ఎంతలా అంటే.. నక్సలైట్లు హైదరాబాద్ వచ్చిమరీ గ్రేహౌండ్స్ను స్థాపించిన ఐపీఎస్ వ్యాస్ను అంతమొందించారు. అప్పుడు పీపుల్స్వార్లో ఉన్న గ్యాంగ్స్టర్ నయీం ఈ పనిచేసి హీరో అవ్వాలని చూశాడు. ఆతర్వాత జరిగిన పరిణామాల్లో పీపుల్స్ వార్ తుడిచిపెట్టుకు పోయింది. అది కాస్తా మావోయిస్టు పార్టీగా రూపాంతరం చెందింది.

### మావోయిస్టుల ఏరివేతకు ఎన్నో ప్రయత్నాలు

ఎన్నికలు నిర్వహించాలంటే అటు అధికారులకు, పోటీ చేయాలంటే ఇటు ప్రజలకు తలనొప్పిలా మారింది. ఇలాంటి అవాంతరాల వల్ల ప్రభుత్వాలు మావోయిస్టుల ఏరివేతకు ఎన్నో ప్రయత్నాలు చేశాయి. ఐదు రాష్ట్రాల్లో పాతుకుపోయి ఉగ్రరూపంలో ఉన్న ఉద్యమాన్ని అణచివేసేందుకు చిత్తశుద్ధితో ముందడుగు వేశాయి. 2004లో అప్పటి సీఎంగా వైఎస్సార్ పదవి చేపట్టిన తర్వాత.. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో మావోయిస్టులను అణచివేయడానికి మరిన్ని నిధులు రాబట్టగలిగారు. 2006లోనే 2వేల కోట్ల రూపాయలతో అత్యాధునిక ఆయుధాలు గ్రేహౌండ్స్కు ఇప్పించారు. అంతేకాదు ఆర్మీసాయం కూడా తీసుకునేందుకు అనుమతులు తెచ్చుకున్నారు. పలు ఆపరేషన్ల తర్వాత ఉమ్మడి ఏపీ నుంచి మావోయిస్టులు దాదాపు బోర్డర్ దాటి వెళ్లిపోయారు. కొన్ని ఏళ్ల ముందు ములుగు జిల్లాలో ఉన్న బొగత జలపాతం ప్రపంచానికి తెలుసా? అప్పట్లో ఈ జలపాతాన్ని కూడా మావోయిస్టులు డెన్గా వాడుకున్నారు. ఇప్పుడిప్పుడే జనాలు అక్కడకు వెళ్తున్నారు. అటు మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిశా ప్రభుత్వాలు కూడా మావోయిస్టులను అణచివేస్తూ వస్తుండడంతో వారి బోర్డర్స్ అన్నీ కుదించుకుపోయాయి. కాని ఆ ఒక్క ప్రాంతం మాత్రం పెట్టని కోటగా మారింది. అదే దండకారణ్యం.

### అండగా నిలిచిన గిరిజనులు

సెంట్రల్ ఇండియాలో ఉన్న దండకారణ్యం అంటే.. మావోయిస్టులకు పెట్టని కోట. తెలంగాణ బోర్డర్లో ఉన్న గోదావరి నది నుంచి.. ఒడిశాలో ఉన్న మహానది వరకు.. ఏపీ–ఒడిశా బోర్డర్లో ఉన్న కొరాపుట్ నుంచి మధ్యప్రదేశ్లోని చంద్రపూర్ వరకు విస్తరించి ఉంది. నిజానికి ఈ ప్రాంతం మొత్తం గిరిజన జాతుల వారు నివసిస్తుంటారు. లంబాడీ, కోయ, గోండు, చెంచు, శంతల, సౌర, భూమిహార్, కొండ రెడ్లు ఇలా 32 జాతులకు చెందిన గిరిజనులు ఉన్నారు. వీరికి అడవే ఆధారం. ఇక్కడే వారి జీవనపోరాటం. అడవిని వదిలి బయటకు వెళ్లే పరిస్థితి లేదు. అయితే కొన్ని దశాబ్దాల క్రితం ఈ అడవులను చేజిక్కించుకునేందుకు ఎంతోమంది ప్రయత్నాలు చేశారు. దండకారణ్యంలో దొరికే సంపద కోసం గిరిజనులను పారదోలేందుకు స్కెచ్లు గీశారు. కాని మావోయిస్టులకు వారికి అండగా నిలిచారు. నిజంగా అండగా నిలిచారన్నదాని కంటే.. క్విడ్ ప్రో కో లాంటి ఒప్పందం జరిగిందనే చెప్పాలి. తాము బతకాలంటే గిరిజనుల అండ కావాలి. అటు గిరిజనులదీ అదే పరిస్థితి. దీంతో మీరు మాకు సహకరించండి.. మేము మీకు సహకరిస్తాం అన్నట్లుగా మారింది దండకారణ్యంలో పరిస్థితి.

## అగ్రనేతలు హతం



ఛత్తీస్గఢ్–ఒడిశా సరిహద్దులో ఇటీవల భారీ ఎన్కౌంటర్ జరిగింది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబల గాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్రెడ్డి అలియాస్ చలపతితో పాటు కీలక నాయకులు మరణించారు. ఈ ఎన్కౌంటర్ లోనే మావోయిస్టు మరో అగ్ర నేత కూడా మృతిచెందినట్లు తాజాగా తెలిసింది. తెలంగాణకు చెందిన చంద్రహాస్ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మంగళవారం నాటి ఎన్కౌంటర్లో హైదరాబాద్లోని జవహర్నగర్ పరిధి యాప్రాల్ వాసి ప్రమోద్ అలియాస్ చంద్రహాస్ మరణించినట్లు పోలీసులు నిర్ధారించారు. ఒడిశాతో పాటు ఈస్ట్ జోనల్ బ్యూరో ఇన్ఛార్జ్గా ఉన్న అతడి తలపై రూ.20లక్షల రివార్డ్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎన్కౌంటర్లో మొత్తం 20 మందికి పైగా మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. వీరిలో 17 మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఛత్తీస్గఢ్ రాజధాని రాయ్పూర్కు తరలించారు. మిగతా మృతదేహాల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

### గిరిజనులు, మావోయిస్టులకు మధ్య క్విడ్ ప్రో కో

ఇక్కడ బొగ్గు, ఐరన్ ఓర్, మాంగనీస్, బాక్సైట్, రాగి, సీసం వంటి విలువైన ఖనిజ సంపద ఉంది. ఇక సారవంతమైన ప్రదేశాలు, నదులు, జలపాతాలు ఇలా అపారమైన ప్రకృతి సంపద కూడా ఉంది. వీటన్నింటికి కాపాడడానికి కాపరులుగా గిరిజనులు.. వారికి బాడీ గార్డులుగా మావోయిస్టులు నిలిచారు. పోలీసులు గ్రామాల్లోకి ప్రవేశించిన వారిని చిత్రహింసలు పెట్టినా మావోయిస్టుల గురించి ఒక్క ముక్క కూడా బయటకు చెప్పేవారు కాదు. అలా అని పోలీసుల ఆగడాలకు చెక్ పెడతూ అడవిలో అన్నలు వివిధ మార్గాల్లో వారిని నిలువరించేవారు. తుపాకులు, మెషీన్గన్లు, గ్రెనేడ్లు, ల్యాండ్మైన్లు, క్లేమోర్ మైన్లు, రాకెట్లాంచర్లు ఇలా ఎన్నో ఆయుధాలను సమకూర్చుకుని.. దండకారణ్యాన్ని ఏలుతూ వచ్చారు.

### చాకచక్యంగా తప్పించుకున్న అగ్రనేతలు

కొన్నేళ్ల క్రితం ఆంధ్రాఒరిస్సా బోర్డర్లో జరిగిన భారీ ఎన్కౌంటర్ తర్వాత అంతా అయిపోయిందనుకున్నారు. అగ్రనేతలంతా దొరికిపోయారనే భావించారు. కాని వారు స్పాట్ నుంచి చాకచక్యంగా తప్పించుకున్నారు. వారిలో మావోయిస్టు అగ్రనేతలు ఆర్కే, చలపతి, జగన్ ఉన్నారు. ఇలా పటిష్టమైన నెట్వర్క్ వల్లే వారు తప్పించుకోగలిగారు. గిరిజనులతో మమేకమై.. ఇన్ఫార్మర్లతో ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటూ ముందుకు వెళ్లారు మావోయిస్టులు.

### ఆయుధాల కోసం అండర్ గ్రౌండ్ టన్నెల్స్

వారు ఎక్కడ ఎలాంటి బాంబులు అమర్చారో తెలియని పరిస్థితి ఉండేది. ఎక్కడ కాలు పెడితే మైన్లు పేలతాయో అర్థంకాని స్థితిలో పోలీసులు ఉండేవారు. అంతేకాదు.. తమ డంప్ను పదిలంగా ఉంచడానికి ఎన్నో అండర్గ్రౌండ్ టన్నెల్స్ను ఏర్పాటు చేసుకున్నారు. భారీగా ఆయుధాలను స్వయంగా తయారు చేసుకున్నారు. గతంలో పోలీస్ స్టేషన్ల మీద పడి ఆయుధాలు దొంగిలించే మావోయిస్టులు.. ఆతర్వాత స్వయంగా తయారు చేసుకుని ఆయుధాగారాన్ని పెంపొందించుకున్నారు. అలా దండకారణ్యంలో అడుగు పెడితే ప్రాణాలపై ఆశలు వదిలేసుకోడమే అన్న పరిస్థితికి వచ్చారు పోలీసులు.

### ఆపరేషన్ కగార్ సక్సెస్

అయితే మోదీ ప్రభుత్వం నెట్వర్క్ను కట్ చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేసింది. చట్టాలను మార్చింది. ఉపా చట్టంలో ఎన్నో సవరణలు తీసుకొచ్చి ఒక్కొక్కరిని వేరుచేస్తూ.. ఇన్ఫార్మర్లను తెంచేస్తూ పోయింది. ఆతర్వాత ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులపై గ్రాండ్ స్కేల్లో ఎటాక్స్ చేపట్టింది. జిల్లా స్థాయిల్లో అధికారులను బలపర్చింది. కలెక్టర్లు, ఎస్పీలు, డీఎస్పీలు, సీఐ, ఎస్సైలతో సహా అందర్నీ మార్చేసింది. దీంతో గ్రౌండ్లో మరింత క్లియరెన్స్ దొరికింది. దూకుడుగా ఉండే అధికారులను నియమించడం వల్ల ఇన్స్టాంట్ ఎటాక్స్ చేయడానికి వీలుపడింది. ఇన్ఫార్మర్ వ్యవస్థను నాశనం చేయడమేకాదు.. తమ కోవర్టు వ్యవస్థను విస్తరించడం ద్వారా అన్నలకు ఎక్కడికక్కడ చెక్ పెడుతూపోయారు. 650 క్యాంపులతో నిఘావ్యవస్థ ఏర్పాటు చేసి 'ఆపరేషన్ కగార్'తో పైచేయి సాధిస్తూ వెళ్లారు. ఏడాది వ్యవధిలో 300 మంది మావోయిస్టులను అంతం చేశారు. దీని ద్వారా మిగిలిన వారికి తీవ్ర హెచ్చరికలు పంపుతున్నారు.

### ప్రత్యక్ష ఎన్కౌంటర్లలో అగ్రనేతల హతం

20 ఏళ్లుగా అబూజ్మఢ్ కేంద్రంగా ఏకఛత్రాధిపత్యంగా దండకారణ్యాన్ని కంచుకోటగా మలచుకున్న మావోయిస్టులు ఇప్పుడు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కేంద్ర కమిటీ సభ్యులు సైతం ప్రత్యక్ష ఎన్కౌంటర్లలో చనిపోతున్నారు. దండకారణ్యం, డీవీసీఎం కమిటీ సభ్యులదీ అదే పరిస్థితి. ఎండాకాలం వస్తే.. ఆకురాలిపోయి, బలగాల డ్రోన్ కెమెరాలకు చిక్కే ప్రమాదం.. టన్నెల్స్లోనూ ఉండలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఎక్కడ తలదాచుకోవాలో తెలియని దుస్థితి..! లొంగిపోయిన నక్సలైట్లను పోలీసులు డీఆర్జీ పేరుతో బలగాలుగా మారుస్తూ.. మావోయిస్టులపై ఆయుధాలుగా మలచుకుంటున్నారు. వారు ఇచ్చే సమాచారంతో.. అడవుల్లో వారినే ముందుకు నడుపుతూ నక్సల్స్పై 'ఆపరేషన్ కగార్' పేరుతో వేట సాగిస్తున్నారు. బస్తర్లోని 7 జిల్లాల్లో సుమారు 8 వేల మంది డీఆర్జీ బలగాలను నియమించారు. వీరితోపాటు.. సీఆర్పీఎఫ్, కోబ్రా బలగాలతో దండకారణ్యంలో 650కి పైగా బేస్ క్యాంపులను ఏర్పాటు చేశారు. మావోయిస్టుల కదలికలపై సమాచారం వచ్చిందే తడవుగా.. ఈ క్యాంపుల నుంచి బలగాలు కూంబింగ్కు వెళ్తుంటాయి. దీంతో ఇప్పుడు అబూజ్మఢ్ లాంటి నక్సల్స్ కంచుకోటల్లో బలగాలు పాగా వేస్తున్నాయి.

### ఏడాది కాలంగా 300మంది మృతి

ఇలా గత ఏడాది ఆరంభం నుంచి 42 ఎన్కౌంటర్లు జరగ్గా.. 300 మందికి పైగా మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో శంకర్రావు, సాగర్, నర్సింహారావు వంటి భారీ రివార్డులున్న నక్సలైట్లు కూడా ఉన్నారు. చలపతి ఇటీవలి ఎన్కౌంటర్లో చనిపోవడంతో మిగిలిన అగ్రనేతల్లో గుబులు మొదలైంది. మావోయిస్టు అగ్రనేత గణపతిపై రూ.2.52 కోట్ల రివార్డు ఉంది. మరో నేత కేశవరావు అలియాస్ బస్వరాజ్పై రూ.1.5 కోట్లు, గెరిల్లా యుద్ధ నిపుణుడు మాద్వి హిడ్మాపై రూ. కోటి రివార్డు ఉన్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి.

### బీటలు వారుతున్న మావోయిస్టుల కంచుకోట

మావోయిస్టుల కోట బీటలు వారుతోంది. ఇన్నాళ్లూ వారికి పెట్టనికోటగా ఉన్న ఛత్తీస్గఢ్లోని దండకారణ్యం.. క్రమంగా భద్రతా బలగాల అధీనంలోకి వస్తోంది. గత నాలుగు నెలల్లో ఈ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి వివిధ రూపాల్లో భారీ నష్టం వాటిల్లడమే ఇందుకు నిదర్శనం. నలువైపుల నుంచి చొచ్చుకొస్తున్న కేంద్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్ర భద్రతా బలగాలు మావోయిస్టులకు కంటి మీద కునుకులేకుండా చేస్తుండగా.. ఈ విపత్తు నుంచి బయటపడే మార్గాల అన్వేషణలో కేంద్ర కమిటీ తలమునకలైందని తెలుస్తోంది.

### టెక్నాలజీ ముందు నిలవలేకపోతున్న మావోయిస్టు పార్టీ

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ భద్రతా బలగాలు వరుసపెట్టి దాడులు చేస్తున్నాయి. 14 మందితో కూడిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఎక్కువ మంది వృద్ధాప్య సమస్యలతో సతమతం అవుతున్నారు. భద్రతా బలగాలు ఇలానే చొచ్చుకు వస్తే.. కేంద్ర కమిటీ సభ్యులను తరలించడానికి సురక్షిత స్థావరాల కోసం మావోయిస్టులు వెదుకుతున్నట్లు తెలుస్తోంది. భద్రతా బలగాల సాంకేతిక పరిజ్ఞానం ముందు మావోయిస్టు పార్టీ తట్టుకొని నిలబడగలరా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. శాంతి చర్చలు జరపాల్సిన చోట.. మారణహోమం చేయడం తగదన్న వాదనలు కూడా వస్తున్నాయి. బలగాలు వాడే సాంకేతిక పరిజ్ఞానం ఎలా ఉందంటే.. ఇటీవల ఎన్కౌంటర్లో మరణించిన చలపతి కథే ఇందుకు నిదర్శనం. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కావడంతో, చలపతికి రక్షణగా ఎప్పుడూ ఎనిమిది నుంచి 10 మంది సెక్యూరిటీ ఉండేది. చాలాసార్లు ఈయన పోలీసుల దాడి నుంచి తప్పించుకున్నాడు. కానీ ఈసారి మాత్రం పక్కా సమాచారంతో భద్రతా బలగాలు మావోయిస్టులను చుట్టుముట్టి కాల్పులకు దిగడంతో చలపతి చనిపోయాడు. ఈ ఎన్కౌంటర్కు ఒక సెల్ఫీ కారణమైంది. తన భార్య అరుణతో గతంలో సెల్ఫీ దిగారు చలపతి. 2016 మేలో జరిగిన ఓ ఎన్కౌంటర్ తర్వాత ఒక ఫోన్ పోలీసులకు దొరికింది. టెక్నాలజీ సాయంతో సెల్ఫీ దిగిన లొకేషన్ను డీకోడ్ చేశారు. ఫోన్లో దొరికిన ఇన్ఫర్మేషన్తోపాటు.. ఫొటో దిగిన సమాచారం కూడా ఇందుకు తోడ్పడడంతో చలపతి అడ్డంగా దొరికిపోయారు.

### అంపశయ్యపై మావోయిజం

నిజానికి దండకారణ్యం మావోయిస్టులకు ఎన్నో ఇచ్చింది. ఆ అడవుల్లో వారికి తెలిసినన్ని దారులు ఎవరికీ తెలియవు. కాని బలగాలు అంతకు పై ఎత్తులు వేసి.. మావోయిస్టులను చుట్టుముట్టారు. ఇక వారికి చరమగీతం పాడడమే తరువాయి అంటోంది కేంద్రం. అంపశయ్యపై మావోయిజం ఉందని.. వచ్చే ఏడాది మార్చ్ కల్లా ఈ దేశంలో మావోయిస్టు అనేవాడే ఉండడంటోంది. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయి ప్రజాసంఘాలు. మావోయిజం చచ్చిపోయింది అనుకున్నప్పుడల్లా ఫీనిక్స్ పక్షిలా తిరిగి ఎగరడాన్ని చూస్తూనే ఉన్నాం. ఈసారి కూడా అలానే జరుగుతుందా? లేక కేంద్రం పూర్తిగా ఉక్కుపాదం మోపుతుందా? అన్నదీ వేచి చూడాలి..!

**బి వి రమణ, 94407 40015**

## ప్రజాసమస్యలు తీర్చేందుకు రక్తపాతం



నక్సలిజం అయినా.. మావోయిజం అయినా.. ఒకటే పంథా.. ప్రజాసమస్యలు తీర్చేందుకు రక్తపాతాన్ని సృష్టించారు. నాయకులను చంపారు, భూసాములు, ఆసాములను అంతమొందించారు, పోలీసులను మట్టుబెట్టారు. ఐఏఎస్, ఐపీఎస్లను సైతం ప్రాణాలు తీసే వరకు వదల్లేదు. ఇది ప్రజా ఉద్యమమా? తీవ్రవాదమా అన్నట్లుగా తయారైంది పరిస్థితి. కొందరు ప్రజలు కోసం పోరాడితే.. ఇంకొందరు తుపాకీ మీద మోజుతో అడవుల్లోకి వెళ్లారు. ఒకానొక సమయంలో మావోయిజం ప్రజలనే

## ఆపరేషన్ సమాధాన్



20 ఏళ్లుగా అబూజ్మఢ్ అడవులను ఏలుతూ వచ్చారు మావోయిస్టులు. మారణహోమాలను సృష్టించారు. పోలీసులు, జవాన్ల ప్రాణాలను తీశారు. గతంలో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేతకు ఒకడుగు ముందుకు వేస్తే.. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రెండడుగులు ముందుకేసింది. దశాబ్దాల క్రితం సల్వాజుడుం ఫెయిల్యూర్ మోడల్గా మారడంతో.. కేంద్రం మరో ఎత్తు వేసింది. ఆపరేషన్ సమాధాన్తో ముందుకొచ్చింది. రాజ్నాథ్ సింగ్ హోంమంత్రిగా ఉన్నపుడు ఈ సమాధాన్ను లాంచ్ చేశారు. కాని మావోయిజాన్ని అంతమొందించలేకపోయారు. దీనికి కారణం మావోయిస్టులకు ఉన్న బలమైన నెట్వర్క్. దండకారణ్యంలో చీమ చిటుక్కుమన్నా వారికి తెలిసిపోతుంది. ఎక్కడ పోలీసుల అలికిడి ఉందో.. ఎటువైపు వెళ్తే సేఫ్గా బయటపడగలమో అణువణువూ వారికి తెలుసు.

అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్..

# శ్రీలంకను చిత్తు చేసిన భారత్



కౌలాలంపూర్: అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం జరిగిన మ్యాచ్లో శ్రీలంకను భారత్ 60 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి టోర్నీలో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (49బీ 44 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకుంది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక.. భారత బౌలర్ల ధాటికి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 58 పరుగులకే పరిమితమైంది. లంక టాప్-5 బ్యాటర్లలో ఒక్కరూ రెండంకెల స్కోరు చేయలేదు. ఆరో స్థానంలో వచ్చిన రష్మిక సెవ్వంది (15) టాప్ స్కోరర్. టీమ్ఇండియా బౌలర్లలో షబ్నమ్ 2, జోషిత 2, పరుణికా సిసోధియా 2, ఆయుషి శుక్లా, వైష్ణవి శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు.భారత బ్యాటర్లలో ఓపెనర్ త్రిష మినహా ఎవరూ పెద్ద స్కోర్లు చేయలేదు. కెప్టెన్ నిక్కి ప్రసాద్ (11), మిథిలా వినోద్ (16), జోషిత (14) రన్స్ చేశారు. కమలిని (5), భవికా (7), ఆయుషి (5) నిరాశపర్చారు. లంక బౌలర్లలో ప్రముది, ఏసేని తలగునె, లిమాన్స తిలకరత్న రెండేసి వికెట్లు పడగొట్టగా.. రష్మిక, చామోడి ప్రభోద, మనుడి నానయక్కర ఒక్కో వికెట్ తీశారు.

# వీడు ఎవడండీ బాబు..!

## రెండు కుర్చీలు వేసుకోనిదే అందడం లేదు





అంతర్జాతీయ క్రికెట్ లో నైపుణ్యం ఉన్న ఆటగాళ్లను ఎంతోమందిని చూశాం. దిగ్గజ ఆటగాళ్ల నుండి మొదలుకొని.. సాధారణ ఆటగాళ్ల వరకు ఎంతోమంది ఆట తీరును చూశాం. ఇప్పటికీ చూస్తూనే ఉన్నాం. కొంతమంది బ్యాటింగ్, బౌలింగ్, ఆల్ రౌండ్ ప్రదర్శన.. ఇలా ఏదో ఒకదాంట్లో తమ మెలకువలను చూపిస్తూ తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంటారు. సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, బ్రియాన్ లారా, బ్రాడ్ మాన్ ఇదే కోవలోకి వస్తారు. కానీ కొంతమంది మాత్రం వారి ఆట తీరుతో కాకుండా రూపురేఖలతో ఆకట్టుకుంటారు. తాజాగా ఇలాంటి ఘటనకు సంబంధించిన ఫోటో మరోసారి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బుధవారం రోజు సౌత్ ఆఫ్రికా టి-20 లీగ్ (%బా% 20) సందర్భంగా 17వ మ్యాచ్ సన్రైజర్స్ ఈస్టర్ కేప్ %-% ప్రిటోరియా క్యాపిటల్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో సన్రైజర్స్ ఏడు వికెట్లను కోల్పోయి 149 పరుగులు చేసింది.సన్రైజర్స్ బ్యాటర్లలో మార్క్రమ్ 55 బంతులలో 68 పరుగులతో రాణించాడు. అనంతరం 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రిటోరియా క్యాపిటల్స్ 16.3 ఓవర్లలోనే 10 వికెట్లను కోల్పోయి కేవలం 97 పరుగులు మాత్రమే చేసింది. దీంతో సన్రైజర్స్ 52 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ లో అటు బౌలింగ్, ఇటు బ్యాట్ తో కూడా రాణించాడు మార్కో జాన్సన్. 20 బంతుల్లో 24 పరుగులు చేసి బ్యాటింగ్ లో, కేవలం 13 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టి బౌలింగ్ లోను రాణించాడు. అయితే మ్యాచ్ సందర్భంగా సౌత్ ఆఫ్రికా పేస్ బౌలర్ మార్కో జాన్సన్ ని ఇంటర్వ్యూ చేశారు కామెంటేటర్లు. అతడిని ఇంటర్వ్యూ చేసే క్రమంలో కామెంటేటర్లు అతడికి ఇరువైపులా కుర్చీలు వేసుకుని వాటిపై నిలబడి ఇంటర్వ్యూ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ ఇంటర్వ్యూ కు సంబంధించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మార్కో జాన్సన్ హైట్ అక్షరాల 6.9 అడుగులు. జట్టులో మిగతా సభ్యులంతా అతడి ముందు చిన్నపిల్లల్లా కనిపిస్తారు. గతంలో సౌత్ ఆఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా - మార్కో జాన్సన్ పక్క పక్కన నిల్చున్న ఫోటో కూడా వైరల్ గా మారిన విషయం తెలిసిందే. ఇప్పుడు కామెంటేటర్లతో జాన్సన్ ఫోటో వైరల్ గా మారింది. తన కెరీర్ లో 17 టెస్ట్ మ్యాచ్ లు ఆడిన మార్కో.. 30 ఇన్నింగ్స్ లలో 21.76 సగటుతో 73 వికెట్లు పడగొట్టాడు. అలాగే 26 వన్డేలలో 32.00 తో 41 వికెట్లు, 17 టీ-20 లలో 31.62 సగటుతో 16 వికెట్లు పడగొట్టాడు. అలాగే టెస్టుల్లో 506 పరుగులు, వన్డేల్లో 461 పరుగులు, టి-20ల్లో 166 పరుగులు చేశాడు.

# పాకిస్థాన్‌కు తాకిన 'పుష్ప' మేనియా

## అక్కడ కూడా 'తగ్గేదేలే' సెలబ్రేషన్నే!




ప్రస్తుతం దేశవ్యాప్తంగా 'పుష్ప 2' మేనియా నడుస్తోంది. సినిమాలో 'తగ్గేదేలే' మేనరిజానికి దేశవ్యాప్తంగా ఫుల్ క్రేజ్ వచ్చింది. తాజాగా బార్డర్లు దాటి పాకిస్థాన్కు పుష్ప మేనియా పాకింది. వికెట్ తీసిన అనంతరం 'తగ్గేదేలే' అంటూ మేనరిజం ప్రదర్శిస్తూ పాక్ ఆటగాడు మహ్మద్ ఆమిర్ సంబరాలు చేసుకున్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఈ మేనరిజాన్ని సినీ సెలబ్రిటీలే కాకుండా టీమ్ఇండియా క్రికెటర్లు సైతం మైదానంలో ప్రదర్శించారు. గతంలో రవీంద్ర జడేజా, డేవిడ్ వార్నర్, రీసెంట్గా ఆసీస్ పర్యటనలో నితీశ్ కుమార్ రెడ్డి సైతం 'తగ్గేదేలే' మేనరిజం ప్రదర్శించారు. తాజాగా ఈ మేనరిజం ఇంటర్నేషనల్ బార్డర్ దాటేసింది. ఇంటర్నేషనల్ టీ20 లీగ్లో వికెట్ పడగొట్టిన అనంతరం పాకిస్థాన్ పేసర్ మహ్మద్ ఆమిర్ తన సంతోషాన్ని తగ్గేదేలే మేనరిజంలో సెలబ్రేట్ చేసుకున్నాడు.

**డెసర్ట్ వైపర్స్ x షార్జా మ్యాచ్ :** ఇంటర్నేషల్ లీగ్ టీ20లో భాగంగా జనవరి 22న దుబాయ్ వేదికగా డెసర్ట్ వైపర్స్ వర్సెస్ షార్జా వారియర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. డెసర్ట్ వైపర్స్ కెప్టెన్ లాకీ ఫెర్గూసన్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో మొదటి ఓవర్ ను మహ్మద్ ఆమిర్ వేశాడు. తొలి ఓవర్లో రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో వికెట్ తీసిన ఆనందంలో తగ్గేదేలే మేనరిజాన్ని ప్రదర్శిస్తూ సంబరాలు చేసుకున్నాడు ఆమిర్ . ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. దీంతో పుష్ప మేనియా పాకిస్థాన్కు కూడా చేరిందని అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన షార్జా వారియర్స్ 19.1 ఓవర్లలో 91 పరుగులకు ఆలౌటైంది. ఆ జట్టు బ్యాటరల్లో జేసన్ రాయ్ (30 పరుగులు) మినహా ఎవరూ రాణించలేదు. డెసర్ట్ వైపర్స్ బౌలర్లలో మహ్మద్ అమీర్ 4, హసరంగ 3, సామ్ కర్రన్ 2 వికెట్లు పడగొట్టారు.

**లక్ష్యాన్ని ఊదేసిన ఓపెనర్లు :** 92 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన డెసర్ట్ వైపర్స్ వికెట్ నష్టపోకుండా లక్ష్యాన్ని ఊదేసింది. ఫకర్ జమాన్(71లి పరుగులు), అలెక్స్ హేల్స్ (23లి పరుగులు) రాణించడంతో 10 వికెట్ల తేడాతో డెసర్ట్ వైపర్స్ జట్టు గెలుపొందింది. కాగా, ఈ మ్యాచ్లో నాలుగు వికెట్లు తీసిని అమీర్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

# క్రిస్ మార్టిన్‌ను కలిసిన సచిన్..!



'కోల్డ్లే' సింగర్ క్రిస్ మార్టిన్ను భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్ కలిశారు. లిటిల్ మాస్టర్ స్థాపించిన ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవానికి మార్టిన్ హాజరయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోలను సచిన్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.

క్రిస్ మార్టిన్ భారత్లో వరుసగా కాన్సర్టు నిర్వహిస్తున్నారు. ఇటీవల ముంబయిలో ఒకటి జరిగింది. జనవరి 25, 26 తేదీల్లో గుజరాత్లోని నరేంద్ర మోదీ స్టేడియంలో షో చేయనున్నారు. భారత్లోనే ఉన్న ఆయన.. తాజాగా 'సచిన్ తెండూల్కర్ ఫౌండేషన్' వార్షికోత్సవానికి హాజరయ్యారు. సతీమణి అంజలి, కుమార్తె సారాతో పాటు సచిన్ ఆయనను కలిశారు. ఆ ఫొటోలను క్రికెట్ దిగ్గజం అభిమానులతో పంచుకోవడంతో పాటు.. ఐదేళ్లలో తమ ఫౌండేషన్ సాధించిన విజయాలను వివరించారు.

"క్రీడలు, ఆరోగ్యం, విద్యను చిన్నారులకు అందించిన మా ఫౌండేషన్ ఐదేళ్లు పూర్తి చేసుకుంది. ఇది ప్రారంభమే అయినప్పటికీ పురోగతి పట్ల గర్వంగా ఉంది. భాగస్వాముల దార్శనికతతోనే ఇదంతా సాధ్యపడింది" అని సచిన్ పోస్టులో పేర్కొన్నారు.

# పాకిస్తాన్ జెర్సీ ధరించేందుకు టీమిండియా ఓకే

- ధృవీకరించిన బిసిసిఐ
- చాంపియన్స్ ట్రోఫీ-2025లో జెర్సీపై వస్తున్నవన్నీ పుకార్లే
- నిబంధనలను పూర్తిగా పాటిస్తున్నామని ఐసీసీ ప్రకటన




ఐసీసీ నిబంధనల ప్రకారం, ఆతిథ్య దేశం పేరు అన్ని జట్ల ఆటగాళ్ల జెర్సీలపై ముద్రించి ఉంటుంది. అయితే పాకిస్తాన్ పేరు తమ జెర్సీపై ఉండకూడదని ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసిందనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

ఈ పుకార్లను బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఖండిస్తూ, "మేము ఐసీసీ నియమావళిని పూర్తిగా పాటిస్తున్నాం. చాంపియన్స్ ట్రోఫీ కోసం ఐసీసీ రూపొందించిన డ్రెస్ కోడ్ మరియు లోగో నియమాలను పాటిస్తాం. ఇలాంటి నిరాధార వార్తలు ఎందుకు వస్తున్నాయో అర్థం కావడం లేదు," అన్నారు.

**దుబాయ్లో టీమిండియా మ్యాచ్లు**

ఫిబ్రవరి 19న పాకిస్తాన్లో ప్రారంభమవుతున్న చాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియా పాకిస్తాన్కు వెళ్లకపోవడానికి భద్రతా కారణాలు ప్రధానం. దీంతో ఐసీసీ అనుమతితో దుబాయ్ను తటస్థ వేదికగా బీసీసీఐ ఎంపిక చేసుకుంది. ఈ క్రమంలో పాకిస్తాన్తో పాటు దుబాయ్ కూడా ఈ మెగా టోర్నీకి ఆతిథ్య దేశంగా మారింది.టీమిండియా తమ తొలి మ్యాచ్ను ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్తో ఆడనుంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని 15 మంది సభ్యుల జట్టును బీసీసీఐ ఇప్పటికే ప్రకటించింది.

**భారత్-పాక్ కీలక మ్యాచ్**

ఫిబ్రవరి 23న దుబాయ్లో భారత్-పాక్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్పై క్రికెట్ ప్రేమికుల్లో భారీ ఆసక్తి నెలకొంది.

**ఫిబ్రవరి 5లోగా మైదానాలు సిద్ధం: పీసీబీ**

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చాంపియన్స్ ట్రోఫీ కోసం కరాచీ, లాహోర్ స్టేడియాలను ఆధునికంగా తీర్చిదిద్దుతోంది. ఎల్ఈడీ ఫ్లడ్లైట్లు, డిజిటల్ స్కోరు బోర్డులు, అధునాతన సౌకర్యాలతో స్టేడియాలను ముస్తాబు చేస్తోంది. ఫిబ్రవరి 5 నాటికి అన్ని పనులు పూర్తవుతాయని పీసీబీ తెలిపింది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య ముక్కోణపు సిరీస్ ఈ స్టేడియాల్లో నిర్వహించనున్నారు.

**భారత ఆడబోయే మ్యాచ్లు**

దుబాయ్ వేదికగా భారత్ తమ గ్రూప్ దశలో బంగ్లాదేశ్ (ఫిబ్రవరి 20), పాకిస్తాన్ (ఫిబ్రవరి 23), న్యూజిలాండ్ (మార్చి 2)లతో తలపడనుంది. సెమీఫైనల్ లేదా ఫైనల్కు అర్హత సాధిస్తే, ఆ మ్యాచ్లు కూడా దుబాయ్లోనే జరుగుతాయి.

# రంజీలో తుస్సుమన్న టీమిండియా దిగ్గజాలు

## 10 పరుగులు చేయలేక చేతులెత్తేసిన స్టార్ ప్లేయర్లు



రోహిత్ శర్మ, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్.. వీళ్లంతా టీమిండియాలో స్టార్ ప్లేయర్లు. భారత జట్టులో అందరూ బ్యాటింగ్లో సూపర్స్టార్లే. కానీ, భారత క్రికెట్లోని ఈ స్టార్లందరూ రంజీ ట్రోఫీలో ఘోరంగా విఫలమయ్యారు. చాలా కాలం తర్వాత రంజీ ట్రోఫీలో ఆడేందుకు వచ్చిన ఈ ఆటగాళ్లందరూ తమ తమ సొంత జట్లకు ప్రదర్శన చేయడంలో విఫలమయ్యారు. జనవరి 23 నుంచి రంజీ ట్రోఫీ రెండో అర్ధభాగం ప్రారంభం కాగా, దానితో పాటు దేశవాళీ క్రికెట్లో కూడా ఈ ఆటగాళ్ల ప్రదర్శన కనిపించింది. అయితే, వీళ్ల తొలి ఇన్నింగ్స్ ఆశించిన స్థాయిలో లేదు.

**10 పరుగులు కూడా చేయలేక విఫలం..**

ముంబై తరపున రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడేందుకు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ వచ్చారు. రిషబ్ పంత్ ఢిల్లీ జట్టులో సభ్యుడు. కాగా, శుభ్మన్ గిల్ పంజాబ్ జట్టుతో రంజీ మ్యాచ్ ఆడుతున్నారు. అయితే, వీరంతా మ్యాచ్ తొలి ఇన్నింగ్స్లో 10 పరుగులు కూడా చేయలేకపోయారు. అంటే వీరంతా రెండంకెల స్కోరును కూడా తాకలేక పెవిలియన్ బాట పట్టారు.

**శుభమన్ గిల్ 4 పరుగులు..**

పంజాబ్ తరపున రంజీ ఆడేందుకు వచ్చిన శుభ్మన్ గిల్ ఈ జట్టుకు కెప్టెన్గా కూడా వ్యవహరించాడు. కర్ణాటకపై జట్టుకు శుభారంభం అందించాల్సిన బాధ్యత అతనిపై ఉంది. కానీ, అలా చేయడంలో విఫలమయ్యాడు. 10 పరుగులు కూడా రాలేదు. 8 బంతులు ఎదుర్కొన్న అతను 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

**1 పరుగు కంటే ఎక్కువ స్కోరు చేయలేకపోయిర పంత్..**

రిషబ్ పంత్ పరిస్థితి గిల్ కంటే దారుణంగా ఉంది. ఢిల్లీ తరపున వికెట్ కీపర్ బ్యాట్స్మెన్గా ఆడిన పంత్ సౌరాష్ట్రపై ఘోరంగా విఫలమయ్యాడు. మ్యాచ్ తొలి ఇన్నింగ్స్లో అతను 10 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ ఇందులో 10 పరుగులు చేయలేకపోయాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్మెన్ పంత్ 1 పరుగు మాత్రమే చేసి పెవిలియన్కు చేరుకున్నాడు.

**రోహిత్ - యశస్విల జోడీ విఫలం..**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ కలిసి టెస్టు క్రికెట్లో టీమిండియాకు ఓపెనింగ్ ఇచ్చారు. కానీ, ప్రస్తుతం వీరిద్దరూ టెస్టు క్రికెట్లో భారత్కు పెద్ద భాగస్వామ్యాలు నెలకొల్పడంలో విఫలమయ్యారు. అదే విధంగా జమ్మూకశ్మీర్తో జరిగిన రంజీ మ్యాచ్లో తొలి ఇన్నింగ్స్లో విఫలమయ్యాడు. వీరిద్దరూ కలిసి ముంబైకి కేవలం 6 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని అందించారు. ఏ ఒక్క బ్యాట్స్మెన్ కూడా భారీ ఇన్నింగ్స్ ఆడలేదు. యశస్వి జైస్వాల్ 8 బంతులు ఎదుర్కొని 4 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ 19 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ, అతను కూడా 10 పరుగుల మార్కును దాటలేకపోయాడు. రోహిత్ కేవలం 3 పరుగులు మాత్రమే చేశాడు.

**శ్రేయాస్ అయ్యర్ కూడా 11 పరుగులకు మించి ముందుకు సాగలే..**

టీమిండియా మరో స్టార్ ఆటగాడు శ్రేయాస్ అయ్యర్ కూడా ముంబై నుంచి ఆడుతున్నాడు. అయితే, తొలి ఇన్నింగ్స్లో అతను ప్రత్యేక ప్రదర్శన ఏమీ చేయలేదు. 10 పరుగుల పరిమితిని దాటినందున శ్రేయాస్ మిగతా వారి కంటే భిన్నంగా ఉన్నాడు. 11 పరుగుల వద్ద శ్రేయాస్ అయ్యర్ ఔటయ్యాడు.



# ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే చిత్రం 'డాకుమహారాజ్'

వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి 'డాకు మహారాజ్' చిత్రంతో మరో భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో 'డాకు మహారాజ్'ను నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు పోషించారు. 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తూ సంచలన వసూళు సాధిస్తున్న ఈ సినిమా బాలకృష్ణ కెరీర్ లోనే అతి పెద్ద విజయంగా నిలిచింది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం అనంతపురములో అభిమానుల సమక్షంలో డాకు మహారాజ్ విజయోత్సవ వేడుకను వైభవంగా నిర్వహించిన చిత్ర బృందం, ఇంతటి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ వేడుకలో బాలకృష్ణ స్వయంగా "గణ గణ గణ ఆంధ్ర తెలంగాణ" పాటను పాడి అభిమానుల్లో ఉత్సాహం నింపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయోత్సవ వేడుకలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, "దేశానికి ఒక రాష్ట్రపతిని ఇచ్చింది రాయలసీమ. అభివక్త ఆంధ్రప్రదేశ్ కి ఆరుగురు ముఖ్య మంత్రులను ఇచ్చింది రాయలసీమ. తెలుగుజాతి కోసం పిడికిలి బిగించిన ఒక మహనీయుడిని గుండెల్లో పెట్టుకుంది రాయలసీమ. ఇది రాయలసీమ కాదు రాయల్ సీమ. డాకు మహారాజ్ చిత్రానికి ఇంతటి విజయాన్ని అందించిన అభిమానులకు, ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రతి సినిమాకి ఏదో కొత్తగా చూపించాలనే ఉద్దేశంతో ఎంతో రీసెర్చ్ చేస్తుంటాము. డాకు మహారాజ్ కోసం కూడా ఎంతో రీసెర్చ్ చేశాము. ఆదిత్య 369 లో నేను పోషించిన కృష్ణదేవరాయ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. అలాంటి గుర్తుండిపోయే పాత్రలు చేయాలనే ఆలోచన నుంచి డాకు మహారాజ్ పాత్ర పుట్టింది. కోవిడ్ సమయంలో సాహసించి అఖండ సినిమాను విడుదల చేశాము. ఆ సినిమా అఖండ విజయం సాధించింది. ఆ తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, ఇప్పుడు డాకు మహారాజ్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చాను. ఈ సినిమాలు అభిమానులకు నచ్చడమే కాకుండా.. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు అందరూ సంతోషంగా ఉండేలా చేశాయి. నా తండ్రి, గురువు, దైవం నందమూరి తారక రామారావు గారు నాకు అభిమానుల రూపంలో ఇంతటి కుటుంబాన్ని ఇచ్చారు. ఆయన బిడ్డగా పుట్టడం నా జన్మజన్మల పుణ్యఫలం. నేను సినిమా కలెక్షన్స్ గురించి పట్టించుకోను. నా అభిమానులే నా ప్రచార కర్తలు. వాళ్లకు తెలుసు.. నా రికార్డులన్నీ ఒరిజినల్ అని, నా కలెక్షన్స్ అన్నీ ఒరిజినల్ అని, నా అవార్డ్స్ అన్నీ ఒరిజినల్ అని, నా రివార్డ్స్ అన్నీ ఒరిజినల్ అని. దర్శకుడు బాబీ ఎంతో ప్రతిభావంతుడు. నటీనటుల నుంచి హావభావాలు చక్కగా రాబట్టుకోగలిగాడు. థమన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సంగీతం హిట్ అయితే సగం సినిమా హిట్ అయినట్టే. ఎంతో బాధ్యతగా అద్భుతమైన సంగీతం అందించాడు. మా కెమెరామ్యాన్ విజయ్ కార్తీక్ గారి విజువల్స్ హాలీవుడ్ స్థాయిలో ఉన్నాయి. యుగంధర్ గారి వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉంది. రచయితలు మోహన్ కృష్ణ గారు, చక్రి, నందు, భాను కలిసి సన్నివేశాలు, సంభాషణలు గొప్పగా రాశారు. డ్యాన్స్ మాస్టర్ శేఖర్ మాస్టర్ దబిడి దబిడి సాంగ్ అదరగొట్టారు. అఖండ నుంచి నాది, ప్రగ్యా జైస్వాల్ ప్రయాణం మొదలైంది. అందం, నటన కలబోసుకున్న నటి ప్రగ్యా. ఇక శ్రద్ధా శ్రీనాథ్ యాక్టింగ్ లో ఫైర్ బ్రాండ్. గీత రచయితలు అనంత్ శ్రీరామ్ గారు, కాసర్ల శ్యామ్ గారు అద్భుతమైన సాహిత్యం అందించారు.

# ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే 'లైలా'

మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. ఈ రోజు మేకర్స్ సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీని లాంచ్ చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్ అప్ బీట్ మోడ్రన్ స్టయిల్ బ్లెండ్ తో ఆకట్టుకుంది. ఈ పాటని ఆదిత్య ఆర్కే , ఎంఎం మానసి ఎనర్జిటిక్ వోకల్స్ ఆలపించారు. పూర్ణాచారి అందించిన సాహిత్యం లీడ్ పెయిర్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేసింది. యూత్ ఫుల్ ఎనర్జీతో సాంగ్ వైరల్ గా మారింది. విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మల కెమిస్ట్రీ అదిరిపోయింది. బీచ్ బ్యాక్ డ్రాప్ పాట వైబ్‌ను మరింతగా పెంచుతోంది. ఆకాంక్ష శర్మ తన చార్మ్ తో సన్నివేశానికి అదనపు గ్లామర్‌ను తెస్తుంది, విశ్వక్సేన్ చరిస్మాటిక్ గా కనిపించాడు. ఫుట్ ట్యాపింగ్ నెంబర్ ఇచ్చుకుందాం బేబీ మ్యూజిక్, విజువల్స్ రెండింటిలోనూ కట్టిపడేసింది. ఫస్ట్ సింగిల్ సోను మోడల్ లాగానే, ఇచ్చుకుందాం బేబీ కూడా సూపర్ హిట్ అవుతుంది. ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే వాసుదేవ మూర్తి రాశారు, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. లైలా ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదల కానుంది. సాంగ్ లాంచింగ్ ఈవెంట్ లో మాస్ కా దాస్ విశ్వక్సేన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్తే. యాక్టర్ గా నా విష్ లో వున్న సినిమా 'లైలా'. ఇలాంటి కథ క్యారెక్టర్ చేయాలని ఎప్పటినుంచో వుండే. డైరెక్టర్ రామ్ నారాయణ్ కథ చెప్పగానే నేను చేస్తానని చెప్పాను. ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన సాహు అన్న థాంక్ యూ. ఫిబ్రవరి 14న వస్తున్నాం. వాలెంటైన్స్ డే కి సింగిల్స్ తమకు ఎవరూ లేరని బాధపడుతుంటారు. ఈ వాలెంటైన్స్ డే కి మీకు లైలా వుంది. అమ్మాయిలు సింగిల్ అని అనుకుంటే మీకు సోను మోడల్ వున్నాడు.(నవ్వుతూ) నా కెరీర్ లో యాక్షన్ టచ్ తో అవుట్ అండ్ అవుట్ కామెడీ ఫిల్మ్ ఇదే. న్యూ ఏజ్ ఫిలిం. మీరంతా ఎంజాయ్ చేస్తారు. ఫిబ్రవరి 14కి కలుద్దాం. అప్పటివరకూ ఇచ్చుకుందాం బేబీని ఎంజాయ్ చేయండి. ఇది అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఫిల్మ్. చాలా క్లీన్ ఫిల్మ్ తీశాం. లైలా మీకు నచ్చుతుంది. లైలా కోసం రెడీ అవ్వడానికి రెండేసి గంటలు పట్టేది. నిజంగా అమ్మాయిలకు హ్యాట్సప్ చెప్పాలి.



# అనిల్‌రావిపూడి 'హలోబ్రదర్'

యంగ్ డైరెక్టర్ అనీల్ రావిపూడి వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ వైఫల్యమే ఎదురవ్వలేదు. ఇటీవలే రిలీజ్ అయిన 'సంక్రాంతికి వస్తున్నాం'తో మరో బ్లాక్ బస్టర్ నమోదు చేసాడు. ఇది అనీల్ కెరీర్ లో భారీ వసూళ్ల చిత్రంగా నిలిచింది. ఇప్పటికే 200 కోట్లకుపై వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. డైరెక్టర్ గా సీనియర్ హీరోలు బాలకృష్ణ, వెంకటేష్ లను డైరెక్ట్ చేసారు. ఇక సీరియర్ హీరోల్లో బ్యాలెన్స్ ఉంది మెగాస్టార్



చిరంజీవి- కింగ్ నాగార్జునే మాత్రమే. చిరంజీవితో కూడా ప్రాజెక్ట్ ఒకే అయినట్లు తెలుస్తోంది. ఆ సినిమా ఇదే ఏడాది పట్టాలెక్కుతుంది. దీంతో నాగార్జునతో సినిమా ఎప్పుడు ఉంటుందనే సందేహాలు ఇప్పటికే వ్యక్తమయ్యాయి. సీనియర్లు ముగ్గురితోనూ పనిచేసి కింగ్ ని వదిలేస్తారా? అన్న సందేహం వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో నాగార్జునతో అనీల్ ఏకంగా హలో బ్రదర్ లాంటి సినిమానే ప్లాన్ చేస్తున్నట్లు తాజాగా అనీల్ రివీల్ చేసాడు. కింగ్ తో చేస్తే అలాంటి సినిమా చేయాలని ఉందని మనసులో మాటను బయట పెట్టాడు. నాలుగు మూల స్థంబాలు లాంటి కథానాయకులతో సినిమాలు చేసానని ఓ రికార్డు ఉంటుంది కాబట్టి ఏ హీరోని వదలను అని అన్నారు. నాగార్జునతో హలో బ్రదర్ సినిమా అనగానే అక్కినేని అభిమానుల్లో ఒక్కసారిగా జోష్ తో నిండిపోయింది. నాగార్జున కెరీర్ లో హలో బ్రదర్ ఓ ఐకానిక్ చిత్రం. ఈ వీవీ సత్యనారాయణ తెరకెక్కించిన ఈ చిత్రంలో నాగార్జున ద్విపాత్రాభినయంలో అలరించారు. రాజ్ కోటి సంగీతం అందించి మ్యూజికల్ హిట్ గాను నిలిపారు. అనీల్ రావిపూడి ప్రకటన బట్టి హలో బ్రదర్‌కి సీక్వెల్ చేసినా బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అనీల్ ఎంత బలమైన కథలు రాసినా అందులో తన మార్క్ హిలేరియస్ కామెడీ ఉంటుంది. హలో బ్రదర్‌కి అలాంటి టచ్ ఇచ్చి తనదైన మార్క్ ట్రీట్ మెంట్ ఇచ్చాడంటే? తిరుగుండదు.

# స్ట్రీమింగ్ అవుతున్న వేదిక "ఫియర్"

డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది "ఫియర్". వేదిక హీరోయిన్ గా నటించిన ఈ సినిమా గతేడాది డిసెంబర్ 14న థియేటర్స్ లో రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇప్పుడీ మూవీ అమోజాన్ ప్రైమ్ వీడియోలో



స్ట్రీమింగ్ అవుతోంది. "ఫియర్" సినిమాను ప్రైమ్ వీడియోలో చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు. "ఫియర్" సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మించారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. దర్శకురాలు డా. హరిత గోగినేని "ఫియర్" మూవీని రూపొందించారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్ లో 70 కి పైగా అవార్డ్స్ లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది.

# ట్రిపుల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ బాక్సాఫీస్ సంభవం క్యూ అండ్ ఏ ప్రెస్ మీట్ ని నిర్వహించింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

**వెంకటేష్ .. 'సంక్రాంతికి వస్తున్నాం' సక్సెస్ ని ఎలా ఎంజాయ్ చేస్తున్నారు ?**

వండర్ ఫుల్ హ్యాపీ ఫీలింగ్. సంక్రాంతికి హానెస్ట్ గా ఓ ఫ్యామిలీ సినిమా ఇవ్వాలని అనుకున్నాం. కానీ ఆడియన్స్ సినిమాని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు. చాలా సపోర్ట్, ఎంకరేజ్మెంట్ ఇచ్చారు. హిట్ కాదు.. ట్రిపుల్ బ్లాక్ బ్లాక్ బస్టర్ అంటున్నారు. ఈ సినిమాకి ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్ కి థాంక్ యూ.

**వెంకటేష్ .. అనిల్ ఈ సినిమాకి ప్రమోషన్స్ ఐడియా చెప్పినప్పుడు ఎలా అనిపించింది ?**

ఈ సినిమా చేస్తున్నప్పుడు ఒక పాజిటివ్ ఎనర్జీ వుండేది. ఈ సినిమా జర్నీ ఒక మ్యాజికల్ గా అనిపించింది. అన్నీ అద్భుతంగా కుదిరాయి. ఇదంతా డివైన్ ఎనర్జీగా భావిస్తున్నాను.

**అనిల్..'సంక్రాంతికి వస్తున్నాం' సక్సెస్ ఎలా అనిపించింది ?**

ఇంతమంది చూసి అప్రిషియేట్ చేయడం, రెవెన్యూ సైడ్ కూడా మేము ఊహించనదాని కంటే అద్భుతంగా రావడం చాలా ఆనందంగా వుంది. వచ్చిన ప్రతి రూపాయి ప్రేక్షకుడి నవ్వుతో రావడం చాలా హ్యాపీగా వుంది.

సినిమాకి కాస్త దూరమైన ప్రేక్షకులు సినిమాకి రావడం ఆనందంగా వుంది. మా ఫ్రెండ్ వాళ్ళ అమ్మ ముప్ఫై ఏళ్ళుగా థియేటర్‌కి వెళ్ళలేదు. మొన్న ఈ సినిమా చూశారు. ఇది చాలా ఎమోషల్‌గా అనిపించింది. మామూలు సినీ గోయర్స్‌తో పాటు సినిమాకి దూరమైన ఓ రెండు శాతం ఆడియన్స్ కూడా వచ్చి చూడటం జరిగింది. అందుకే ఈ టెర్రిఫిక్ రెవెన్యూస్ అనుకుంటున్నాను. ఇది టెన్త్ డే. చాలా స్ట్రాంగ్‌గా ఆడుతోంది. ఇంకా చూడని వారు, మళ్ళీ చూడాలనుకునే వారు ఈ వారం కూడా మంచి రెవెన్యూ ఇస్తారని ఆశిస్తునాను. ఈ సక్సెస్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఫ్యామిలీ సినిమాలకి వున్న స్ట్రెంత్‌ని ఈ సినిమా మరోసారి నిరూపించింది.

**అనిల్ ఈ సినిమా విజయంలో భీమ్స్ మ్యూజిక్ కీలక పాత్ర పోషించింది.. నెక్స్ట్ ఆయనతో జర్నీ ఎలా వుంటుంది ?**

భీమ్స్‌లో నాకు నచ్చే క్యాలిటీ దర్శకుడి కావాల్సిన మ్యూజిక్ ఇవ్వడం. ఈ పొంగల్‌తో భీమ్స్ టైం మొదలైయింది. నెక్స్ట్ పదేళ్ళు తనదే. తనతో నా జర్నీ వుంటుంది.

**వెంకటేష్..ఈ జర్నీలో అనిల్ లో ఎలాంటి మార్పులు గమనించారు ?**


నేను తొలిసారి కలిసినప్పుడు అనిల్ ఓ రైటర్. తనలో అప్పుడే ఒక స్పార్క్ కనిపించింది. మా మధ్య మంచి రేపో వుంది. తనతో ఎప్పుడూ ఓ ఫ్రెండ్ లానే వుంటాను. మేము చాలా ఎంజాయ్ చేస్తూ వర్క్ చేస్తాం, అందుకే రిజల్ట్ ఇంత పాజిటివ్ గా వుంటుంది. తను చాలా ఎనర్జిటిక్ గా వుంటారు.

**భీమ్స్ .. అనిల్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

అనిల్ ఓ లైబ్రెరీ. ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను. చాలా చిన్న చిన్న పదాలని ఎంత అందంగా పట్టుకోవచ్చో తెలుసుకున్నాను.

# ఫిబ్రవరి మొత్తం ఫుల్ ప్యాక్డ్

**కొత్త ఏడాదిలో కొత్త సినిమాల రిలీజ్ అన్నది సంక్రాంతి సీజన్ తర్వాత మళ్లీ సమ్మర్ కే ఉంటాయి. వేసవి సెలవులు కలిసొస్తాయి అన్న కోణంలో ఎక్కువగా సమ్మర్ రిలీజ్ కే ఆసక్తి చూపిస్తుంటారు. విద్యార్థులు సహా ఫ్యామిలీ ఆడియన్స్ ఎక్కువగా థియేటర్ కి రావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి నిర్మాతలు అలా ప్లాన్ చేస్తుంటారు. అయితే గత వేసవి కి మాత్రం సరైన ప్లానింగ్ లేకపోవడంతో ఒక్క సినిమా కూడా రిలీజ్ కాలేదు. రిలీజ్ లు లేక థియేటర్లు బంద్ పెట్టాల్సి వచ్చింది.**




ఈ సంక్రాంతి కూడా ఎలా ఉంటుందో చెప్పలేని పరిస్థితి. అగ్ర హీరోల సినిమాలు కొన్ని రిలీజ్ కి ఉన్నాయి కానీ! అవి రిలీజ్ అవుతాయా? లేదా? అన్న సందిగ్గం ఉంది . దీంతో టైర్ -2 హీరోలు, యంగ్ హీరోలు కొందరు వాళ్ల మీద ఆధారపడి తమ సినిమా రిలీజ్ లు పెండింగ్ లో పెట్టడం కంటే సేఫ్ గా రిలీజ్ చేసుకోవాలని చూస్తున్నారు. దీనిలో భాగంగా ఫిబ్రవరి నెలని సైతం లాక్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ నెలలో రిలీజ్ లు ఉండవు. విద్యార్థుల పరీక్షల సీజన్. రూమ్ దాటి బయటకు వచ్చే పరిస్థితి ఉండదు. ప్రాక్టీకల్స్...రాత పరీక్షలు అంటూ టెన్షన్ తో గడిపే నెల ఇది. తల్లిదండ్రులు కూడా అదే బిజీలో ఉంటారు. కానీ 2025 ఫిబ్రవరి మాత్రం రిలీజ్ లతో హోరెత్తుతుంది. పిబ్రవరి 6 అజిత్ నటించిన పట్టుదల రిలీజ్ అవుతుంది. ఆ మరుసటి రోజు 7న నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్ భారీ అంచనాల మధ్య పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. ఈసినిమాపై అసాధారణమైన అంచనాలున్నాయి. ఈ సినిమాతో చైతన్య పాన్ ఇండియా స్టార్ అవ్వడం ఖాయమనే నమ్మకం అందరిలో ఉంది. అక్కడ నుంచి వారం రోజుల్లో ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని యంగ్ హీరో విశ్వక్‌సేన్ లైలాతో ప్రేక్షకుల ముందు కొస్తున్నాడు. అదే రోజున కిరణ్ అబ్బవరం దిల్ రూబ, బ్రహ్మానందం నటించిన బ్రహ్మ ఆనందం రిలీజ్ అవుతు న్నాయి. ఫిబ్రవరి 21న మజాకా రిలీజ్ అవుతుంది. అదే రోజున హాలీవుడ్ చిత్రం రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ కూడా రిలీజ్ అవుతుంది. 28న శబ్దం అనే డబ్బింగ్ సినిమా రిలీజ్ అవుతుంది. ఇలా ఫిబ్రవరి అంతా రిలీజ్ లు కనిపిస్తున్నాయి.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**